అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :265 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ శుక్రవారం- 03 - ఏప్రిల్ - 2026

## అమరావతి రైతులదే విజయం: రాజ్యసభలో రేణుకా చౌదరి



రాజ్యసభలో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుపై జరిగిన చర్చలో ఆమె మాట్లాడారు.

మాజీ ముఖ్యమంత్రి జగన్ మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి రాజధానే లేకుండా చేశారని

అమరావతి : ఏపీ రాజధాని బిల్లు అమరావతి రైతుల విజయమని రాజ్యసభ సభ్యురాలు, కాంగ్రెస్ నేత రేణుకా చౌదరి అభివర్ణించారు. గురువారం రాజ్యసభలో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుపై జరిగిన చర్చలో ఆమె మాట్లాడారు. ఉద్యమ సమయంలో రైతులు, మహిళలను తీవ్రంగా హింసించినా, వారు వెనకడుగు వేయకుండా పోరాటం కొనసాగించారని గుర్తుచేశారు. మిగతా..2లో

## తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం.. ఐఏఎస్ అధికారుల బదిలీలు




తెలంగాణలో ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

పరిపాలనా అవసరాల దృష్ట్యా సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. వివరాల్లోకి వెళితే..

హైదరాబాద్, ఏప్రిల్ 2: తెలంగాణలో ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పరిపాలనా అవసరాల దృష్ట్యా సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కొత్త ప్రాజెక్టులు, పర్యాటక రంగం అభివృద్ధి, పట్టణ మౌలిక సదుపాయాల కల్పనపై మిగతా..2లో

## కాళేశ్వరంపై రాజ్యసభలో కిషన్‌రెడ్డి, సురేశ్‌రెడ్డిల వాగ్వాదం




- కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలపై సురేశ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు.
- మేడిగడ్డ పనికిరాకుండా పోవడానికి బీఆర్ఎస్ కారణమని, ఇదే విషయాన్ని నిపుణుల కమిటీ కూడా చెప్పిందన్నారు.

దిల్లీ: కాళేశ్వరం అంశంపై రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీ సురేశ్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలపై సురేశ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## చేనేత కార్మికులకు ఆర్డర్లు రద్దు చేయడంపై
# కల్వకుంట్ల కవిత ఆగ్రహం..

- కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల పొట్టకొడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు.
- చేనేత కార్మికులకు ఇచ్చిన విద్యార్థుల యూనిఫాంల ఆర్డర్‌ను ఏకపక్షంగా రద్దు చేయడంపై కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.




హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల పొట్టకొడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. చేనేత కార్మికులకు ఇచ్చిన విద్యార్థుల యూనిఫాంల ఆర్డర్‌ను ఏకపక్షంగా రద్దు చేయడంపై కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాల్సిన వారికి మేలు చేసేందుకే కార్మికులకు అన్యాయం చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఏటా సుమారు రూ.105 కోట్ల యూనిఫాంల ఆర్డర్ ఇచ్చేవారని.. ఇప్పుడు దాని రద్దుతో వేలాది మందికి ఉపాధి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతల ఉపాధి సంక్షోభంలో పడిందని కవిత ధ్వజమెత్తారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 393 చేనేత సహకార సంఘాలపై తీవ్ర ప్రభావం చూపనుందని.. కార్మికులు వీధిన పడే దుస్థితి వచ్చిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ శాఖలకు చెందిన దుప్పట్లు, దుస్తులకు సంబంధించి రూ.200 కోట్ల ఆర్డర్లను కూడా తెలంగాణ చేనేతలకు ఇవ్వలేదని ఆరోపణలు గుప్పించారు. టెస్కోకు ఆర్డర్లు ఇవ్వకుండా సంస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూర్చేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని మిగతా..2లో

## ఓ వృద్ధ దంపతుల ఇంట్లో విలువైన వజ్రపు ఉంగరాలు మాయమయ్యాయి.

- ★ జూబ్లీహిల్స్‌లో నివసిస్తున్న వృద్ధ దంపతులు తమ ఇంట్లో కొన్ని వజ్రపు ఉంగరాలు కనిపించకపోవడంతో ఆందోళనకు గురయ్యారు.
- ★ బాధితుల ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు, నిందితుడిగా అనుమానిస్తున్న కేర్‌టేకర్‌పై కేసు నమోదు చేశారు.




హైదరాబాద్ నగరంలోని సంపన్నులు నివసించే జూబ్లీహిల్స్‌లో మరో చోరీ ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ వృద్ధ దంపతుల ఇంట్లో విలువైన వజ్రపు ఉంగరాలు మాయమయ్యాయి. ఇంట్లో నమ్మకంగా పనిచేస్తున్న కేర్‌టేకరే ఈ చోరీకి పాల్పడి ఉంటారని అనుమానిస్తూ బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జూబ్లీహిల్స్‌లో నివసిస్తున్న వృద్ధ దంపతులు తమ ఇంట్లో కొన్ని వజ్రపు ఉంగరాలు కనిపించకపోవడంతో ఆందోళనకు గురయ్యారు. ఇంట్లో అంతా వెతికినప్పటికీ ఫలితం లేకపోవడంతో, తమ వద్ద కేర్‌టేకర్‌గా పనిచేస్తున్న వ్యక్తిపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు, నిందితుడిగా మిగతా..2లో

## దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన సీఎం హిమంత బిశ్వశర్మ




- ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాతో కలిసి అసోం సీఎం ల్యాండ్‌జీహాదీను నడుపుతున్నారని విమర్శ

ఢిల్లి : అసోం సీఎం హిమంత బిశ్వశర్మ దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన సీఎం అని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాతో కలిసి అసోం సీఎం ల్యాండ్ ను నడుపుతున్నారని విమర్శించారు. పేదల భూములు లాక్కొని కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని ధ్వజమెత్తారు. అసోంలోని బోకాజన్‌లో జరిగిన ఎన్నికల సభలో రాహుల్‌గాంధీ పాల్గొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజులలోపు

## పార్లమెంట్‌లో ఆమోదం పొందిన
# అమరావతి బిల్లు

- ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టబద్ధత బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది.
- బిల్లుకు ఉభయ సభలు ఏకగ్రీవ ఆమోదం తెలిపాయి.



న్యూఢిల్లీ, ఏప్రిల్ 02: ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టబద్ధత బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది. ఈ అమరావతి బిల్లుకు ఉభయ సభలు ఏకగ్రీవ ఆమోదం తెలిపాయి. అనంతరం ఈ బిల్లును కేంద్రం.. రాష్ట్రపతికి పంపనుంది. ఈ బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేసిన తర్వాత గెజిట్ నోటిఫికేషన్ విడుదలకానుంది. దీంతో ఏపీ ఏకైక రాజధానిగా అమరావతి అమల్లోకి రానుంది. ఈ బిల్లు ఆమోదం పొందడంతో.. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాజ్యసభ చైర్మన్ సి.పి.రాధాకృష్ణన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లు పాస్ కావడంతో రాజధాని అమరావతిలో సంబరాలు మిన్నంటాయి. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుకు కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, టీఎంసీ, ఆప్, బీజేడీ, ఆర్జేడీ, బీఆర్ఎస్, జేడీ(యూ), శివసేన మద్దతు ఇచ్చాయి. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధతపై జరిగిన చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. మిగతా..2లో

## అసెంబ్లీ ఎన్నికలు రద్దు చేసి బంగాల్‌లో
# రాష్ట్రపతి పాలన విధించేందుకు కుట్ర

- మరికొద్ది రోజుల్లో బంగాల్ శాసనసభ ఎన్నికలు
- భారతీయ జనతా పార్టీపై బంగాల్ సీఎం మమతా బెనర్జీ మండిపాటు
- బంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించడానికి బీజేపీ కుట్రపన్నుతోందని విమర్శలు




ఢిల్లి : త్వరలో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బీజేపీపై బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు గుప్పించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలను రద్దు చేయించి, రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించడానికి బీజేపీ కుట్ర పన్నుతోందని ఆరోపించారు. బుధవారం మాల్దాలో ఏడుగురు న్యాయాధికారులను నిర్బంధించిన ఘటన ఘటన వెనుక బీజేపీ హస్తం ఉందని అన్నారు. సాగర్‌దిఘిలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఈ మేరకు మమత వ్యాఖ్యానించారు. మిగతా..2లో

## ఉద్యోగులకు రూ.7,358 కోట్ల పెండింగ్ బిల్లుల విడుదలకు గ్రీన్ సిగ్నల్




- ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపులు జరపాలని గతంలో ఇచ్చిన ఆదేశాలను ఏ మేరకు అమలు
- లైఫ్ ఇన్సూరెన్స్ కింద 4,793 మందికి సంబంధించిన రూ.76 కోట్ల చెల్లింపులు కూడా పూర్తి చేశామని వెల్లడించారు.

అమరావతి : గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చిన పెండింగ్ బిల్లుల చెల్లింపులపై గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక శాఖపై సమీక్షించారు. ఈ మేరకు రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపులపై ఆరా తీశారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపులు జరపాలని గతంలో ఇచ్చిన ఆదేశాలను ఏ మేరకు అమలు చేశారని

## చరిత్రలో మరో కీలక ఘట్టం - అమరావతి చట్టబద్ధత
# బిల్లుకు రాజ్యసభ ఆమోదం

- అమరావతి చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ ఆమోదం
- మూజువాణి ఓటుతో బిల్లుకు రాజ్యసభ ఆమోదం
- ఇప్పటికే అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం
- రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారనున్న అమరావతి బిల్లు




అమరావతి : ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతికి చట్టబద్ధత దిశగా కీలక ఘట్టం పూర్తయింది. లోక్‌సభలో ఆమోదం పొందిన బిల్లుకు రాజ్యసభ కూడా పచ్చజెండా ఊపింది. రాజ్యసభలో బిల్లుపై జరిగిన చర్చలో అమరావతికి తిరుగులేని మద్దతు దక్కింది. బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన సవరణ బిల్లును కేంద్రమంత్రి నిత్యానందరాయ్ రాజ్యసభలో ప్రవేశపెట్టారు. సభ్యుల సమ్మతితో రాజ్యసభ ఛైర్మన్ సి.పి.రాధాక్రిష్ణన్ బిల్లుపై చర్చకు ఆమోదం తెలిపారు. అమరావతికి చట్టబద్ధతకు కాంగ్రెస్, దీజీా, ౧ణూ, ఆప్, తృణమూల్, దీజీణ, జీణఖ, ఉద్ధవ్ శివసేన పార్టీల ఎంపీలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలుగు ప్రజలందరికి ఇవాళ చరిత్రాత్మకమైన రోజు అని అన్నారు. “బిల్లు ప్రవేశపెట్టడాన్ని మిగతా..2లో

## ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించి చారిత్రాత్మక విజయాన్ని జరుపుకుందాం
# ప్రజలకు లోకేశ్ పిలుపు

- ప్రజారాజధాని అమరావతికి చట్టబద్ధత వచ్చింది
- చట్టబద్ధతకు సహకరించిన పార్టీలు, నేతలకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి లోకేశ్
- దీపాలతో సెల్ఫీ తీసుకుని సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయాలన్న లోకేశ్




అమరావతి : : ఆంధ్రుల కల అయిన రాజధాని అమరావతికి చట్టబద్ధ హామీలో మరో కీలక ముందడుగు పడింది. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టపరమైన భరోసా కల్పిస్తూ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టసవరణ బిల్లు ఇరు సభల్లోనూ ఆమోదం తెలిపింది. ఇప్పటికే సీఎం చంద్రబాబు రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. దీంతో రాష్ట్ర ప్రజలు సంబరాలు జరుపుకుంటున్నారు. రాజధానికి పట్టిన గ్రహణం వీడి, ప్రజారాజధాని అమరావతికి చట్టబద్ధత వచ్చిందని మంత్రి నారా లోకేశ్ ఎక్స్ లో పోస్ట్ చేశారు. చట్టబద్ధతకు సహకరించిన పార్టీలు, నేతలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఆనంద సమయంలో అమరావతికి దీపహారతులు ఇద్దామన్నారు.

మొదటి పేజి తరువాయి

## ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించి చారిత్రాత్మక విజయాన్ని జరుపుకుందాం

ఈరోజు రాత్రి 7 గంటలకు ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించి ఈ చారిత్రాత్మక విజయాన్ని జరుపుకుందామని మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ దీపాలతో సెల్ఫీ తీసుకుని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయాలని సూచించారు. మన రాజధాని మన గౌరవం అన్నారు. హ్యాష్‌ట్యాగ్‌తో అందరూ షేర్ చేయాలని ఎక్స్ వేదిక ద్వారా లోకేశ్ కోరారు. అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చలో పాల్గొన్న ఎంపీలకు లోకేశ్ ధన్యవాదాలు తెలిపారు. రాజ్యసభ గ్యాలరీ నుంచి బయటకొచ్చాక పలు పార్టీల ఎంపీలను లోకేశ్ కలిశారు. రాజ్యసభ క్యాంటీన్‌లో ఎంపీలతో మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. ఈ బిల్లు నేడు (గురువారం) రాజ్యసభలో ప్రవేశపెట్టగా, సుమారు రెండు గంటల చర్చ అనంతరం ఆమోదం తెలిపింది. ఆ తర్వాత కేంద్ర కేబినెట్ పోస్ట్ ఫ్యాక్టో ర్యాటిఫికేషన్ చేసి అనంతరం రాష్ట్రపతి ఆమోదానికి పంపనుంది. రాష్ట్రపతి ఆమోదం అనంతరం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనుంది.

## పార్లమెంట్‌లో ఆమోదం పొందిన అమరావతి బిల్లు

17 మంది సభ్యులు చర్చలో పాల్గొన్నారు. అయితే రాజ్యసభలో సైతం ఈ బిల్లును వైసీపీ వ్యతిరేకించింది.

### వైసీపీని వెంటాడుతున్న 11వ నెంబర్..

రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. అలాగే బుధవారం లోక్‌సభలో ఈ బిల్లుపై చర్చ జరిగింది. ఈ చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. ఇక ఇటీవల ఏపీ అసెంబ్లీలో 11 గంటల 11 నిమిషాలకు ఈ బిల్లును ప్రభుత్వం పెట్టిన సంగతి తెలిసిందే.

### కూటమి ఎంపీలకు లోకేశ్ అభినందనలు..

అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ రాజ్యసభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందడంతో కూటమిలోని పార్టీల ఎంపీలకు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. ఈ బిల్లుకు మద్దతు తెలిపిన పలు పార్టీల నాయకులకు లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను స్వయంగా కలిసి మంత్రి నారా లోకేశ్‌తోపాటు కూటమి ఎంపీలు ధన్యవాదాలు తెలిపారు.

### మోకాళ్లపై నిలబడి ధన్యవాదాలు తెలిపిన అమరావతి రైతులు

రాజధాని అమరావతి బిల్లు ఉభయసభల్లో ఆమోదం పొందడంతో రాజధాని రైతులు హర్షం వ్యక్తం చేశారు. మోకాళ్ళపై నిలబడి పార్లమెంటులో ఈ బిల్లుకు మద్దతిచ్చిన పార్టీలకు వారు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు రాజధాని ప్రాంత రైతులు పాలాభిషేకం చేశారు. దాంతో ఆ ప్రాంతంలోని ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది.

### వెంటవెంటనే బిల్లులు ఆమోదం..

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తీర్మానం చేసిన రాజధాని అమరావతి బిల్లును ఇటీవల కేంద్రానికి పంపారు. ఈ బిల్లు బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందడంతో.. రాజ్యసభకు పంపారు. ఈ బిల్లుపై గురువారం రాజ్యసభలో చర్చ జరిగింది. అనంతరం ఈ బిల్లు ఆమోదం పొందింది. ఉభయ సభలు ఆమోదం పొందడంతో.. ఈ బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం కోసం రాష్ట్రపతి భవన్‌కు పంపనున్నారు.

## జూబ్లీహిల్స్‌లో వృద్ధ దంపతుల ఇంట్లో వజ్రాల ఉంగరాలు మాయం..

అనుమానిస్తున్న కేర్‌టేకర్‌పై కేసు నమోదు చేశారు. ప్రస్తుతం పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. చోరీకి గురైన వజ్రపు ఉంగరాల విలువ ఎంత అనేది ఇంకా తెలియరాలేదు.

## చేనేత కార్మికులకు ఆర్డర్లు రద్దు చేయడంపై కల్వకుంట్ల కవిత ఆగ్రహం..

రేవంత్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు కవిత. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కార్మికులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు కల్వకుంట్ల కవిత.

## తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం.. ఐఏఎస్ అధికారుల బదిలీలు

ప్రత్యేక దృష్టి సారించిన ప్రభుత్వం, అందుకు అనుగుణంగా సీనియర్ అధికారులకు బాధ్యతలను కేటాయించింది. ఈ మేరకు ప్రభుత్వం గురువారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. సీనియర్ ఐఏఎస్ అధికారిణి వాణి ప్రసాద్‌కు ఈ బదిలీల్లో అత్యంత కీలకమైన పోస్టింగ్ లభించింది. సీనియర్ ఐఏఎస్ అధికారిణి వాణి ప్రసాద్‌ను యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ప్రభుత్వం నియమించింది. జయేష్ రంజన్‌ను ప్రస్తుతం నిర్వహిస్తున్న బాధ్యతల నుంచి రిలీవ్ చేసింది. ఇకపై పట్టణాభివృద్ధి శాఖ బాధ్యతల్లో పూర్తిస్థాయిలో కొనసాగుతారు. పట్టణాభివృద్ధి శాఖతో పాటు క్రీడల శాఖ, ఎఫ్ఏసీ బాధ్యతలను కూడా జయేష్ రంజన్ యధావిధిగా నిర్వహిస్తారు. ఈ ఆదేశాలు తక్షణమే అమలులోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేస్తూ అధికారిక జీవో జారీ చేసింది.

## కాళేశ్వరంపై రాజ్యసభలో కిషన్‌రెడ్డి, సురేశ్‌రెడ్డిల వాగ్వాదం

అయితే, సురేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. మేడిగడ్డ పనికిరాకుండా పోవడానికి బీఆర్ఎస్ కారణమని, ఇదే విషయాన్ని నిపుణుల కమిటీ కూడా చెప్పిందన్నారు. "కాళేశ్వరాన్ని కేసీఆర్ కుటుంబం ఓ ఏటీఎంలా వాడుకుంది. ఇంజినీర్లను కూడా అడగకుండా కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. రూ.లక్షకోట్ల ప్రజాధనాన్ని కేసీఆర్ ఇష్టమొచ్చినట్లు ఖర్చు చేశారు. కేసీఆర్‌ను జైల్లో పెడతానన్న సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఏం చేశారు. ఆనాడు 7 మండలాల విలీనానికి కేసీఆర్ ఒప్పుకున్నారు. విలీనం తర్వాత కూడా సోనియాగాంధీ ఇంటికి ఆయన వెళ్లారు" అని కిషన్‌రెడ్డి అన్నారు.

### తెలంగాణకు కూడా హామీలు అమలు చేయాలి: సురేశ్‌రెడ్డి

కేసీఆర్ చేసిన పోరాటం వల్లే తెలంగాణ సాకారమైందని సురేశ్‌రెడ్డి అన్నారు. " ప్రాంతాలుగా వేరవుదాం.. అన్నదమ్ముల్లా కలిసుందామని కేసీఆర్ అన్నారు. తెలంగాణ అనుమతి లేకుండానే కొన్ని మండలాలను ఏపీలో కలిపారు. ఏడు మండలాలను ఏపీలో విలీనం చేసేటప్పుడు చర్చ జరగలేదు. తల్లిని చంపి బిడ్డను బతికించారని మోదీ అనేక సార్లు అన్నారు. ఏపీ విభజన బిల్లును పునర్నిర్మాణ బిల్లుగా చేయొద్దు. 12 ఏళ్లుగా తెలంగాణకు కేంద్రం ఎలాంటి సహాయం చేయట్లేదు. కేంద్రం సహకరించకున్నా.. తెలంగాణ అభివృద్ధి చెందుతోంది. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు కూడా హామీలు అమలు చేయాలి.

## అమరావతి రైతులదే విజయం రాజ్యసభలో రేణుకా చౌదరి



గత 12 ఏళ్లుగా ఏపీ రాజధానిపై కొనసాగుతున్న అస్పష్టత వల్లే రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులు వెనక్కి వెళ్లిపోయాయని రేణుకా చౌదరి ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి రాజధానే లేకుండా చేశారని ఆమె విమర్శించారు. కేవలం బిల్లు పెట్టడమే కాదు, నిర్ణీత సమయంలో రాజధానిని పూర్తి చేసి చూపించాలని డిమాండ్ చేశారు. విభజన హామీల విషయంలో కేంద్ర ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాలతో ఆటలు ఆడుతోందని ఆమె మండిపడ్డారు. దుగరాజపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్‌ను ముగిసిన అధ్యాయాలుగా మార్చేశారని విమర్శించారు. తెలంగాణకు హామీ ఇచ్చిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఎన్‌టీపీసీలను కూడా కేంద్రం ఇవ్వలేదని తెలిపారు. ఇన్నేళ్లయినా హామీలు ఎందుకు నెరవేర్చలేదో కేంద్రం సమాధానం చెప్పాలని, రెండు రాష్ట్రాలకు పరిహారం ఇవ్వాలని కోరారు. రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్లు గడిచినా, లక్షా 47 వేల కోట్ల విలువైన ఆస్తుల పంపకాలు ఇంకా పూర్తి కాలేదని ఆమె గుర్తుచేశారు. భౌగోళికంగా ఏపీలో ఉన్న ఐదు గ్రామాల ప్రజలు తెలంగాణలో ఉండాలని కోరుకుంటున్నా, వారిని ఏపీలో కలపడంతో ఇప్పటికీ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పరిస్థితులు ఎలా ఉన్నా, రెండు తెలుగు రాష్ట్రాలు కలిసే ముందుకు సాగాల్సిన అవసరం ఉందని రేణుకా చౌదరి తన ప్రసంగాన్ని ముగించారు.

# చరిత్రలో మరో కీలక ఘట్టం - అమరావతి చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ ఆమోదం

మొదటి పేజి తరువాయి

తెలుగు ప్రజలంతా గర్వంగా భావిస్తున్నారు. ప్రజా రాజధాని అమరావతి చరిత్రలో గుర్తుంటుంది. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకోవడం మా నాయకుడు నేర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని గురించి ప్రజలకు స్పష్టత ఇస్తున్నాం. రాజధాని కోసం ఉద్యమించిన రైతులు, మహిళలకు సరైన న్యాయం దక్కింది. విభజన సమయంలో ఒక రాష్ట్రానికి రాజధాని ఉంది, మరో రాష్ట్రానికి లేదు' అని వెల్లడించారు.

### ఏపీ రాష్ట్ర చరిత్రలో మరో కీలక ఘట్టం - అమరావతి చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ ఆమోదం

హామీలు అమలు చేయనందుకు పరిహారం ఇవ్వాలి : అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చలో కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి పాల్గొన్నారు. "బిల్లు ప్రవేశపెట్టడం రైతుల విజయం. రాజధాని ఉద్యమ సమయంలో రైతులను, మహిళలను తీవ్రంగా హింసించారు. రాజధానిపై 12 ఏళ్లుగా అస్పష్టతగా ఉంది. అస్పష్టత వల్ల పెట్టుబడులు వెనక్కి వెళ్లాయి. గత సీఎం(వైఎస్ జగన్) మూడు రాజధానుల పేరుతో రాజధాని లేకుండా చేశారు. విభజన సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. దుగరాజపట్నం పోర్టు ఇస్తామని హామీ నెరవేర్చలేదు. విభజన హామీలన్నీ అమలు చేయాల్సిందే. ఇప్పటివరకు హామీలు ఎందుకు నెరవేర్చలేదో చెప్పాలి. హామీలు అమలు చేయనందుకు పరిహారం ఇవ్వాలి. 12 ఏళ్ల తర్వాత ఆస్తుల పంపకం పూర్తికాలేదు" అని రేణుకా చౌదరి తెలిపారు. తెలుగుజాతికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా : అనంతరం బీజేపీ రాజ్యసభ సభ్యులు కె.లక్ష్మణ్ మాట్లాడుతూ, "రాజధాని కోసం 29 వేలమంది రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారు. భవ్య రాజధాని సాకారం కోసం ఏపీ ప్రజలు కలలు కన్నారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ సంకల్పం తీసుకున్నారు. వికసిత్ భారత్ సాకారం కోసం వికసిత్ ఆంధ్ర నిర్మాణం అవశ్యకం. వికసిత్ ఆంధ్రప్రదేశ్ కోసం వికసిత్ రాజధాని అవసరం ఉంది. రాజధాని కోసం సుదీర్ఘంగా పోరాడిన మహిళలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. అమరావతికి చట్టబద్ధత బిల్లుకు మద్దతిస్తున్నాం : అనంతరం బీజేపీ రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ, " అమరావతికి చట్టబద్ధత బిల్లుకు మద్దతిస్తున్నాం. అమరావతిని రాజధాని చేయడం ప్రజలందరికీ ఆమోదయోగ్యం. అమరావతికి పూర్తిగా మద్ధతు ఇస్తున్నా. అమరావతి ఏపీకి మధ్యలో ఉంటుంది. పాలనాపరంగా సౌలభ్యంగా ఉంటుంది. అమరావతి అభివృద్ధికి చంద్రబాబు తీవ్రంగా కృషిచేస్తున్నారు. పవిత్ర భూమిలో రాజధాని తప్పనిసరిగా వర్ధిల్లుతుంది. అందరికీ ఆమోదయోగ్యమైన రాజధానిని అందరూ సమర్థించాలి' అని అన్నారు. రాజ్యసభ నుంచి వైఎస్సార్సీపీ వాకౌట్ : అనంతరం వైఎస్సార్సీపీ రాజ్యసభ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ," రాజధాని రైతులకు ప్లాట్లు ఎప్పుడు ఇస్తుందనే దానిపై బిల్లులో స్పష్టత లేదు. రైతులకు ప్లాట్లు ఎప్పుడు ఇస్తారో కూడా చెప్పాలి. ఏపీకి ప్రత్యేక హోదా విషయంపై బిల్లులో ప్రస్తావన లేదు. ప్రత్యేక హోదాపై ప్రస్తుత అధికార పార్టీ ఎప్పుడో మరచిపోయింది. ప్రత్యేక హోదాపై వైఎస్సార్సీపీ మాత్రం నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుంది. అమరావతి రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. వేలకువేల ఎకరాలు తీసుకున్నారు, ఏమాత్రం అభివృద్ధి చేయలేదు. ఇప్పటివరకు ఒక్క ప్లాటు కూడా అమరావతి రైతులకు ఇవ్వలేదు. ఈ భూములు చాలదన్నట్లు కొత్తగా మళ్లీ భూముల సేకరణ మొదలుపెట్టారు. అమరావతి రైతుల వేదన చంద్రబాబుకు పట్టట్లేదు. రెండేళ్లలోనే సుమారు రూ.3 లక్షల కోట్లు అప్పు చేశారు." అని ఎంపీ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. అనంతరం అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చ సమయంలోనే వైఎస్సార్సీపీ వాకౌట్ చేసింది. అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చలో 11 పార్టీల ఎంపీలు మాట్లాడారు. చర్చలో 17 మంది సభ్యులు పాల్గొన్నారు. వైఎస్సార్సీపీ మినహా అమరావతికి 10 పార్టీలు మద్దతు తెలిపాయి. ఎలాంటి సవరణలు లేకుండా ఉభయ సభల్లో అమరావతి చట్టబద్దత బిల్లు ఆమోదం పొందింది. ఆంధ్రప్రదేశ్‌కు కొత్త రాజధానిగా అమరావతి ఏర్పాటైన నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు నేతృత్వంలో అమరావతి అంతర్జాతీయ నగరంగా ఎదుగుతుందని ఆకాంక్షించారు. బిల్లుపై అన్ని పార్టీల సభ్యుల ప్రసంగాలపై జవాబిచ్చిన కేంద్రమంత్రి నిత్యానందరాయ్ ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి రూపంలో కొత్త రాజధాని వచ్చిందని అభినందనలు తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యాలను చేరడంతో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషించేలా అమరావతి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. బిల్లుకు సభ్యులందరి మద్దతు ఉంది కనుక పాస్ చేయాలని రాజ్యసభ ఛైర్మన్‌ను కోరారు. అనంతరం సభ్యులందరి సమ్మతితో అమరావతికి చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ ఛైర్మన్ సి.పి.రాధాక్రిష్ణన్ ఆమోదముద్ర వేశారు. సభ్యుల జై అమరావతి, జై భారత్ నినాదాలు సభలో మార్మోగాయి. వేంకటేశ్వరుడి ఆశీస్సులతో అమరావతి, ఆంధ్రప్రదేశ్ ప్రజలు వర్ధిల్లాలని ఉపరాష్ట్రపతి రాధాక్రిష్ణన్ ప్రార్థించారు. అమరావతికి చట్టబద్ధత బిల్లుపై చర్చను మంత్రి నారా లోకేశ్ , లోక్‌సభ ఎంపీలు, ముఖ్య నేతలతో కలిసి గ్యాలరీలో కూర్చొని ఆసక్తిగా వీక్షించారు. చర్చ ముగిసి బిల్లు ఆమోదం పొందగానే అంతా లేచి కరతాళధ్వనులతో హర్షం వ్యక్తం చేశారు.

# ఉద్యోగులకు రూ.7,358 కోట్ల పెండింగ్ బిల్లుల విడుదలకు గ్రీన్ సిగ్నల్

మొదటి పేజి తరువాయి




అడిగారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు కసరత్తు చేశామని, నిధుల లభ్యతను బట్టి చెల్లింపులను జరుపుతున్నామని అధికారులు వివరించారు. ఉద్యోగులకు రిలీఫ్ ఇచ్చేలా మొత్తంగా రూ.7,358 కోట్ల మేర పెండింగ్ బిల్లుల విడుదలకు చర్యలు తీసుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. దీంట్లో భాగంగా ఇప్పటికే ప్రావిడెంట్ ఫండ్ బకాయిల కింద రూ.1,848 కోట్లను నేరుగా ఉద్యోగుల ఖాతాల్లో జమ చేశామని, అలాగే గ్రూప్ లైఫ్ ఇన్సూరెన్స్ కింద 4,793 మందికి సంబంధించిన రూ.76 కోట్ల చెల్లింపులు కూడా పూర్తి చేశామని వెల్లడించారు. వీటితో పాటు గ్రాట్యుటీ బకాయిల కింద రూ.3,411 కోట్లు, పెండింగులో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ కింద రూ.1,800 కోట్లు, పోలీస్ శాఖకు సంబంధించి అదనపు సరెండర్ లీవుల నిమిత్తం రూ.223 కోట్ల బిల్లుల విడుదల ప్రక్రియ కొనసాగుతోందని మరో రెండు రోజుల్లో చెల్లింపులు పూర్తి చేస్తామని అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు. తల్లికి వందనం తర్వాత ఒకేసారి ఇంత పెద్ద మొత్తంలో చెల్లింపులు జరుపుతోంది ఉద్యోగులకు మాత్రమేనని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. నిధుల లభ్యతను బట్టి ఉద్యోగుల పెండింగ్ బిల్లుల సహా అన్ని రకాల పెండింగ్ బిల్లులకు చెల్లింపులు జరపాలని ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల విషయంలో జరిగిన పరిణామాలు ప్రస్తావనకు వచ్చాయి. నాడు ఉద్యోగుల సొంత సొమ్మును కూడా నాటి ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లించడంతో వారు తీవ్ర ఇబ్బందులుపడ్డారని, తమ నిధుల కోసం ప్రశ్నించిన నేతలపై కేసులు పెట్టి వేధించారనే అంశం చర్చకు వచ్చింది. ఇదే సమీక్షా సమావేశంలో వివిధ పనులు చేసిన కాంట్రాక్టర్లకు, మెటిరియల్ సరఫరా చేసిన వారికి జరపాల్సిన చెల్లింపులపైనా ముఖ్యమంత్రి ఆరా తీశారు. వివిధ శాఖలకు మెటీరియల్ సరఫరా చేసిన చిన్న చిన్న కాంట్రాక్టర్లకు రూ.614 కోట్ల బకాయిల చెల్లింపులు జరిపామని అధికారులు తెలిపారు. పనులు చేసిన, మెటిరియల్ సరఫరా చేసిన వాళ్లకు బిల్లులు చెల్లింపులు జరిపే ప్రక్రియలో చిన్న కాంట్రాక్టర్లకు పెద్ద పీట వేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# అసెంబ్లీ ఎన్నికలు రద్దు చేసి బంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించేందుకు కుట్ర

మొదటి పేజి తరువాయి

అమిత్ షా ఆదేశాల మేరకు ఈసీ పనిచేస్తోంది : మమతా బెనర్జీ

"ప్రస్తుతం రాష్ట్రంలో పాలన నా నియంత్రణలో లేదు. శాంతిభద్రతలను ఎన్నికల సంఘం నియంత్రిస్తుంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు ఈసీ పనిచేస్తోంది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హోం కార్యదర్శి, డీజీ, ఎస్పీలు, డీఎంలు, ఏడీఎంలు, బీడీఓలు సహా అనేక ఇతర రాష్ట్ర అధికారులను మార్చేశారు. ఎన్నికలను రద్దు చేసి బంగాల్‌ను బలవంతంగా కైవసం చేసుకోవాలని బీజేపీ ప్రణాళిక రచిస్తోంది. కమలం పార్టీ అనేక విధాలుగా రాష్ట్ర ప్రజలను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తోంది. ఎన్నికలను రద్దు చేయడమే వారి (బీజేపీ నాయకులనుద్దేశించి) ప్రణాళిక. ఒకవేళ అదే జరిగితే ఓటు వేసే హక్కును ప్రజలు కోల్పోతారు. బీజేపీ బంగాల్‌ను బలవంతంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తుంది. హోం మంత్రి అమిత్ షా, బంగాల్ గవర్నర్ సాయంతో ఈసీ నా అధికారాలను లాగేసుకుంది. రాష్ట్రంలో ఒక సూపర్ రాష్ట్రపతి పాలనను విధించింది. " అని మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు.

### 'విలేకరి ద్వారా ఆ విషయం తెలుసుకున్నా'

అలాగే, మాల్దా జిల్లాలో ఎస్ఐఆర్ విధుల్లో ఉన్న న్యాయాధికారులను నిర్బంధించిన ఘటనపై మమతా బెనర్జీ స్పందించారు. మాల్దా ఘటన గురించి తనకు ముందుగా ఎటువంటి సమాచారం లేదన్నారు. ఒక విలేకరి ద్వారానే న్యాయాధికారులను నిర్బంధించిన విషయం తనకు తెలిసిందని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రధాన కార్యదర్శి కనీసం ఒక్కసారి కూడా తనను సంప్రదించలేదని వెల్లడించారు. "మాల్దాలో బుధవారం జరిగిన ఘటన వెనుక ఎవరున్నారో నాకు తెలియదు. ఆ ఘటన గురించి ప్రస్తుత ప్రధాన కార్యదర్శి కనీసం ఒక్కసారి కూడా నాకు ఫోన్ చేయలేదు. న్యాయాధికారులను గ్రామస్థులు ముట్టడించారని ఒక విలేకరి ద్వారా నాకు తెలిసింది. మాల్దా, ముర్షిదాబాద్, ఉత్తర దినాజ్‌పూర్ జిల్లాల్లోని ప్రజల్లో అసంతృప్తి ఉంది. ప్రజలు బీజేపీ పన్నిన కుట్రకు బలైపోయారు. న్యాయాధికారులను రక్షించడంలో ఈసీ విఫలమైంది. జ్యుడీషియల్ అధికారులను నిర్బంధించడాన్ని ఖండిస్తున్నాను. ప్రజలకు నిరసన తెలిపే హక్కు ఉంది. కానీ న్యాయమూర్తులను గానీ, న్యాయాధికారులను గానీ ఎవరూ తాకకూడదు. "

మమతా బెనర్జీ, బంగాల్ ముఖ్యమంత్రి

### రాష్ట్రవ్యాప్తంగా ఓట్ల తొలగింపు : మమత

బీజేపీ రెచ్చగొట్టే చర్యలకు స్పందించవద్దని టీఎంసీ కార్యకర్తలను మమతా బెనర్జీ కోరారు. కండబలంతో గెలుస్తామని కమలం పార్టీ నేతలు అనుకుంటున్నారని ఆరోపించారు. బంగాల్‌పై బీజేపీ ఎంత దాడి చేసినా మళ్లీ బంగాలే (టీఎంసీని ఉద్దేశించి) గెలుస్తుందన్నారు. మతం పేరిట ప్రజలను విభజించడానికి ప్రయత్నిస్తున్న వారిని ప్రజాస్వామ్యబద్ధంగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఓట్ల తొలగింపు కొన్ని ప్రాంతాలకే పరిమితం కాలేదని, తన సిట్టింగ్ నియోజకవర్గమైన భవానీపూర్‌తో సహా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతోందని



పేర్కొన్నారు.

### 'ఇలాంటి ఈసీని నేనెప్పుడూ చూడలేదు'

"నా అధికారాలన్నీ లాగేసుకున్నారు. ఇలాంటి ఎన్నికల సంఘాన్ని నేను ఎప్పుడూ చూడలేదు. మాల్దాలో జరిగిన ఘటనను యావత్ బంగాల్‌ను అప్రతిష్టపాలు చేయడానికి వాడుకున్నారు. సీబీఐ, ఎన్ఐఏలను రంగంలోకి దించారు. నోటీసులు జారీ చేశారు. కానీ ఈ పరిస్థితిని ఎవరు సృష్టించారు? ప్రజల్లో ఇంత ఆగ్రహం ఎందుకు పెరిగింది?. ఈ ఘటనలో పాల్గొన్నవారు తృణమూల్ కాంగ్రెస్ సభ్యులు కాదు. ఈ ఘటన వెనుక పెద్ద రాజకీయ కుట్ర ఉంది. నేను హింసను సమర్థించను. శాంతిని కోరుకుంటాను. ఈ గొడవను సృష్టించిన వారు మా పార్టీకి చెందినవారు కాదు. దీని వెనుక ఏ రాజకీయ పార్టీ ఉందో నాకు తెలుసు." అని మమత వ్యాఖ్యానించారు.

# దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన సీఎం హిమంత బిశ్వశర్మ

మొదటి పేజి తరువాయి

గాయకుడు జుబిన్ గార్గ్ కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దాదాపు 32వేల ఎకరాలకుపైగా భూములను అసోం సర్కార్ మూడు కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. "ఇక్కడ మినీ నరేంద్ర మోదీ అసోం సీఎం ఉన్నారు. దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన ముఖ్యమంత్రి. ఆయన (సీఎం) రిమోట్ కంట్రోల్ ప్రధాని మోదీ, అమిత్ షా చేతిలో ఉంది. డొనాల్డ్ ట్రంప్, ప్రధాని మోదీని కంట్రోల్ చేస్తారు. ప్రధాని మీ సీఎం(హిమంత)ను కంట్రోల్ చేస్తారు. ప్రధాని మోదీ, అమిత్ షా, హిమంత కలిసి ఇక్కడ ఏటీఎం ఏర్పాటు చేశారు. వారికి అవసరమైనంత భూమి లాక్కుంటారు. ఆ భూములు ఉచితంగా ఇవ్వటం లేదు. ఇది అవినీతి. మీ (ప్రజల) నుంచి భూములు తీసుకొని కార్పోరేట్లకు ఇస్తున్నారు. వారిచ్చే భారీ మొత్తాలను రాజకీయాల్లో ఉపయోగిస్తారు."

రాహుల్ గాంధీ, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు

ఈ క్రమంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీపైనా విరుచుకుపడ్డారు రాహుల్ గాంధీ. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ప్రధాని నరేంద్ర మోదీని నియంత్రిస్తున్నారని అన్నారు. భారత వ్యవసాయం, ఇంధనం, డేటా హక్కులను అమెరికాకు అప్పగించారంటూ మండిపడ్డారు. ఈ వాణిజ్య ఒప్పందం భారత రైతులు, చిరు వ్యాపారులు, పరిశ్రమలకు నష్టం కలిగిస్తుండగా, అమెరికా రైతులు, పరిశ్రమలకు లాభం చేకూర్చేలా ఉందన్నారు.

"అసోం ఎన్నికల ప్రచారానికి వచ్చి రాహుల్ గాంధీ అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందం గురించి ఎందుకు మాట్లాడుతున్నారని మీరు అడగవచ్చు? మీపై ఒత్తిడి ఎక్కడి నుంచి వస్తుందో మీరు అర్థం చేసుకోవాలి. నరేంద్ర మోదీ ఒప్పందంపై సంతకం చేసి 4-5 విషయాలను అమెరికాకు అప్పగించారు. భారతదేశ వ్యవసాయ వ్యవస్థలోకి ప్రధాని మోదీ అమెరికాను ఆహ్వానించారు. ఇంతకుముందు ఏ ప్రధాని కూడా ఇలా చేయలేదు. సోయాబీన్స్, పప్పుధాన్యాలు, పండ్లు, పత్తి వంటి పంటలను నరేంద్ర మోదీ అమెరికన్ రైతులకు అందుబాటులోకి తెచ్చారు."

**రాహుల్ గాంధీ, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు**

"అమెరికాకు వేలాది ఎకరాల పొలాలు, అనేక యాంత్రీకరణలు ఉన్నాయి. భారతీయ రైతులు తక్కువ పొలాలు, యంత్రాలు ఉన్నాయి. నరేంద్ర మోదీ భారతదేశ ఇంధన భద్రతను, మనం కొనుగోలు చేసే చమురును ట్రంప్‌కు అప్పగించారు. ఈ రోజు భారత్ ఇతర దేశాల నుంచి చమురు కొనుగోలు చేయాలనుకుంటే డొనాల్డ్ ట్రంప్, అమెరికా అనుమతి తీసుకోవాలి. భారత డేటాను డొనాల్డ్ ట్రంప్‌నకు అప్పగించారు. ఆ డేటాతో వారు ఏమైనా చేసుకోవచ్చు. ప్రతి సంవత్సరం అమెరికన్ కంపెనీల నుంచి భారత్ రూ. 9 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని నరేంద్ర మోదీ డొనాల్డ్ ట్రంప్‌తో చెప్పారు. ఫలితంగా చిన్న వ్యాపారాలు, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు నాశనం అవుతాయి. నరేంద్ర మోదీ అమెరికాకు చాలా ఇచ్చారు. కానీ అమెరికా భారతదేశానికి ఏమీ ఇవ్వలేదు. ఈ ఒప్పందం ఎందుకు జరిగింది? డొనాల్డ్ ట్రంప్ నరేంద్ర మోదీని నియంత్రిస్తున్నందుకే ఇది జరిగింది." అని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇదిలా ఉండగా అసోంలోని 126 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఏప్రిల్ 9న ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. మే 4న ఓట్ల లెక్కింపు జరగనుంది.

# ఆ పాపంలో కిషన్ రెడ్డికి కూడా పాత్ర: హరీష్ రావు సంచలన ట్వీట్

కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత, మాజీమంత్రి హరీష్ రావు సీరియస్ కామెంట్స్ చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 'ఇవాళ రాజ్యసభలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పచ్చి అబద్దాలతో, చరిత్ర వక్రీకరణలతో తన లోపలి వికృతత్వాన్ని బయట పెట్టుకున్నాడు. తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయక వెన్నుచూపి పారిపోయిన కిషన్ రెడ్డి నేడు పార్లమెంట్ సాక్షిగా మరోసారి ద్రోహానికి పాల్పడ్డాడు. ఏడు మండలాలను ఏపీకి అప్పగించాలనేది విభజన చట్టంలో ఉందని కిషన్ రెడ్డి పేర్కొనడం చారిత్రక అవాస్తవమే కాదు.. తెలంగాణకు చేస్తున్న తీరని ద్రోహం. విభజన చట్టానికి సవరణ తెచ్చి ఆర్డినెన్స్ ద్వారా ఏడు మండలాలను ఏపీకి కట్టబెట్టింది ముమ్మాటికి బీజేపీ ప్రభుత్వమే.

పాపంలో కిషన్ రెడ్డికి కూడా పాత్ర..

ఈ పాపంలో కిషన్ రెడ్డికి కూడా పాత్ర ఉంది. ఆనాడు ముఖ్యమంత్రిగా కేసీఆర్.. తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చి మీరు చేసిన ద్రోహాన్ని ఎండగట్టిన విషయాన్ని మర్చిపోయి నేడు ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంట అన్నట్లు చరిత్రను వక్రీకరిస్తున్నారు. మీరు పార్లమెంట్ సాక్షిగా చరిత్ర వక్రీకరణకు పాల్పడి ఈరోజు తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించారు. ఇది మీ కుట్రకు నిదర్శనం. కాళేశ్వరంపై రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్నే నేడు కిషన్ రెడ్డి పార్లమెంట్‌లో చేయడం కాంగ్రెస్, బీజేపీ చీకటి పొత్తుకు సాక్ష్యం. ప్రపంచంలోనే అతి పెద్ద బహుళ దశల ఎత్తిపోతల ప్రాజెక్టుగా కాళేశ్వరం నిర్మించడం అబద్ధమా?. 148 మీటర్ల దిగువ ప్రాంతం నుంచి 618 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తిపోయడం అబద్ధమా?. ఈరోజు, ఈ నిమిషానికి మండుటెండల్లో సైతం కాళేశ్వరం ప్రాజెక్ట్ కాల్వల ద్వారా జలాలు రైతుల పొలాలకు చేరుతుండటం అబద్ధమా? ఏది అబద్ధం కిషన్ రెడ్డి?. పంట పొలాల్లో పారుతున్న కాళేశ్వరం జలాలను చూపించేందుకు నేను సిద్ధం వచ్చేందుకు మీకు దమ్ముందా?. మీరు కేబినెట్ మంత్రిగా ఉండి.. ఏ ప్రభుత్వం అయినా ప్రజా ధనంతోనే నిర్మాణాలు చేస్తుందన్న ఇంగితం మరిచి కేసీఆర్ జేబులోంచి డబ్బు ఖర్చు పెట్టారా అని అడగడం మీ అవివేకానికి, అతి తెలివికి నిదర్శనం. మీ బీజేపీ ప్రభుత్వం నిర్మిస్తున్న జాతీయ రహదార్లు, ప్రాజెక్టులకు మీ సొంత పైసలు ఖర్చు పెడుతున్నారా?. ఆ పైసలు దుబాయ్‌లో ముద్రిస్తున్నారా? లేక మీ జేబుల్లో నుండి ఖర్చు చేస్తున్నారా?. కాళేశ్వరం వల్ల ఉపయోగం లేదని గొంతు చించుకున్న కిషన్ రెడ్డి.. గతంలో మీ ప్రభుత్వ పెద్దలే నితిన్ గడ్కరీ నుంచి సిడబ్లుసీ చైర్మన్ మసూద్ వరకు కాళేశ్వరంపై కురిపించిన ప్రశంసలు అబద్ధం అంటారా? అవివేకం అంటారా?. నిన్నగాక మొన్న పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఎకనామిక్ సర్వే ఆఫ్ ఇండియా' (చాప్టర్ 8) రిపోర్ట్ ప్రకారం.. "2014లో తెలంగాణలో 1.31 కోట్ల ఎకరాలుగా ఉన్న సాగు విస్తీర్ణం, 2023 నాటికి ఏకంగా 2.2 కోట్ల ఎకరాలకు పెరిగింది. దీనికి ప్రధాన కారణం కేసీఆర్ నిర్మించిన 'కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ' పథకాలే" అని కుండబద్దలు కొట్టింది.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు







జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**విజేత, తరిగొప్పుల :** 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తరిగొప్పుల మండలకేంద్రం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అర్జుల జ్యోతి మదుసూధన్ రెడ్డి అధ్యక్షతన గురువారం గ్రామ సభను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా.. ముందుగా రాష్ట్ర గీతాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు.అనంతరం వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును క్షుణ్ణంగా వివరించారు. రైతు రుణ మాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాల వివరాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్ బుక్కులు, సన్న బియ్యం పంపిణీ, వైద్య సేవలు, తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పూర్తి వివరాలను గ్రామ ప్రజలకు తెలియజేశారు. అదే విధంగా నూతన పథకాలైన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, మధ్యాహ్న భోజన పథకం - ఇంటర్మీడియట్ కు విస్తరణ, విభిన్న ప్రతిభావంత ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోటారు వాహనాలు, పంటల వైవిధ్యం, సహజ సేంద్రీయ వ్యవసాయం పై రైతులకు అవగాహన కల్పించారు.అలాగే వివిధ పథకాల లబ్ధిదారులు ఈ సందర్భంగా వారి అభిప్రాయాలను తెలియజేస్తూ.. ప్రజా ప్రభుత్వంలో నిరుపేద లైన తమకి వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రజల సమస్యలను కలెక్టర్ నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గ్రామ స్థాయిలోనే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు తెలిపారు తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య, వైద్య సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.రైతు భరోసా, గృహ జ్యోతి, మహాలక్ష్మి వంటి పథకాలు ప్రజలకు చేరేలా అధికారులు కృషి చేస్తున్నారని, అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు.గ్రామ సభలో ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులు నమోదు చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.గ్రామ అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం కీలకమని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, పిల్లల విద్యపై దృష్టి పెట్టడం, ఆరోగ్య పరిరక్షణపై శ్రద్ధ వహించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మోసిన్, మండల ప్రత్యేక అధికారి రాణా ప్రతాప్ పంచాయతీ కార్యదర్శి భాగ్య లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో పంటల నష్టం రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి



**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల పరిసర ప్రాంతాల్లో నిన్న కురిసిన అకాల వడగండ్ల వర్షం తీవ్ర నష్టం కలిగించింది. ఈ వర్ష బీభత్సం వల్ల మండలంలోని పలు గ్రామాల్లో రైతులు సాగు చేసిన మొక్కజొన్న, జొన్న పంటలు నేలకూలి భారీ నష్టాన్ని చవిచూశారు. ఈ నేపథ్యంలో బజార్ హత్నూర్ మండల బీఆర్ఎస్ పార్టీ తరపున ఏఈఓ (ఏఈఓ) కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ యువజన సంఘం అధ్యక్షుడు డబ్బుల చంద్రశేఖర్ మాట్లాడుతూ, నష్టపోయిన రైతులకు వెంటనే ప్రతి ఎకరాకు రూ.25,000 నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయన్న, మాజీ ఫ్యాక్స్ డైరెక్టర్ చెట్ల వినిల్, ప్రభాకర్, వినోద్, గంగయ్య, గాండ్ల రవి, చెట్ల తరుణ్, నందు, కొంగర రాజన్న, విజయ్, బొర్రా రాజు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై గ్రామసభలో అధికారులను నిలదీసిన బిఆర్ఎస్ నేత





**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 99 రోజుల ప్రజా పాలన గ్రామసభ ఉద్విగ్న వాతావరణంలో జరిగింది. ఈ గ్రామసభలో రైతు సమస్యలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. బజార్ హత్నూర్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు డుబ్బుల చంద్రశేఖర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. రైతులకు మూడు విడతలుగా అందించాల్సిన రైతు భరోసా నిధులను ఇప్పటివరకు పూర్తిగా చెల్లించకపోవడం వల్ల రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా యూరియా యాప్ అమలు కారణంగా రైతులు ఎరువులు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సకాలంలో ఎరువులు అందక పంటలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. ఈ విషయాలపై గ్రామసభలో ఉన్న అధికారులను నిలదీస్తూ వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామసభలో పాల్గొన్న రైతులు కూడా తమ సమస్యలను అధికారుల ముందుంచి, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. రైతు భరోసా బకాయిలు విడుదల చేయడంతో పాటు ఎరువుల సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## విజయానికి మూల సూత్రాలు హనుమంతుడి జీవితం

వీరపట్నం విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్ బైక్ ర్యాలీ.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** వీరపట్నం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హనుమాన్ విజయోత్సవ ర్యాలీ గురువారం వీరపట్నం నడిగడ్డ ఈశ్వర ఆంజనేయ స్వామి దేవాలయం నుండి విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ మహేశ్వరం జిల్లా వీరపట్నం నగర్ లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ... హనుమంతుడు రామదూత, శక్తి, బుద్ధి, వినయం మూర్తి, ఆయన గమ్యం లంకాదహనం, సీతాన్వేషణ మార్గం సేవ-సమర్పణ. సముద్రాన్ని దాటే ముందు తన శక్తిని అంచనా వేసుకున్న తీరు జాంబవంతుడు గుర్తుచేయటం స్వశక్తి వాస్తవిక అంచనా లంకలో అశోకవనంలో సీతను కలిశాక, తాను రాముణ్ణి కాదని చెప్పి, రామ నామమే శక్తి అని చాటాడు. హనుమంతుడు ఒక్క వ్యక్తి కాదు, సంకల్ప సేవ, బుద్ధి, కలయిక, ఆ స్ఫూర్తితో నిత్య జీవితంలో, సమాజ సేవలో ముందుకు వెళ్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పొగాకు సత్తిరాజు గౌడ్, బస్వాపురం మురళి, కార్తీక్, ముత్యాలు, శివకుమార్ బొగ్గవరపు రమేష్, మనికంఠ, యాదవ్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందించడమే లక్ష్యం

చింతలపల్లి గ్రామ సర్పంచ్ కుమ్మరి నరేష్



**విజేత:మొగుళ్ళపల్లి :** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన చేస్తుందని, ప్రజా పాలనలో భాగంగా ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను అర్హులైన నిరుపేద ప్రజలకు అందించడమే లక్ష్యంగా పనిచేసేందుకు తమ వంతుగా కృషి చేస్తామని చింతలపల్లి గ్రామ సర్పంచ్ కుమ్మరి నరేష్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని చింతలపల్లి గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం చింతలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామసభను నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభకు సర్పంచ్ కుమ్మరి నరేష్ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మొగుళ్లపల్లి ఎస్ఐ ముప్పు సురేష్ గ్రామ సభనుద్దేశించి మాట్లాడారు. గ్రామంలో ఏలాంటి గొడవలు లేకుండా, శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా ఉండాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు కావద్దని, రోడ్డు ప్రమాదాలకు గురికా వద్దన్నారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్ మాట్లాడారు. గ్రామంలో ఏవైనా భూ సమస్యలు ఉంటే వాటి పరిష్కారం కోసం సర్పంచ్ మరియు సంబంధిత అధికారులను సంప్రదించాలని, వ్యవసాయ రంగంలో క్షేత్రస్థాయిలో సహజ ఎరువులను వాడాలని, భూసారాన్ని పెంచుకోవాలన్నారు. గ్రామ సభలో నేరుగా ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మంద కార్తీక్, కార్యదర్శి హేమంత్, వార్డు సభ్యులు, డీలర్, ఫీల్డ్ అసిస్టెంట్, ఆశా వర్కర్, మహిళలు, యువత, గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం దిశగా అంకుషాపురంలో గ్రామ సభ

ప్రజా సమస్యల పరిష్కారానికి సర్పంచ్ క్యాతరాజు కవిత-లింగమూర్తి దంపతుల హామీ



**విజేత:మొగుళ్ళపల్లి :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజల వద్దకే పాలన కొనసాగించాలని నిర్వహిస్తున్న ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని అంకుశాపురంలో గ్రామసభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ గ్రామసభ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సర్పంచ్ క్యాతరాజు కవిత-లింగమూర్తి దంపతులు ప్రజలనుద్దేశించి మాట్లాడారు. పారిశుధ్యం, వృద్ధులకు పింఛన్లు, త్రాగునీటి సమస్యల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు. ప్రజా ప్రభుత్వం అమలు చేసే వివిధ సంక్షేమ పథకాలను అర్హులైన నిరుపేదలకు అందే విధంగా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గజ్జి కుమారస్వామి, అధికారులు, మహిళలు, యువకులు, గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల మద్యే సమస్యల పరిష్కారం

ఉప్పరిగూడ గ్రామ సభలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేస్తున్న 99 రోజుల ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం దినదినాభివృద్ధి జరుగుతుంది, ప్రజల వద్దకే పాలనే కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. ప్రజాపాలనలో రాష్ట్రంలో సంబండ వర్గాలకు న్యాయం, ధనిక రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తే జీతాలు ఇవ్వలేని రాష్ట్రంగా కెసిఆర్ మార్చాడు. కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిండు. కెసిఆర్ చేసిన పాపానికి



నెల నెల మిత్తిలు కడుతూ మరో పక్క సంక్షేమం, అభివృద్ధి చేస్తున్నాం, అప్పుల కారణంగానే సంక్షేమ పథకాల్లో జాప్యం జరుగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు ప్రజల ప్రభుత్వం, అర్హులైన ప్రతిఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంది. రేషన్ దుకాణాల ద్వారా పేదలకు ఉచిత సన్న బియ్యం అందిస్తున్నాం, కెసిఆర్ హయాంలో ఒక్క రేషన్ కార్డు అయినా, ఒక్క ఇల్లు అయినా ఇచ్చారా...? మహిళలకు మహాలక్ష్మి పథకం తో ఉచిత బస్సు, గృహ జ్యోతి పథకాలు అందించాము. పేదవారి సొంతింటి కలను ఇందిరమ్మ ఇండ్ల పథకంతో నెరవేర్చము, రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది, ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే ఊక్షించేది లేదు, ప్రభుత్వ స్థలాలలో నిరుపేదలకి ఇండ్ల పట్టాలు పంపణి చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామంలోని సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తా

నమ్మించి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయను

మెట్ పల్లి గ్రామ సర్పంచ్ మంద సుధాకర్



**విజేత:మొగుళ్లపల్లి :** గ్రామంలో పేరుకుపోయిన సమస్యలపై దృష్టి సారించి వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తానని, తనను నమ్మి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని మెట్ పల్లి గ్రామ సర్పంచ్ మంద సుధాకర్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మెట్ పల్లిలో గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన సర్పంచ్ మంద సుధాకర్ ప్రజలనుద్దేశించి మాట్లాడారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న ప్రతి పౌరుడు తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజల భాగస్వామ్యంతో, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో మెట్ పల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి గ్రామాన్ని మరో గంగాదేవి పల్లి గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. ప్రజా సంక్షేమ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేకమైన సంక్షేమ పథకాలను నిరుపేద ప్రజలకు అందేటట్లు చూస్తానని, అధికారుల అండదండలతో గ్రామాన్ని సుందరీకరణ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణ, మండల అధికారులు, మహిళలు, యువకులు, గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామ ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దేవాలయాలను నిర్మించడమే కాదు...వాటిని కాపాడవలసిన బాధ్యత కూడా ఉండాలి.! విశోక తీర్థ స్వామి



**విజేత మామడ:** మండలంలోని పరిమండల్ గ్రామంలో రామాలయం వద్ద గురువారం రోజున హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా సామూహికంగా వందేమాతర గేయం ఆలపించి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ శ్రీ శ్రీ విశోక తీర్థ స్వామీజీ భరతమాత చిత్రపటానికి పుష్పాలంకరణ చేసిన అనంతరం మాట్లాడుతూ పూర్వం ప్రతి వ్యక్తి కూడా ప్రతి కుటుంబంలో సూర్యుణ్ణి ఆరాధించేవారు గోమాతను పూజించేవారు అలాగే భారతదేశంలో ఉండేటువంటి ప్రతి కుటుంబం కూడా నిత్యము యజ్ఞాలు చేసేవారు నిత్యము దేవుని దగ్గర దీపం పెట్టేవారు భగవంతునితో మమేకమై నేర్చుకున్నారు,



చిన్నవిగా ఇండ్లున్నప్పటికీ పూరి గుడిసెలు ఉన్నప్పటికీ అర ఎకరం భూమి ఉన్నప్పటికీ ప్రతిరోజు కూలి అయినప్పటికీ ప్రతిరోజు ఆనందంగా హాయిగా సుఖంగా సంతోషంగా బ్రతికారని, మన దేవాలయాలను కట్టడమే కాదు వాటిని కాపాడుకోవలసిన బాధ్యత మనపై ఉందని చెప్పడం జరిగింది. ప్రధాన వక్తగా విచ్చేసిన ఆర్ యస్ యస్ తెలంగాణ ప్రాంత గ్రామ వికాస్ సహ సంయోజక్ వేంపల్లి ప్రతాప్ మాట్లాడుతూ బలమైన హిందూ సమాజ నిర్మాణం కోసం మరియు పంచ పరివర్తన్ కొరకు, హిందూ సంఘటన గురించి ఆర్ఎస్ఎస్ కృషి చేస్తుందని వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు ప్రతిరోజు ఒక గంట సమయం ఆర్ఎస్ఎస్ శాఖకు కేటాయించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడు బర్కం సతీష్, ప్రధాన కార్యదర్శి రజినీకాంత్, కార్యదర్శి సాయికృష్ణ,కోశాధికారి లింగన్న, సర్పంచ్ లయ మల్లేష్, ఉప సర్పంచ్ సంధ్య రవి, ఖండకార్యవాహ ఆకారపు చిన్నయ్య, అశోక్,సోమేష్, యూత్ సభ్యులు, ఆయా గ్రామాల గ్రామస్థులు పాల్గొన్నారు.

## అనాజ్ పూర్ లో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక గ్రామ సభ



**విజేత, ఇబ్రహీంపట్నం :-** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా అబ్దుల్లాపూర్ మెట్ మండలం అనాజ్ పూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద నిర్వహించిన గ్రామ సభలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజాపాలనలో ప్రజల భాగస్వామ్యం పెంపు, ప్రభుత్వ పథకాలపై చర్చ, లబ్ధిదారుల అభిప్రాయాల సేకరణ, గ్రామ అభివృద్ధి అవసరాల గుర్తింపు గ్రామ సమస్యల గుర్తింపు, పరిష్కారాల కోసం చర్చ, పథకాల అమలులో పారదర్శకత పెంపు కోసం ప్రజల మధ్య చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.ఓ సుదర్శన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ రాచపాక నవనీత మహేష్, ఉప సర్పంచ్ ఏళ్ల నరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు నాతి స్వప్న శ్రీనివాస్ గౌడ్, కావలి వెంకటేష్ ముదిరాజ్, గువ్వల భరత్ కుమార్, ఏర్పుల సంధ్య బాలరాజ్, గుజ్జ రాంరెడ్డి, చిలుక యాదిరెడ్డి, ఎర్కలి బాలకృష్ణ గౌడ్, ఎల్కపల్లి సింధు మహేష్, రాగని అరవింద్ తో పాటు పంచాయితీ కార్యదర్శి సూరిబాబు, వివిధ విభాగాల అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చిర్ర శోభా దేవి రాజు గౌడ్ దంపతుల వివాహ దినోత్సవ వేడుకలు

శాలువాతో సన్మానించి చిర్ర శోభా దేవి-రాజు గౌడ్ దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న వేముల మహేందర్ గౌడ్



**విజేత:మొగుళ్ళపల్లి :** కేయూ పాలకమండలి సభ్యుడు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చిర్ర రాజు గౌడ్, కమలాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ శోభా దేవి దంపతుల 19వ వివాహ వార్షికోత్సవ వేడుకలు హన్మకొండలోని వారి స్వగృహంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు, జై గౌడ్ ఉద్యమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్ట్ వేముల మహేందర్ గౌడ్ ఈ వేడుకలకు హాజరై చిర్ర శోభా దేవి-రాజు గౌడ్ దంపతుల వైవాహిక జీవితానికి సంబంధించిన చిత్రపటాన్ని బహుకరించి..శాలువాతో ఘనంగా సత్కరించి..వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేముల మహేందర్ గౌడ్ మాట్లాడారు. గత 19 సంవత్సరాల క్రితం మూడుముళ్ల బంధంతో..ఏడడుగుల అనుబంధంతో ఏకమై..అన్యోన్యమైన జీవితంలో ఇద్దరు ఆణిముత్యాలకు జన్మనిచ్చి..ఆదర్శ దంపతులుగా పేరు ప్రఖ్యాతులు గడిస్తున్న చిర్ర శోభా దేవి-రాజు గౌడ్ దంపతులు కలకాలం నిండు నూరేళ్లు సుఖశాంతులతో, అష్టైశ్వర్యాలతో, కుటుంబ సభ్యులతో కలిసిమెలిసి జీవించాలని, వారు ఎంచుకున్న మార్గంలో మరింత రాణించాలని ఆయన ఆకాంక్షించారు.

# విద్యుత్ ఆర్టిసన్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలి



పి ఆనంద్ మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు వికారాబాద్ జిల్లా



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** విద్యుత్ ఆర్టిసన్, అన్మాండ్, పీస్ రేట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని శాఖల మాదిరిగా వారిని రెగ్యులరైజ్ చేసి వారికి సరిపడా విధంగా పేస్కేల్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం వికారాబాద్ సర్కిల్ కార్మికులు టీజీఎస్పీడీసీఎల్ సర్కిల్ కార్యాలయం వద్ద లంచ్ అవర్ ధర్నా కార్యక్రమానికి కార్మికులందరూ పిలుపునివ్వడం జరిగింది. ముఖ్యంగా ఆర్టిజన్ కార్మికులు, మీటర్ రీడర్లు బిల్ కలెక్టర్స్ పీస్ రేట్ కార్మికులు పిఏలు ఎస్పీఎంలు అన్మానుడు టిఆర్ఇ కార్మికులు వీరందరూ కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని జిల్లా శాఖల ఆయా జిల్లా ఆధ్వర్యంలో జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ నిరసన కార్యక్రమాల కు దిగారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఆనంద్ మాదిగ వారి ధర్నాకు మద్దతు ఇచ్చి వారి సమస్యల పరిష్కార దిశలో ఏర్పరచుకున్న ఏ కార్యక్రమాన్నైనా విజయవంతం చేయడంలో తమ భాగస్వామ్యం ఉంటదని హామీ ఇచ్చారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక మిగులు నిధులతో ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి కకావికలం చేసిన కేసీఆర్ ను పక్కనపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటులో సభ్య సమాజం అంతా కలిసి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ఎన్నుకున్న కూడా కెసిఆర్ పాలన మాదిరిగా అన్ని శాఖలు వారి వారి సమస్యల కోసం ధర్నా కు దిగిన సందర్భాలను మనం చూస్తున్నాము అని అన్నారు. కెసిఆర్ పాలనలో ఆర్టిజన్ కార్మికులు ధర్నాకు దిగడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు వచ్చే వర్షాకాలం కంటే ముందు వివిధ గాలివాన గనుక బలంగా వీస్తే కనీసం పవర్ పోల్స్, కరెంటు వైర్లు సరిచేయడానికి వారు గనుక విధులు బహిష్కరిస్తే తెలంగాణ సమాజం చాలా ఇబ్బందులు గురికావాల్సిన అవసరం వస్తుందని ముందుగానే ఆలోచించి ముఖ్యమంత్రి వారి డిమాండ్లను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వెంకటరాములు, మొగులయ్య, శివని వెంకట్, వికారాబాద్ సర్కిల్ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు: ఎంపీడీవో గొడిశాల సురేందర్ గౌడ్



**విజేత:మొగుళ్ళపల్లి :** 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామ పరిధిలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మొగుళ్ళపల్లి ఎంపీడీవో గొడిశాల సురేందర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా రాష్ట్ర గీతాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి పంపిన సందేశాన్ని వినిపించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును క్షుణ్ణంగా వివరించారు. రైతు రుణ మాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాల వివరాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్ బుక్కులు, సన్న బియ్యం పంపిణీ, వైద్య సేవలు, తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పూర్తి వివరాలను గ్రామ ప్రజలకు తెలియజేశారు. అదే విధంగా నూతన పథకాలైన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, మధ్యాహ్న భోజన పథకం - ఇంటర్మీడియట్ కు విస్తరణ, విభిన్న ప్రతిభావంత ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోటారు వాహనాలు, పంటల వైవిధ్యం, సహజ సేంద్రీయ వ్యవసాయం పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం వివిధ పథకాల లబ్ధిదారులు వారి అభిప్రాయాలను తెలియజేస్తూ.. ప్రజా ప్రభుత్వంలో నిరుపేద లైన తమకి వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రజల సమస్యలను ఎంపీడీవో గొడిశాల సురేందర్ గౌడ్ నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలను ఉద్దేశించి ఎంపీడీవో సురేందర్ గౌడ్ మాట్లాడుతూ 2047 విజన్ తో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నది ముఖ్యమంత్రి ఉద్దేశమన్నారు. మనమందరం ఈ ప్రగతి పాలనలో భాగస్వాములం కావాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ గ్యారంటీ పథకాలతో పాటు, కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అన్ని హాస్టళ్లు, స్కూళ్లలో డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచడం ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన ఆహారం, వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళా సాధికారత కొరకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, స్కూల్ యూనిఫాం కుట్టే పనులు, ఆర్టీసీ డ్రైవింగ్ శిక్షణ వంటి కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగు తుందన్నారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ సభల ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ స్థాయిలోనే సమస్యలను గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య, వైద్య సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా, గృహ జ్యోతి, మహాలక్ష్మి వంటి పథకాలు ప్రజలకు చేరేలా అధికారులు కృషి చేస్తున్నారని, అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం కీలకమని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, పిల్లల విద్యపై దృష్టి పెట్టడం, ఆరోగ్య పరిరక్షణపై శ్రద్ధ వహించాలన్నారు.

# పల్లె ప్రగతిలో అందరూ భాగస్వాములు కావాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపు

### అట్టహాసంగా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక గ్రామ సభలు






**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పల్లెలు, పట్టణాల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలలో అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే సత్వర ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం మోస్రా మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలో కలెక్టర్ పాల్గొన్నారు. జయ జయహే తెలంగాణ రాష్ట్ర గేయంతో గ్రామసభకు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. తమ సమస్యలను ప్రజలు రాతపూర్వకంగా తెలియజేసేందుకు వీలుగా గ్రామ సభ వేదిక వద్ద ఫిర్యాదుల బాక్సును అందుబాటులో ఉంచారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్న లబ్ధిదారుల వివరాలను గ్రామ సభలో ఒక్కో పథకం వారీగా పేరుపేరున ప్రకటించారు. పంట రుణాల మాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకం, గృహ జ్యోతి, చేయూత పథకం, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, సన్న ధాన్యంకు బోనస్ చెల్లింపు తదితర వాటి ద్వారా గ్రామంలో లబ్ధి పొందిన వారి వివరాలు చదివి వినిపించారు. పలువురు లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల తమకు చేకూరిన ప్రయోజనాల గురించి గ్రామసభలో తమ అనుభవాలను తెలియజేస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మునుముందు అమలు చేయనున్న పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తూ, రాష్ట్ర ప్రగతి, సంక్షేమంలో వారిని భాగస్వామ్యం చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనులకు సంబంధించి అందరి అభిప్రాయాలను క్రోడీకరించి సమగ్ర ప్రణాళిక రూపొందించడానికి, గ్రామ సమస్యల పరిష్కారానికి ఈ సభలు దోహదపడతాయని తెలిపారు. ప్రభుత్వం రైతు భరోసా పథకం, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500/-కి గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్), కళ్యాణలక్ష్మి / షాదీ ముబారక్, చేయూత పథకం కింద పెన్షన్ లు వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని, లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయడం జరుగుతోందని అన్నారు. ఎక్కడైనా అవకతవకలు జరిగితే అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తేవాలని సూచించారు. అక్రమాలకు ఆస్కారం కల్పించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇంకనూ అర్హులైన వారు మిగిలి ఉంటే, ఆయా పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని భరోసా కల్పించారు. ముఖ్యంగా తొలివిడత ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు తుది దశకు చేరాయని, త్వరలోనే ప్రభుత్వం రెండవ విడత కింద లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయనుందని అన్నారు. గుడిసెలు లేని తెలంగాణగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా గుడిసెలలో నివసిస్తున్న వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరీలో మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, అంగన్వాడీ నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అల్పాహార పథకం, మధ్యాహ్న భోజన పథకం అమలు చేయనుందని వివరించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు చేరేలా అధికారులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా కృషి చేయాలని సూచించారు. మహిళలు ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలని, తగిన పౌష్టిక ఆహారం తీసుకోవాలని హితవు పలికారు. వేసవిలో సంక్రమించే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ ముందస్తుగానే తగిన జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధిపై ప్రజల నుండి అభిప్రాయాలు సేకరించారు. గ్రామ సభలో మోస్రా సర్పంచ్ శ్రీకాంత్, మండల ప్రత్యేక అధికారి రతన్, ఎం.పీ.డీ.ఓ శ్రీనివాస్, ఎం.పీ.ఓ వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శి శ్రవణ్, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ ఫలాలు గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..

### నిరుపేద ప్రజలైన అర్హులకు అందేలా చర్యలు

### గ్రామ సభలో సర్పంచ్ నరహరి వెంకట్ రెడ్డి




**విజేత:మొగుళ్ళపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ రకాల సంక్షేమ పథకాలను రాజకీయాలకతీతంగా గ్రామస్తుల సమన్వయంతో అర్హులైన నిరుపేద ప్రజలకు అందేలా కృషి చేస్తానని మొట్లపల్లి గ్రామ సర్పంచ్ నరహరి వెంకట్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొట్లపల్లి గ్రామంలో గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు అధ్యక్షతన వహించినటువంటి నరహరి వెంకటరెడ్డి గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. పార్టీలకతీతంగా తనను నమ్మి గెలిపించిన ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని, నిరంతరం గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని, గ్రామస్తుల సహకారం, అధికారుల అండదండలు, ప్రభుత్వ పెద్దల ఆశీర్వాదాలతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తానన్నారు. తనను నమ్మి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని గెలిపిస్తానని ఈ సందర్భంగా వారికి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సభ ప్రత్యేక అధికారి (ఎంఈఓ) లింగాల కుమార్ స్వామి, గ్రామ కార్యదర్శి సుజాత, ఉప సర్పంచ్ అల్ల ముత్యం రెడ్డి, వార్డు మెంబర్స్ నాగపూరి శ్రీనివాస్,ద్యాగ రమేష్, జన్నె రవీందర్, జన్నె గురువయ్య, గూడూరి రాజవ్వ, వో డ్డేపల్లి అనుష, మీ రుపురి హారిక, గొర్ల భాగ్య, కుక్కమూడి రవి, హనుమాన్ టెంపుల్ చైర్మన్ గూడూరు రఘుపతి రెడ్డి, అంగన్వాడీ టీచర్స్ తోకల వాణి, రాధిక, సామల రమాదేవి, మహిళా సంఘం సిఏ లు బాలకృష్ణ, రాజు, మహిళా సంఘం వివో లు, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి శోభాయాత్రకు జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు..

### సదాశివపేట హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్న జిల్లా ఎస్పీ..

### హనుమాన్ శోభాయాత్ర మార్గాలలో బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన.

### జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్.





**విజేత,సంగారెడ్డి ప్రతినిధి:** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సదాశివపేటలోని హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం సదాశివపేట పట్టణంలో నిర్వహించే హనుమాన్ జయంతి శోభాయాత్ర మార్గాలలో ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ప్రశాంత వాతావరణంలో శోభాయాత్ర నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రధాన పట్టణాలలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ తెలిపారు. శోభాయాత్ర నిర్వాహకులు ప్రజలు ఇబ్బందిపడే విధంగా అధిక శబ్దాలతో డీజేలను వినియోగించకూడదని సూచించారు. ఇతర మతస్తుల మనోభావాలను దెబ్బతినే విధంగా వివాదాస్పద పాటలు, నినాదాలు, ప్రసంగాలు ఉండకూడదని తెలిపారు. ర్యాలీలో పాల్గొనే ప్రతిఒక్కరూ శాంతియుతంగా, సహనంతో ప్రవర్తించాలని సూచించారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే రూమర్లు, అనవసర పోస్టులను నమ్మరాదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా రూమర్లు ప్రచారం చేస్తే అట్టి వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఈ విజిటింగ్ లో ఎస్పీ వెంబడి సదాశివపేట ఇన్స్పెక్టర్ డి. వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

# స్పీకర్ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

### మైలార్ దేవరం పల్లి గ్రామ సర్పంచ్ కె అనంతయ్య





**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** ప్రజా పాలనబిప్రగతి ప్రణాళిక - 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా వికారాబాద్ మండల పరిధిలోని మైలార్ దేవరం పల్లి గ్రామంలో సర్పంచ్ కె. అనంతయ్య అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ కె అనంతయ్య మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంలో రెండు సంవత్సరాల మూడు నెలలో ప్రభుత్వం ద్వారా జరిగిన అభివృద్ధి, సంక్షేమ ఫథకాల నివేదికకు గ్రామ సభలో వివరించిన ఆయా శాఖల అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందించాలని, ప్రజలకు మరింతగా సేవ చేయాలనే ముఖ్య ఉద్దేశంతో ముఖ్యమంత్రి మార్చి 9 నుండి జూన్ 02 వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక-అనే పేరుతో 99 రోజుల కార్యక్రమానీ కీ శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అన్ని శాఖల అధికారులను సమన్వయం చేస్తూ ఈ కార్యక్రమం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే ఉద్యమంలా కొనసాగుతుందని చెప్పటానికి సంతోషిస్తున్నాను. ప్రతి అధికారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పరిశుభ్రత, అభివృద్ధిలపై పక్కా ప్రణాళిక రూపకల్పన, పాలనలో ప్రజలను భాగస్వామ్యం చేయడం, ప్రజల అవసరాలను గుర్తించడం వాటిని పరిష్కరించడం శరవేగంగా జరుగుతుందని నేను భావిస్తున్నాననీ అన్నారు. ముఖ్యంగా మహిళలకు ఇచ్చిన ప్రధాన హామీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్,రూ. 500 కే సబ్సిడీపైగ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు,సన్న బియ్యం, ఇందిరమ్మ ఇల్లు, మహిళా సాధికారిక పై వడ్డీ లేని రుణాలు బ్యాంకు లింకేజీ, రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు ఇలా ఏ సంక్షేమ పథకం తీసుకున్న ప్రజల ఆనందమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో టి ఏ నర్సిములు, పంచాయతీ సెక్రటరీ సరిత రెడ్డి, వార్డు సభ్యులు ప్రైమరి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, లైన్ మాన్ ఫీల్డ్ అసిస్టెంట్ ఆశవర్కర్స్, ఏఎన్ఎం గ్రామ ప్రజలు అన్ని శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# కర్బుజా కాయ మీద హనుమా చిత్రం వేసిన రామకోటి రామరాజు

### రామ నామం ఎక్కడ వినిపిస్తుందో అక్కడ హనుమా ఉంటాడు

### భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



**విజేత గజ్వేల్ :** హనుమాన్ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నాడు కర్బుజా కాయను ఉపయోగించి వినూతన ఆలోచనతో అత్య అద్భుతంగా హనుమాన్ చిత్రాన్ని చిత్రించి ప్రత్యేకంగా పూజించి, ఆవిష్కరించి రామభక్తిని చాటుకున్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హనుమా అణువణువూనా రామనామం నింపుకున్న గొప్ప రామభక్తుడు అన్నాడు. రామనామం ఎక్కడ వినిపిస్తుందో అక్కడ హనుమాన్ కొలువై ఉంటాడన్నారు. రామ నామమే శాశ్వతం అన్నారు. ప్రతిరోజు రామ నామాన్ని లిఖించి తరించాలని పిలుపునిచ్చారు. గత 30 సంవత్సరాలనుండి అనేక రకాల భగవంతుని చిత్రాలు చిత్రించానని తెలిపారు.

# ఆపదలో అపరసంజీవిని 108 సోమా భీమ్ రెడ్డి




**విజేత మామడ:** నిర్మల్ జిల్లా కేంద్రంలో108 సిబ్బంది ఈఎంటి దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమరెడ్డి భీమిరెడ్డి హాజరై కేకు కట్ చేసి సిబ్బందికి ఈఎంటి దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ,ఇరవై నాలుగు గంటల్లో ఏ ఆపద వచ్చినా ప్రజలకు సేవలు అందిస్తున్నారు, కాల్ వచ్చిన వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని, బాధితులను హాస్పిటల్ కు సరైన సమయలో తీసుకోవడం వలన ఎందరో మందినీ ప్రాణాపాయం నుండి తప్పించారు, కావున 108 సిబ్బంది ను ఆపదలో అపర సంజీవిని అని అంటారు అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ రామిరెడ్డి, 108 జిల్లా అధికారి లింగా చారి,108 జిల్లా అధ్యక్షులు సల్కం శేఖర్, వైస్ ప్రెసిడెంట్ తిరుపతి, సతీష్ రెడ్డి,శ్రీకాంత్,సాగర్ ,నవీన్ ,భోజన్న, రవీందర్ రెడ్డి, ప్రభాకర్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలుద కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్...



**విజేత:రేగొండ :** భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ, కొత్తపల్లి గోరి మండల కేంద్రాలలో మార్క్ఫెడ్ సహకారంతో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు లి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు తమ పంటలను మధ్యవర్తుల వద్ద అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలని రైతులకు సూచిస్తూ,రైతులకు న్యాయమైన ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు సరైన ధర లభించడంతో పాటు మధ్యవర్తుల ప్రభావం తగ్గుతుందని, తద్వారా రైతుల ఆదాయం పెరిగే అవకాశముందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్ఫెడ్ అధికారులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ గుతోజ్ కిష్టయ్య, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు , ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** బోధన్ పట్టణంలోని విద్యా వికాస్ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం తనిఖీ చేశారు. ఆయా తరగతి గదులను సందర్శించి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించారు. విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బందితో ఎవరైనా సెల్ ఫోన్లు తెచ్చారా అని ఆరా తీశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరు కూడా పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు తేకూడదని, కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని నిర్వాహకులను ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షలు సజావుగా నిర్వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన తాగునీరు, ప్రథమ చికిత్స, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. తరగతి గదిలో తగిన వెంటిలేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడా ఎలాంటి చిన్న తప్పిదానికి అవకాశం ఇవ్వకుండా, కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సీ.సీ కెమెరా రికార్డింగ్ నడుమ ప్రశ్న పత్రాల సీళ్లు తెరిచారా లేదా అని తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ మంగళ ఉన్నారు.



# సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో ముందుకెళ్లాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

### బీ.సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోరాట యోధుడు పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని గుర్తు చేశారు. అన్యాయాన్ని ఎదురించేందుకు సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా సామాన్యులకు ఫలాలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా చూడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, జిల్లా వెనుకబడిన తరగతుల సహాయ సంక్షేమ అధికారి సుజయ్, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి బుస్స ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేట్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్



**విజేత నిజాంసాగర్ :** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ గ్రామంలో రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ అంకితభావానికి నిదర్శనంగా వడ్ల కొనుగోలు కేంద్రాన్ని కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ప్రారంభించారు. రైతులకు కనీస మద్దతు ధరను అందిస్తూ వారి ఆర్థిక స్థిరత్వాన్ని పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు గ్రామస్థుల ప్రశంసలు అందుకున్నాయి.ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ,రైతు బాగుంటే దేశం బాగుంటుంది అనే ధ్యేయంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజకు సరైన ధర లభించేలా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. మధ్యవర్తుల జోక్యం లేకుండా నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేయడం రైతులకు మరింత భరోసా కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు మరియు గ్రామ ప్రజలు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ం

# గులాబ్ తండాలో ప్రజా పాలన గ్రామసభ





**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలకేంద్రంలోని గులాబ్ తండాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపన్యాసాన్ని వినిపించారు. అనంతరం ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలపై ప్రత్యేక అధికారి వివరణ ఇచ్చారు. గ్రామపంచాయతీ పరిధిలో మంజూరైన యూనిట్లు, లబ్ధిదారుల పేర్లను అధికారులు ప్రజల సమక్షంలో చదివి వినిపించారు. ప్రతి గ్యారంటీకి సంబంధించిన వివరాలను ఆయా శాఖల అధికారులు ప్రజలకు వివరించి, లబ్ధిదారుల జాబితాను వెల్లడించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు ఎలాంటి అభ్యంతరాలు లేదా సమస్యలు ఉన్నా తెలియజేయడానికి ప్రత్యేకంగా కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేశారు. ప్రజలు తమ సమస్యలను అందులో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు, సర్పంచ్, ఉప సర్పంచ్, పేసా మొబిలైజర్‌తో పాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అచంచలమైన భక్తి, అపారమైన శక్తి, అజేయమైన ధైర్యానికిప్రతీక ఆ ఆంజనేయుడు

### సీనియర్ జర్నలిస్ట్ వేముల మహేందర్ గౌడ్



**విజేత:మొగుళ్లపల్లి :** అచంచలమైన భక్తి, అపారమైన శక్తి, అజేయమైన ధైర్యానికి ప్రతీకగా ప్రతి హృదయంలో వెలుగొందే భగవాన్ శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా హిందూ బంధువులకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ సీనియర్ జర్నలిస్టు వేముల మహేందర్ గౌడ్ హృదయపూర్వకమైన శుభాకాంక్షలు తెలియజేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ హనుమంతుడిలా ధైర్యసాహసాలతో, నిస్వార్థ సేవాభావంతో, అపార సహనంతో జీవించాలని, మనిషిలోని భయాలను జయించి, సత్యం, ధర్మమార్గంలో ముందుకు సాగేందుకు హనుమంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ మనతో ఉండాలని ఆకాంక్షించారు.

# జాతర్ల గ్రామంలో సంక్షేమ పథకాలపై గ్రామసభ చర్చ






**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలకేంద్రంలోని జాతర్ల గ్రామపంచాయతీలో గ్రామసభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై విస్తృతంగా చర్చ జరిగింది. గ్రామ ప్రజలకు పథకాలపై అవగాహన కల్పించడం, లబ్ధిదారుల సమస్యలను తెలుసుకోవడం ఈ సమావేశం ప్రధాన లక్ష్యంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెస్రం మాధవ్, ఉప సర్పంచ్ అర్కా జీవన్, కార్యదర్శి నవనీత,వార్డ్ మెంబర్లు, మాజీ జడ్పీటీసీ మడవి బలరాం, మాజీ ఎంపీటీసీ పేందూర్ ఈశ్వర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి పని చేయాలని సూచించారు. మహిళా సంఘం ద్వారా లబ్ధి పొందిన సుజాత గ్రామసభలో తన అనుభవాలను పంచుకున్నారు. మహిళా సంఘాల ద్వారా వచ్చిన ఆర్థిక, సామాజిక మార్పులను వివరించి ఇతర మహిళలు కూడా ఈ అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు. అలాగే వివిధ శాఖలకు చెందిన అధికారులు గ్రామసభలో పాల్గొని రైతులు, మహిళలు, యువత, వృద్ధులకు అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాల వివరాలను సమగ్రంగా వివరించారు. పథకాలకు ఎలా దరఖాస్తు చేసుకోవాలో కూడా తెలియజేశారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. తాగునీరు, రోడ్లు, విద్యుత్, పింఛన్లు, రైతు సహాయం వంటి అంశాలపై ప్రశ్నలు అడిగి సమాధానాలు పొందారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ గ్రామసభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. గ్రామ అభివృద్ధి దిశగా ఇలాంటి సమావేశాలు కీలక పాత్ర పోషిస్తాయని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**విజేత గజ్వేల్ :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత అధికారుల సమక్షంలో గ్రామ సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్ గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈ ప్రవీణ్, గ్రామ కార్యదర్శి నవ్య పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి పథకాలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు 17 వచ్చాయని 12 ఇండ్లు కన్స్ట్రక్షన్ నడుస్తున్నాయని తెలిపారు. గృహజ్యోతి ఫ్రీ కరెంట్ 214 ఇండ్లకు వర్తిస్తుందని, 9 మంది రైతులకు సన్న వడ్ల కు 500 రూపాయల బోనస్ సాంక్షన్ అయిందని, 54 కొత్త రేషన్ కార్డులు వచ్చాయని, చేయూత పెన్షన్ 146 మందికి, వృద్ధాప్య పెన్షన్ 60 మందికి, వితంతువుల పెన్షన్ 75 మందికి ఉన్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పరిశుభ్రత,త్రాగునీరు, వీధి దీపాలు, తదితర ఆరోగ్య సేవలపై ప్రత్యేక దృష్టి సాధిస్తూ శివారు వెంకటాపూర్ గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందంటూ తెలిపారు.

# 19వ వార్డులో వార్డు సభ నిర్వహణ



**విజేత బెల్లంపల్లి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పేదల అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో భాగంగా, బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు 19వ వార్డులోని బస్తీ కాంపెల్లి దయామని శ్రీనివాస్ కూరగాయల మార్కెట్ వద్ద వార్డు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు ఆఫీసర్ జీవిక ఆర్పి రాజలక్ష్మి పాల్గొని ప్రభుత్వ పథకాల అమలు తీరును సమీక్షించారు. వార్డులో పారిశుధ్యం, మురుగు కాలువల శుభ్రత, నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీటి సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా తాడ్‌బండ్ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**విజేత, హైదరాబాద్ బ్యూరో :** హనుమాన్ జయంతి సందర్భంగా తాడ్‌బండ్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూరు మల్లారెడ్డి, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్, మాజీ బోర్డ్ మెంబర్ పందు యాదవ్, దేవళ్లపల్లి శ్రీనివాస్, టింకూ గౌడ్, అజయ్ యాదవ్, కంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇ ఎం టీ లకు ఘన సన్మానం





**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్ , దినోత్సవం సందర్భంగా ఈ ఎం టీ లకు ఘనంగా సన్మానించడం జరిగింది. 108 అంబులెన్స్ లో అత్యవసర సమయాల్లో పనిచేసే వీరు, రోగి మరియు క్షతగాత్రులకు వైద్య సేవలందిస్తూ ఆసుపత్రికి తరలించే వరకు వారి ప్రాణాలను కాపాడి రోగికి పునర్జన్మ అందిస్తారు.108 సిబ్బంది లో కీలకంగా ఉన్న వీరు ప్రాణదాతలు అవుతున్నారు.ఇలాంటి అత్యవసర సేవలు అందించే వారికి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేక్ కట్ చేసి సిబ్బందిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ పైలెట్ రాజారామ్,నవీన్,మహేష్ ఈ ఎం టీ సతీష్,సురేష్ తిరుపతి,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సెంటర్ పాయింట్‌లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు





**విజేత, హైదరాబాద్ బ్యూరో :** సెంటర్ పాయింట్ ప్రాంతంలో హనుమాన్ జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ వేడుకలకు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి,కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గజ్జెల నాగేశ్, మహేశ్వర్ రెడ్డి, జె. ప్రతాప్, పందు యాదవ్, ముపిడి మధుకర్, టీఎన్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 48 వ డివిజన్ లో గ్రామ సభ



**విజేత ఖమ్మం ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా 48 వ డివిజన్ మేకల బిక్షమయ్య ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన సభలోప్రభుత్వ కార్యక్రమాలు వివరిస్తున్న 48 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నగర కార్యవర్గ సభ్యులు అల్లె సాయికిరణ్ మాట్లాడుతూ ఈ గ్రామ సభల్లో ప్రజాస ప్రజల సమస్యలు ప్రజల అవసరాలు ప్రజలకు గ్యాస్ మరియు పింఛన్లు వస్తున్నాయా లేదా అని వాటిపై చర్చించడం జరిగిందని. ఈ సందర్భంగా అల్లే సాయికిరణ్ తెలియజేసినాడు. అదేవిధంగా 48వ డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో జరిగాయని జరుగుతున్నాయని మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆశీస్సులతో భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి డివిజన్ అభివృద్ధికి కాంగ్రెస్ ముందంజలో ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ఖమ్మం డివిజన్ అధ్యక్షులు బోజట్ల సత్యనారాయణ మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య ఎస్కే జహీర్ వారణాసి శివ గొడుగు మలుసూరు మిచ్చిన్ రామకృష్ణ షాముద్దీన్ యాకూబ్ పాషా సారంగపాణి మరియు మున్సిపాలిటీ జూనియర్ అసిస్టెంట్ స్పెషల్ ఆఫీసర్ రజిని మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ ఉమేష్ డివిజన్ జవాన్ బంగారి మరియు మున్సిపల్ సిబ్బంది కార్మికుల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు.



# కటకం వారి వివాహ వేడుకలో శెట్టి



**విజేత ఖమ్మం ప్రతినిధి :** నగరంలో 58 వ డివిజన్ కు చెందిన కటకం రాజేందర్ హేమలత దంపతుల ప్రథమ పుత్రిక ఆకాంక్ష వివాహం స్థానిక సరిగమ ఫంక్షన్ హాల్ నందు హైద్రాబాద్ కు చెందిన ఆనంద్ నాయుడుతో జరిగిన వివాహ వేడుకకు జిల్లా కాంగ్రెస్ నాయకులు- మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు హాజరయ్యి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

# గిర్నూర్ గ్రామసభలో సమస్యలపై చర్చ, అధికారుల హామీలు




**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని గిర్నూర్ గ్రామపంచాయతీలో నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన గ్రామసభలో పలు సమస్యలు చర్చకు వచ్చాయి. సర్పంచ్ పూసల ప్రియాంక--భూమేష్, ఉపసర్పంచ్ గోల్లేనా రాజేందర్, కార్యదర్శి నరేష్, పంచాయతీ సెక్రెటరీ ప్రదీప్ మాట్లాడుతూ రైతు భరోసా అందరికి అందుతోందని, రాని వారు తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సీసీ ఈశ్వర్ మాట్లాడుతూ వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాల ద్వారా రూ.2 లక్షల ప్రమాద భీమా, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను వివరించారు. గ్రామాల్లో నాలుగు వీఓ భవనాలు ఉన్నాయని, ఓపెన్ స్కూల్ ద్వారా విద్యా అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఇదే సమయంలో గ్రామ ప్రజలు రోడ్ల సమస్యలు, పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్ల పనుల ఆలస్యం వంటి అంశాలపై ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామసభలో చెప్పిన సమస్యలు పరిష్కారం కాకుండా రిజిస్టర్‌కే పరిమితమవుతున్నాయని విమర్శించారు. అర్హులందరికీ పథకాలు అందించాలని ప్రజలు డిమాండ్ చేశారు.

# ప్రజా పాలన గ్రామ సభ ఘన విజయవంతం

## చైల్డ్ మ్యారేజ్‌పై అవగాహన



**విజేత మెదక్ :** పాపన్నపేట్ మండల పరిధిలోని ఆన్నారం గ్రామంలో నిర్వహించిన "ప్రజా పాలన -- గ్రామ సభ" ఘన విజయవంతంగా జరిగింది. ఈ సమావేశానికి గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళలు, యువత, రైతులు ఉత్సాహంగా సభలో పల్గొనరు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్లు, రైతు భరోసా, గృహ జ్యోతి వంటి పథకాలపై వివరించారు అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి అందేలా పారదర్శకంగా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగ బాల్య వివాహాలపై ప్రత్యేకంగా స్పెషల్ ఆఫీసర్ అవగాహన కల్పించారు. చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడం చట్ట విరుద్ధమని, ఇది పిల్లల భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకరమైన చర్య అని వివరించారు. అమ్మాయిలు కనీసం 18 సంవత్సరాలు, అబ్బాయిలు 21 సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత మాత్రమే వివాహం జరగాలని చట్టం చెబుతోందని తెలియజేశారు. బాల్య వివాహాలు ఆరోగ్య సమస్యలు, విద్యలో అంతరాయం, ఆర్థిక ఇబ్బందులకు దారితీస్తాయని మేడం స్పష్టం చేశారు. గ్రామంలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని, ప్రతి ఒక్కరూ దీనిని అరికట్టడంలో బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు, యువత చురుకుగా పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, ఇలాంటి గ్రామ సభలు ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. మొత్తంగా, ఈ గ్రామ సభ సంక్షేమ పథకాల అమలుతో పాటు సామాజిక సమస్యలపై చర్చించారు . గ్రామ సర్పంచి గంట రాణి సుదీర్. ఉప సర్పంచ్ లింగం . బేగరి కుమార్ బంజ కుమార్. టీఏ బాలరాజ్ గ్రామ సెక్రెటరీ జగదీష్ పంచాయతీ మెంబర్లు అంగన్వాడీ టీచర్లు యువసేన సభ్యులు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వైద్యుల సలహాలతో ఆటిజం వ్యాధిని నియంత్రించవచ్చు

## ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవశీలో ప్రముఖ వైద్యులు.





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సకాలంలో వైద్యుల సలహా మేరకు ఆటిజం వ్యాధిని నియంత్రించవచ్చని ప్రముఖ వైద్య నిపుణులు సూచించారు. ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవశీ ను పురస్కరించుకొని స్నేహ సొసైటీలో కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతీ నగర్ లోగల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్, ఇందూర్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇండియన్ పీడియాట్రిక్ అసోసియేషన్ నిజామాబాద్ వైద్యులు ,డాక్టర్ సత్యకుమార్ స్వామి, డాక్టర్ శ్రీకాంత్ ,డాక్టర్ దీపక్ రాథోడ్ లు పీడియాట్రిషియన్స్ ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఇన్నమూరి రవితేజ, డాక్టర్ రాజేందర్ సూరినీడు తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటిజం వ్యాధిని 1980 సంవత్సరంలో గుర్తించడం జరిగిందని తెలిపారు. అనంతరం 2022లో 50 మంది ఆటిజం బారిన పడ్డారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.. ఆటిజం అనేది మానసిక వ్యాధి కాదని తెలిపారు.. ఈ ఆటిజం అనేది 15 నుండి 18 నెలల వ్యవధిలో గుర్తించినట్లయితే పిల్లల నడవడికను గుర్తించి వైద్యుల సలహాలు సూచనల మేరకు పిల్లలతో కలిసిపోవడం ద్వారా ఈ ఆటిజం ను అధిగమించవచ్చన్నారు.. ఆటిజంను గుర్తించడానికి పలు లక్షణాలను తెలియపరిచారు. ఈ ఆటిజంకు సంబంధించి ధ్రువీకరణ పత్రాన్ని హైదరాబాద్ లోని నీలోఫర్ ఆసుపత్రిలో మాత్రమే ప్రస్తుతం ఇవ్వడం జరుగుతుందన్నారు.నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఇచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.అనంతరం ప్రతి 50 మంది చిన్నారుల్లో ఒకరు ఈ ఆటిజం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ ఆటిజం సంబంధించి పూర్తిస్థాయిలో జీవితాంతం ఉండదని సరైన సమయంలో సరైన విధంగా వైద్యుల సలహాలు సూచనల మేరకు నడుచుకున్నప్పుడు పిల్లలతో సఖ్యతగా ప్రేమగా వారు చేసే తప్పిదాన్ని వారికి స్పష్టంగా ప్రేమతో తెలియజేయడంతో వారిలో మార్పు తీసుకురావడం సులభతరమవుతుందన్నారు.అయితే ఈ ఆటిజం అనేది జన్యుపరంగా గాని మనం చుట్టూ నివాసం ఉండే పరిసరాలను బట్టి కూడా రావచ్చన్నారు.. ముందుగా ఈ ఆటిజం బారిన పడిన పిల్లల లక్షణాలు ఒకరితో ఒకరు కలిసి ఉండకపోవడం ఒంటరిగా ఉండడం అలాగే మౌనంగా ఉండడం ఇలాంటి లక్షణాలు ఉంటాయన్నారు. అయితే ఈ ఆటిజం తల్లి యొక్క మానసిక ఆరోగ్యం మరియు తీసుకునే ఆహారం మరియు తల్లి శారీరక ఆరోగ్యము చెడు అలవాట్లు పొగ త్రాగడం ఆల్కహాల్ తీసుకోవడం మరియు షుగర్ వ్యాధి గ్రస్తుల సంక్రమించే ఆస్కారము ఉంటుందన్నారు.. అలాగే ప్రకృతి సంబంధించి ఫోను మరియు తనలో తాము మాట్లాడుకోవడం ఆడిన ఆటలు పదేపదే ఆడడం ఇతర పిల్లలతో కలవకపోవడం తనలోకంలో తానే ఉండిపోవడం, మానసిక ఎదుగుదల లేకపోవడం, ఎదిరించి మాట్లాడడం కొత్త మనుషులతో కాంటాక్ట్ లో ఉండకపోవడం ఇలా రకరకాల లక్షణాలు ఉంటాయి.. ఈ లక్షణాలు తల్లిదండ్రులు వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవడం ద్వారా వారి భవిష్యత్తు బాగుంటుందన్నారు.. అలాగే హైపర్ టెన్షన్ ఉన్న పిల్లల్లో ఎక్కువగా షుగర్ కు సంబంధించి చాక్లెట్లు తినిపించడం వల్ల హైపర్ యాక్టివ్ అనేది పెరిగే ఆస్కారం ఉంటుందన్నారు.. వీలైనంతవరకు హైపర్ ఆక్టివ్ ఉన్న పిల్లలు చక్కెర ఎక్కువగా ఉన్న తినుబండారాలను పెట్టకూడదని సూచించారు.. ఆటిజం మరియు మానసిక దివ్యాంగ పిల్లలకు ప్రత్యేక పద్ధతిలో నేర్పించడం జరుగుతుందని స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి సిద్ధయ్య తెలిపారు.. విద్యార్థిని విద్యార్థులకు వారి ఆరోగ్య స్థితిగతులు మరియు వారి ఆరోగ్య స్థితిగతులను వారు అనుకరించే పద్ధతిని గమనిస్తూ వారికి ఏ విధంగా చెబితే వారిలో మార్పు తీసుకురావచ్చు అనేది గుర్తించి విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు.. అలాగే వారికి ఎల్లప్పుడూ ఉత్సాహంగా ఉండేందుకు అందరూ ఒకే చోట ఉంచడం మరియు వారిలో మరింత ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని పెంపొందించే దిశగా చదువుతోపాటు విద్య మరియు యోగా ఆటలు ఆడించడం పాటలు నృత్యాలు లాంటివి చేయించడం జరుగుతుందన్నారు... ఇలా వారికి చేయించడం ద్వారా వారిలో చదువుతోపాటు వారిలో దాగివున్న కలలు బయటకు తీసుకురావడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ విద్యార్థుల తల్లిదండ్రులు, మరియు అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య, కార్యవర్గ సభ్యులు రమణ రెడ్డి, దాతలు ముప్పాళ్ళ సత్యనారాయణ కమలాపూర్ , మేడం రామ్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి స్నేహ సొసైటీ సిబ్బంది మానసిక దివ్యాంగులు, అంద విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ల కొరతా పేరు చెప్పి దోచేస్తున్నారు...

హోమ్ డెలివరీకి అదనపు చార్జీలు చెల్లించాల్సిందే...

నిరుపేదలకే బుకింగ్, లైన్...

ఉన్నత కుటుంబాలకు ఇంటి వద్దకే సిలిండర్..

హోటళ్లకు, డాబాలకు రాత్రి వేళలో గుట్టు చప్పుడు కాకుండా సప్లై



**విజేత బిచ్కుంద :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ సిలిండర్ల కొరత లేదు అని చెబుతున్న దీనికి విరుద్ధంగా బిచ్కుంద మండలంలో గ్యాస్ కొరత రోజు రోజుకి పెరుగుతుంది. దీంతో గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం కొరత పేరిట బయట యదేచ్ఛగా అమ్ముకుంటున్నారు. నిరుపేదలు మాత్రం రోజు ఏజెన్సీ వద్ద లైన్ లో నిలబడి సిలిండర్ దొరకక నిరాశతో వెనుదిరుగుతున్నారు. ఉన్నత కుటుంబాలకు చెందిన వ్యక్తులకు సిలిండర్లు వారి ఇంటి వద్దకే వెళు_న్నాయి. దీనికి తోడు హోటళ్ల, దాబాల యాజమాన్యం అధిక ధర చెల్లించి బ్లాక్ లో సిలిండర్లు తీసుకెళు_న్నారు. మండలంలోని గ్రామాలలో కొందరు దుకాణాల వద్ద సిలిండలను బ్లాకులో అమ్ముతున్నారు. ఈ పరిస్థితుల మధ్య సామాన్య వినియోదారులకు గృహ అవసరాల కొరకు బుకింగ్ చేసిన వారం రోజులు గడిచిన సిలిండర్ ఇంటికి రాని పరిస్థితులు నెలకొన్నాయి. అత్యవసర పరిస్థితులలో కూడా గ్యాస్ అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళలో హోటళ్లకు, డాబా లకు గుట్టు చాపలు కాకుండా అధిక ధరలకు సిలిండర్లను బ్లాక్ లో అమ్ముతున్నారు. ఈ పరిస్థితుల మధ్య మధ్యతరగతి కుటుంబాలకు సిలిండర్ అందక వారం, పదిహేను రోజులు పాటు సిలిండర్ల కోసం వేచి ఉండవలసి వస్తుంది. ఇప్పటికైనా సివిల్ సప్లై అధికారులు స్పందించి సామాన్య ప్రజలకు గ్యాస్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని వినియోదారులు కోరుతున్నారు.

# టీసీఎస్ నంబర్-2 కల్లు డిపోను పునరుద్ధరించాలి..

## పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎక్సైజ్ అధికారులకు వినతి





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని టీసీఎస్ నంబర్-2 కల్లు డిపోను వెంటనే తెరిపించి, కార్మికుల ఉపాధిని కాపాడాలని కోరుతూ పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు అబ్కారీ శాఖ ఉన్నతాధికారులకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు డిపో అధ్యక్షుడు గొట్టిపాటి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో సభ్యులు రాష్ట్ర పిసిసి అధ్యక్షుడిని, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, జిల్లా అధికారి మల్లారెడ్డి, సీఐ స్వప్నలను కలిసి తమ సమస్యను వివరించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ.. గత రెండున్నర దశాబ్దాలుగా సుమారు 500 గీత కార్మిక కుటుంబాలు ఈ సొసైటీపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. గత కొంతకాలంగా సభ్యుల మధ్య తలెత్తిన అంతర్గత విభేదాల కారణంగా అధికారుల ఆదేశాల మేరకు డిపోను తాత్కాలికంగా మూసివేసినట్లు గుర్తుచేశారు. ప్రస్తుతం ఆ విభేదాలన్నీ పరిష్కారమయ్యాయని, భవిష్యత్తులో అందరం కలిసికట్టుగా సొసైటీని నిర్వహిస్తామని అధికారులకు హామీ ఇచ్చారు. కార్మికుల కుటుంబాల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, డిపో నిర్వహణకు తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని వారు కోరారు. దీనిపై పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించినట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీహరి గౌడ్, దుర్గా గౌడ్, అంజగౌడ్, బసవగౌడ్, సంపత్ కుమార్ గౌడ్, గంగాధర్ గౌడ్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో పూర్ణాహుతితో ముగిసిన హనుమాన్ దీక్ష



**విజేత చేవెళ్ల :** హనుమత్ దీక్షను నియమ నిష్టలతో పూర్తి చేయడం ఆనందంగా ఉంది అని భక్తులు తెలిపారు. హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం చేవెళ్లలోని సాయిబాబా మందిర ప్రాంగణంలో దీక్ష ముగింపు కార్యక్రమాలు నిర్వహించారు. దీక్ష పూర్తిచేసుకున్న వారు సంప్రదాయ ప్రకారం విరమణ క్రతువులు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకుడు అమిత్ శెట్టి చేతుల మీదుగా హోమం నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. వేద మంత్రాల నడుమ జరిగిన ఈ కార్యక్రమం భక్తిమయంగా సాగింది. ఈ సందర్భంగా సమస్త మానవాళికి శాంతి చేకూరాలని, ఆయురారోగ్యాలతో అష్టసౌభాగ్యాలతో ఉండాలని శ్రీరామచంద్రుడు ని, వీర హనుమాన్ ని ప్రార్థించినట్లు తెలిపారు. పూజా కార్యక్రమం అనంతరం మాల విసర్జనకు భక్తులు సిద్ధమయ్యారు. కర్ణాటకలోని కిష్కింద అంజని పర్వతంతో పాటు కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయంకు వెళ్లాలని సంకల్పించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ ఘనపూర్ గ్రామానికి చెందిన వెంకటయ్య ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాలధారులు సురేందర్, శ్రీపాల్ చంద్రశేఖర్ మహేందర్ గొంగుపల్లి శేఖర్, సాయిబాబా ఆలయ చైర్మన్ అర్థ శేఖర్ రెడ్డి, స్థానిక ప్రముఖులు సున్నపు వసంతం, సీనియర్ పాత్రికేయులు కడమంచి ఆనంద్, బేగరి శ్రీనివాస్, ఆలయ నిర్వాహకులు వడ్డే యాదయ్య, గుడిసె శ్రీనివాస్ భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు..

## భక్తులతో కిటకిట లాడిన ఆలయాలు, మహా అన్నదాన కార్యక్రమాలు



**విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని గ్రామాలలో, బిచ్కుంద మున్సిపల్ లోని హనుమాన్ ఆలయాలలో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు హనుమాన్ ఆలయాలకు చేరుకొని, భజన, హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు. నియోజకవర్గంలోని మద్నూర్ సలాబత్పూర్ ఆంజనేయస్వామి, బ్రాహ్మణపల్లి అంజనాధి క్షేత్రం, పత్లాపూర్ గుట్ట హనుమాన్, మల్కాపూర్ హనుమాన్ మందిరాలలో ఉదయం నుండి భక్తులతో కిటకిటలాడాయి. భజన, హోమం, అభిషేకాలు, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులు మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, నాయకులు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# భూపాలపట్నంలో ప్రజా ప్రణాళిక వారోత్సవాలు





**విజేత,, పినపాక :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా భూపాలపట్నం సర్పంచ్ తొలేం స్వప్న ఆధ్వర్యంలో గ్రామ సభ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ గా పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు హాజరయ్యారు. పినపాక మండలం భూపాలపట్నం గ్రామపంచాయతీలో తెలంగాణ ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇల్లు, కళ్యాణ లక్ష్మి, మహిళలకు ఫ్రీ బస్సు పథకం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు 500 రూపాయల బోనస్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. గ్రామ పంచాయతీ పరిధిలోని సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ అభివృద్ధికి పాటుపడతానని సర్పంచ్ తొలేం స్వప్న తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ సురేష్, ఉప సర్పంచ్ నిట్ట శిరీష, వార్డు మెంబర్లు, అంగన్వాడీ, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న ఆశయాలను నెరవేర్చాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ

## సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్





**విజేత ఖమ్మం ప్రతినిధి :-** సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. గురువారం సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద గల ఆయన విగ్రహానికి అదనపు కలెక్టర్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సర్వాయి పాపన్న గౌడ్ సామాజిక న్యాయం, సమానత్వం కోసం చేసిన పోరాటం నేటి తరాలకు మార్గదర్శకమని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘ నాయకులు, తెలంగాణ జిల్లా గౌడ సంఘ అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్, బచ్చు విజయ్ కుమార్, నూతి సత్యనారాయణ గౌడ్ డి.సి.సి. అధ్యక్షులు, పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, అమరగాని వెంకన్న, వడ్డెబోయిన నరసింహ గౌడ్, మార్కం లింగయ్య గౌడ్, ఉడుగు శ్రీనివాస గౌడ్, డాక్టర్ శ్రీనివాస గౌడ్, డాక్టర్ రాజశేఖర్ గౌడ్, కోడి లింగయ్య, పగడాల నాగరాజు, షేక్ షకినా, అంబాల వెంకటేశ్వరరావు, తోడేటి దుర్గాప్రసాద్, పెరుగు వెంకటరమణ యాదవ్, జక్కుల వెంకటరమణ, బెల్లం కొండ శరత్, బండి నాగేశ్వరరావు, పెల్లూరి విజయ్ కుమార్, రమణ కుమార్, రవి కుమార్, కొప్పెల్లి శ్రీనివాస్, సమ్మయ్య, బడపట్ల సుదర్శన్, యాదాల నాగేశ్వరరావు, జ్యోత్స్న నాయక్, బత్తిని రాజు, మురళీ కృష్ణ, గంగరాజు, రామకృష్ణ, మాధవి, సతీష్, ముత్యాల రావు, వీరయ్య, మొగలయ్య, చందర్ రావు, రామకృష్ణ, బిసి కుల సంఘ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ గా దుబ్బాసి సంజీవ్ ఎన్నిక





**విజేత,మాసాయిపేట :** మెదక్ జిల్లా మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ గా దుబాసి సంజీవ్, వైస్ చైర్మన్ గా గరుగుల శ్రీనివాస్ ఎన్నికయ్యారు గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని దళిత ప్రజా సంఘాల నాయకులు సమావేశమయ్యారు, ఈ సందర్భంగా ఏప్రిల్ నెలలో జరుగు బాబు జగ్జీవన్ రావు మహాత్మ జ్యోతిబాపూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా కమిటీని నియమించడం జరిగింది. కమిటీ చైర్మన్ గా సంజీవ్ , వైస్ చైర్మన్ గా గరుగుల శ్రీనివాస్, కమిటీ సభ్యులుగా గౌరవ అధ్యక్షులుగా ఆకుల పెంటయ్య, కార్యదర్శి కడారి నాగరాజ్, ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో గౌరవ సలహాదారులుగా పాతూరి రాజు, కల్లూరి సంజీవ, హుస్సేన్న గారి మురళి, దండోల్ల సామెల్, బొమ్మల మైసయ్య, శ్యామల అశోక్, రామచంద్రశీ, మాసాయిపేట మల్లేశం, గౌతమ్,రవి, నియమించడం జరిగింది. అనంతరం మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ,సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారి విజయలక్ష్మిని కలిసి మహనీయుల జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు ఈ కార్యక్రమంలో పలు దళిత ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ల కొరతా పేరు చెప్పి దోచేస్తున్నారు...

హోమ్ డెలివరీకి అదనపు చార్జీలు చెల్లించాల్సిందే...

నిరుపేదలకే బుకింగ్, లైన్...

ఉన్నత కుటుంబాలకు ఇంటి వద్దకే సిలిండర్..

హోటళ్లకు, డాబాలకు రాత్రి వేళలో గుట్టు చప్పుడు కాకుండా సప్లై



**విజేత బిచ్కుంద :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ సిలిండర్ల కొరత లేదు అని చెబుతున్న దీనికి విరుద్ధంగా బిచ్కుంద మండలంలో గ్యాస్ కొరత రోజు రోజుకి పెరుగుతుంది. దీంతో గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం కొరత పేరిట బయట యదేచ్ఛగా అమ్ముకుంటున్నారు. నిరుపేదలు మాత్రం రోజు ఏజెన్సీ వద్ద లైన్ లో నిలబడి సిలిండర్ దొరకక నిరాశతో వెనుదిరుగుతున్నారు. ఉన్నత కుటుంబాలకు చెందిన వ్యక్తులకు సిలిండర్లు వారి ఇంటి వద్దకే వెళ్తున్నాయి. దీనికి తోడు హోటళ్ల, దాబాల యాజమాన్యం అధిక ధర చెల్లించి బ్లాక్ లో సిలిండర్లు తీసుకెళ్తున్నారు. మండలంలోని గ్రామాలలో కొందరు దుకాణాల వద్ద సిలిండలను బ్లాకులో అమ్ముతున్నారు. ఈ పరిస్థితుల మధ్య సామాన్య వినియోదారులకు గృహ అవసరాల కొరకు బుకింగ్ చేసిన వారం రోజులు గడిచిన సిలిండర్ ఇంటికి రాని పరిస్థితులు నెలకొన్నాయి. అత్యవసర పరిస్థితులలో కూడా గ్యాస్ అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళలో హోటళ్లకు, డాబా లకు గుట్టు చాపలు కాకుండా అధిక ధరలకు సిలిండర్లను బ్లాక్ లో అమ్ముతున్నారు. ఈ పరిస్థితుల మధ్య మధ్యతరగతి కుటుంబాలకు సిలిండర్ అందక వారం, పదిహేను రోజులు పాటు సిలిండర్ల కోసం వేచి ఉండవలసి వస్తుంది. ఇప్పటికైనా సివిల్ సప్లై అధికారులు స్పందించి సామాన్య ప్రజలకు గ్యాస్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని వినియోదారులు కోరుతున్నారు.

## వరదవెల్లి గ్రామంలో దత్త పౌర్ణమి వేడుకలు




**విజేత,కరీంనగర్ :** వరదవెల్లి గ్రామంలో దత్తాత్రేయ పౌర్ణమి సందర్భంగా ఘనంగా దత్తాత్రేయ స్వామికి పూజలు జరిగాయి అనగాన వ్రతాలు సత్యనారాయణ వ్రతాలు జరిగాయి ఆలయ అర్చకులు శ్రీనివాస శర్మ గారు పూజారిగా ఘనంగా వేడుకలు జరిపించారు భక్తులు దర్శనం చేసుకున్నారు ఈ దత్తక్షేత్రం స్వయంభు క్షేత్రము మహిమగల శక్తి గల దత్తాత్రేయ దేవుడు భక్తులు ఏదేని కోరుకున్నచో తీరుస్తాడని నానుడి ఈ క్షేత్రం గత 400 సంవత్సరాల నుండి ఉన్నదని పూర్వీకులు చెబుతున్నారు ప్రతి సంవత్సరం దత్త జయంతి రోజు మూడు రోజులు అనగాన వ్రతాలు సత్యనారాయణ వ్రతాలు జరుపబడును మరియు సంవత్సరంలో దత్త పౌర్ణమి రోజు అనగాన వ్రతం సత్యనారాయణ వ్రతాలు జరుగును భక్తుల కోరికలు తీర్చే దత్తాత్రేయ క్షేత్రం వరదవెల్లి గ్రామంలో స్వయంభు వెలిశాడు.

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక గ్రామసభ

ప్రభుత్వ పథకాలు ప్రజలకు చరివేస్తాం

సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ గుప్తా




**విజేత. రామాయంపేట :** మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో గురువారం ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ గుప్తా అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఈ సమావేశంలో చర్చించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నిరుపేదల సంక్షేమం, అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వివిధ సమస్యలపై ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు. త్వరలోనే వారి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ ధనలక్ష్మి, ఉప సర్పంచ్ బాబు నాయక్, వార్డ్ మెంబర్లు, వివిధ శాఖల గ్రామస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి



**విజేత మరిపెడ :** ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేసేటప్పుడు ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించాలని మరిపెడ ఎస్సై వీరభద్రరావు అన్నారు. గురువారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మరిపెడ మండలం ఉల్లేపల్లి గ్రామంలో ఎస్సై వీరభద్రరావు వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాపాయం నుండి బయటపడేందుకు హెల్మెట్ ఏ విధంగా ఉపయోగపడుతుందో వాహనదారులకు వివరించారు. ఆయన వెంట స్థానిక పోలీస్‌సిబ్బంది ఉన్నారు.

## బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు




**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడని అతని సేవలను కొనియాడారు.

**సర్వాయి పాపన్న గౌడ్**

ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన సమావేశంలో గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కుల, మత, జాతి విభేదాలు లేకుండా సమసమాజ నిర్మాణ స్థాపన కోసం పోరాటం చేసిన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. సర్వాయి పాపన్న 17వ శతాబ్దంలో బహుజన రాజుగా చరిత్రలో నిలిచారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బీసీ సంక్షేమ ఇందిర, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జన్మోత్సవ వేడుకలు..




**విజేత మామడ:** మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండలకేంద్రంలోని దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పొన్కల్ ఆంజనేయ స్వామి దేవాలయం, చుట్టుప్రక్కల దేవాలయాలలో జరిగిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఏర్గట్ల మండలం గుమ్మిర్యాల గ్రామంలో పాటి హనుమాన్ ఆలయం వద్ద విశేష పూజలు నిర్వహించి మహా అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

## గ్రామసభల ద్వారానే సమస్యల పరిష్కారం: ఎంపీడీఓ వెంకటేశ్వరరావు





**విజేత,,పినపాక :** గ్రామాల సమస్యల పరిష్కారమే గ్రామసభల నిర్వహణ ముఖ్య ఉద్దేశమని ఎంపీడీఓ వెంకటేశ్వరరావు తెలిపారు. పినపాక మండలంలోని 23 గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించగా, పొట్లపల్లి, భూపాలపట్నం, జానంపేట తదితర గ్రామాల్లో జరిగిన సభలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు వంటి పథకాల ద్వారా వేలాది మంది లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. జిల్లాలో దాదాపు 60 వేల రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామసభల ద్వారా గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించవచ్చని, ప్రతి రెండు నెలలకు ఒకసారి తప్పనిసరిగా గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ గోపాలకృష్ణ, ఈసీ వీరభద్ర స్వామి, ఏఈ వెంకటేశ్వర్లు, సీఐ వెంకటేశ్వర్లు , ఎస్ఐ సురేష్ ,వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ బలోపేతం కోసం తుది శ్వాస వరకు శ్రమించిన గాదె బాల్ రెడ్డి

గాదె బాల్ రెడ్డి మరణం

సీపీఐకి,వారి కుటుంబానికి తీరని లోటు.

ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించిన సీపీఐ

నేతలు చాడ వెంకటరెడ్డి,పంజాల శ్రీనివాస్.




**విజేత : చిగురుమామిడి :** తాను నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు కృషి చేస్తూ,మండలంలో పార్టీ బలోపేతం కోసం తుది శ్వాస విడిచే వరకు కమ్యూనిస్టు పార్టీలో కొనసాగిన గాదె బాల్ రెడ్డి మరణం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐకి, వారి కుటుంబానికి తీరని లోటని సిపిఐ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు.బుధవారం సాయంత్రం తుది శ్వాస విడిచిన బాల్ రెడ్డి మృతదేహంపై చాడ వెంకటరెడ్డి తో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, మాజీ జడ్పీటీసీ అందె స్వామి సిపిఐ జెండా కప్పి,పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇందుర్తి ప్రాంతంలో సిపిఐ బలోపేతం కోసం నాడు గునుకుల జనార్దన్ రెడ్డి,ముస్కు రాజిరెడ్డి,కూన ముత్యాలు,గునుకుల రాంరెడ్డి లతో కలిసి పనిచేశారని,1980 ప్రాంతంలో సిపిఐ నాయకులపై అనేక దాడులు,హత్యలు జరిగాయని అయినప్పటికీ మొక్కవోని ధైర్యంతో పార్టీని నమ్ముకొని కార్యకర్తలకు అండగా నిలిచినారని, అప్పటినుండి పార్టీ బలోపేతం కోసం పార్టీ నాయకులను ప్రజాప్రతినిధులుగా గెలిపించడం కోసం నిరంతరం కష్టపడుతూ పనిచేశాడని,ఇందుర్తి పాల డైరీ మొట్టమొదటి చైర్మెన్ గా పనిచేశారని,కొంత కాలం విఆర్ఓ గా పనిచేశారని అటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఇటు గ్రామాల అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశాడని వెంకటరెడ్డి పేర్కొన్నారు.సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు కృషి చేశారని, ప్రధానంగా ఇందుర్తి ప్రాంతంలో ఎన్ని ఆటంకాలు ఎదురైనా నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజల కోసం చేశాడని, అనేక పోరాటాలలో కీలక భూమిక పోషించిన వ్యక్తి అని, విలువలతో కూడిన జీవితాన్ని గడిపారని అలాంటి గొప్ప వ్యక్తి బాల్ రెడ్డి మృతి అత్యంత బాధాకరమని ,పార్టీకి,వారి కుటుంబానికి తీరని లోటని బాల్ రెడ్డి మరణం పట్ల సిపిఐ జిల్లా సమితి పక్షాన సంతాపాన్ని ప్రకటిస్తు వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతున్నట్లు శ్రీనివాస్ తెలిపారు.బాల్ రెడ్డి కి నివాళ్ళర్పించి, అంత్యక్రియల్లో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు గూడెం లక్ష్మీ,కసిరెడ్డి సురేందర్ రెడ్డి,న్యాలపట్ల రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు చాడ శ్రీధర్ రెడ్డి అందె చిన్న స్వామి, కాంతాల శ్రీనివాస్ రెడ్డి,బూడిద సదాశివ,సీపీఐ శాఖ కార్యదర్శి ఎం.డి.ఉస్మాన్ పాషా,వార్డు సభ్యులు అందె తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్ జెజ్జరి మానస రామకృష్ణ అధ్యక్షతన గ్రామసభ ...

99 రోజుల ప్రజా పాలన ప్రగతి - ప్రణాళిక కార్యక్రమం ..

ఉప్పెడు వీరాపురం గ్రామసభలో అభివృద్ధిపై సర్పంచ్ హామీ



**విజేత వెంకటాపురం. (నూగురు ) :** వెంకటాపురం మండల పరిధిలోని ఉప్పెడు వీరాపురం గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో అభివృద్ధి ప్రధాన అజెండాగా చర్చలు కొనసాగాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జెజ్జరి మానస రామకృష్ణ మాట్లాడుతూ, గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని ప్రజల సమక్షంలో హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, వాటికి తగిన విధంగా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ స్పష్టం చేశారు. సర్పంచ్ జేజరి మానస రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి ఆరు గారెంటీ పథకాలని ప్రజలకు అందే విధంగా కృషి చేస్తామని ఇప్పటివరకు జరుగుతున్నటువంటి ఆరు గ్యారెంటీలు ప్రజలకు గృహ జ్యోతి , ఇందిరమ్మ ఇల్లు , గ్యాస్ సిలిండర్ , మహిళలకు ఆర్టీసీ సంక్షేమ రైతులకు రుణమాఫీ , రైతు భరోసా ఇలాంటి పథకాల ద్వారా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కలిసి పనిచేస్తే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వ పథకాలను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ఎంపీడీవో జమీలాల్ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల అమలు పై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావు సమావేశ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. గ్రామసభలో ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ గ్రామసభ గ్రామ అభివృద్ధికి ఒక ముఖ్యమైన వేదికగా నిలిచింది. ఈ గ్రామ సభ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండెల ప్రశాంత్ కాంగ్రెస్ నాయకులు ఆశ వర్కర్లు , అంగన్వాడీ టీచర్లు , విద్యుత్ శాఖ అలాగే పోలీస్ శాఖ వారు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

## మతిభ్రమించి మాట్లాడుతున్నాడా

కడు పేదలు లేని తెలంగాణను తీర్చిదిద్దడం మీకు సాధ్యమేనా.

ఆరు గ్యారంటీలను అమలు చేసి మాట్లాడితే మంచిది.

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య




**విజేత,, పినపాక :** కేరళ ఎన్నికల పర్యటనలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని, విజయన్ పై రేవంత్ రెడ్డి విమర్శలను ఖండిస్తున్నామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య తెలిపారు గురువారం స్థానిక శ్రామిక భవనంలో జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కేరళం సీఎం విజయన్ కు ఓటేస్తే మోడీకి ఓట్లేసినట్టేనని, అది మోడీ బ్రదర్స్ అని తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒకనాడు తెలంగాణకు ప్రధాని మోడీ వస్తే పెద్దన్న అని పొగిడి, ఇప్పుడు విజయన్ ను, మోడీ బ్రదర్స్ అని మతిభ్రమించి అపరిచితుడు లా ముఖ్యమంత్రి కేరళం ప్రచారంలో మాట్లాడుతున్నారని మండిపడ్డారు తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు తప్ప ఆరు గ్యారంటీల అమలు లో విఫలమయ్యారన్నారు తెలంగాణలో వైద్యాన్ని వ్యాపారమయం చేశారని విమర్శించారు పేదల ప్రాణాలు గాల్లో పోతున్న పట్టించుకున్న వారే లేరన్నారు ఇచ్చిన హామీల మేరకు రెండు లక్షల ఉద్యోగాల భర్తీ చేయలేదన్నారు మహిళలకు 2500 ఇవ్వలేదన్నారు వ్యవసాయ కూలీలకు 12 వేలు, కౌలు రైతులకు 15000 ఇవ్వలేదన్నారు పేదలకు ఇందిరమ్మ ఇల్లు కట్టి ఇవ్వలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కేరళలో అబద్ధ ప్రచారాలను వెంటనే ఆపేయాలి అని డిమాండ్ చేశారు ఎన్నికలలో ఇచ్చిన హామీలనే అమలు చేయలేని తెలంగాణ ముఖ్యమంత్రి కేరళ ముఖ్యమంత్రి గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు మతసామరస్యాన్ని కాపాడడంలో, సామాజిక న్యాయం పాటించడంలో, సంక్షేమ పథకాలు అమలులో, దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా కొట్లాటలో, విద్యా వైద్యం అందుబాటులో ఉంచడంలో దేశంలో కేరళ మొదటి వరస లో ఉందని అన్నారు ఆ రాష్ట్ర ప్రజలు మళ్ళీ ఎల్డిఎఫ్ కే పట్టం కడతారని ఆశ భావం చేశారు ఈ సమావేశంలో మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు.కార్యదర్శి వర్గ సభ్యులు పిట్టల నాగమణి, సత్యనారాయణ, ఆర్ శ్రీను, గుండి బీమా తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శివంపేటలో కోదండ రామస్వామి రథోత్సవ వేడుక!!





**విజేత,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని ప్రసిద్ధి పురాతన దేవాలయమైన శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో మార్చ్ 27వ తేదీన కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం వారం రోజులపాటు వివిధ అవతార రూపంలో భక్తిశ్రద్ధలతో పల్లకి సేవలు జరిగాయి. అందులో భాగంగా చివరి రోజు అయిన గురువారం రోజున ఘనంగా కోదండ రామస్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా వేద పండితులైన శాస్త్రుల వామన శర్మ, శాస్త్రుల రాఘవేంద్ర శర్మ మరియు శ్రీ కోదండరామ స్వామి పురోహితులు చందు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపించి రథోత్సవ కార్యక్రమం ప్రారంభించారు. రథోత్సవం ప్రధాన వీధుల గుండా కొనసాగింది. మహిళా మణులు కోదండరామ స్వామికి మంగళ హారతులతో స్వాగతం పలికారు. కోదండ రామస్వామి భక్తులు రథోత్సవం ముందర కోదండ రామస్వామి గోవిందా గోవిందా అంటూ భక్తులు నినాదాలతో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్, ఉప సర్పంచ్ ఇసు గారి మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ బాసంపల్లి రామా గౌడ్, గ్రామ తెరాస అధ్యక్షులు ముద్దాగళ్ల లక్ష్మీనరసయ్య, మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు, కోదండ రామస్వామి భక్తులు గ్రామ ప్రజలు తదితరులు రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి

ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

సమితిసింగారం

గ్రామ సభలో సిపిఎం ఆధ్వర్యంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి దరఖాస్తు ఇవ్వడం జరిగింది



**విజేత,, పినపాక :** సిపిఎం మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మేజర్ గ్రామపంచాయతీ సంతసింగారం గ్రామ సభలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి 14 గ్రామపంచాయతీలు. 23 వార్డులలో ఉన్నటువంటి పేదలకు అరులైన వారికి ఇంటి స్థలాలు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని దరఖాస్తు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాల. ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని హామీ ఇచ్చారు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సత్ర పల్లి సాంబశివరావు. పార్టీ సీనియర్ నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు మాట్లాడుతూ మణుగూరు మండలంలో ఉన్నటువంటి పేదలు కూలి చేసుకొని బతుకుతున్నారని మరి కొంతమంది ప్రైవేటు కంపెనీలలో కార్మికులుగా పనిచేస్తూ తక్కువ జీతాలతో కుటుంబానికి పోషిస్తూ. అద్దె భవనాలు నివసిస్తున్నారని. ఎటువంటి స్తోమతి లేక రేకుల కింద గుడిసెలలో జీవిస్తున్నారని అటువంటి పేదలకు ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ఎమ్మెల్యేలు ఉచిత హామీలు ఇస్తున్నారు తప్ప పూర్తిస్థాయిలో అమలు చేయడం లోపం జరుగుతుందని అందుకు నిదర్శనంగా మణుగూరు మండలంలో సుమారు 500 కుటుంబాలు అద్దె భవనాలలో కొనసాగిస్తున్నారని మరి కొంతమంది స్థలాలు ఉండి ఇల్లు లేక అవస్థలు ఎదుర్కొంటున్నారని అటువంటి వారికి ఇందిరమ్మ ఇల్లు ఇంటి స్థలాలు మంజూరు చేసి వారి జీవితాలకు మెరుగైన రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గుడిశాల రాములు. ఎస్ వెంకట్రావు. సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యురాలు పిట్టల నాగమణి. దామల్ల లెనిన్ బాబు. పార్టీ మండల కమిటీ సభ్యులు. గుడ్డి భీమయ్య ఆర్ శ్రీను. పల్లె చంద్రయ్య. శ్రీను. సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు

# ఇంధన ధరల భారంతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కేంద్రాన్ని ప్రశ్నించినఎంపీ కడియం కావ్య

**విజేత హన్మకొండ జిల్లా బ్యూరో** : పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తూ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని లోక్‌సభలో ప్రశ్నించారు. మార్కెట్ ఆధారిత ధరల విధానంతో రైతులపై అదనపు భారం పడుతోందని, సాగు ఖర్చులు పెరిగి రైతుల ఆదాయాలు దెబ్బతింటున్నాయన్నారు. వ్యవసాయ రంగానికి ప్రత్యక్ష ఉపశమనం కల్పించే విధంగా ప్రత్యేక ధరలు లేదా సబ్సిడీలు ఇవ్వాలని డిమాండ్ చేసిన వరంగల్ వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, కేంద్రం తీసుకుంటున్న చర్యలు రైతులకు సరిపోవడం లేదని అభిప్రాయపడ్డారు. పంటల రవాణా ఖర్చులు, ఎరువులు, యంత్రాల వినియోగం ఇంధనంపై ఆధారపడి ఉన్న నేపథ్యంలో ధరల పెరుగుదల రైతులను ఆర్థికంగా కుంగదీస్తోందని అన్నారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి మాట్లాడుతూ



ఇంధన ధరలు ప్రభుత్వ రంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు నిర్ణయిస్తాయని, అవసరమైతే కేంద్రం పన్ను తగ్గింపుల ద్వారా జోక్యం చేసుకుంటుందని తెలిపారు. గతంలో ఎక్సైజ్ సుంకాలను తగ్గించడం, ఇటీవల అంతర్జాతీయ క్రూడ్ ఆయిల్ ధరల పెరుగుదల నేపథ్యంలో రూ.10 చొప్పున సుంకం తగ్గించడం వంటి చర్యలు తీసుకున్నామని చెప్పారు. అయితే, ఈ చర్యలు సాధారణ వినియోగదారులకు మాత్రమే పరిమితమై రైతులకు ప్రత్యేక ఉపశమనం కల్పించలేదన్నారు. వరంగల్ జిల్లాలో ఇంధన ధరలు స్వల్పంగా తగ్గినప్పటికీ, రైతులపై వాస్తవ భారంలో పెద్ద మార్పు లేదని తెలిపారు. ఇప్పటికైనా రైతులకు ప్రత్యేక రాయితీలు ఇవ్వాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్రాన్ని కోరారు. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

# ఇంటింటికి సిపిఐ పోరాటాలపాటికి చేయూతనివ్వండి

సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

ఇంటింటికి సిపిఐ మాస్ క్యాంపెనింగ్ సిపిఐ

రాష్ట్ర సమితి సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి కే రామస్వామి

**విజేత చేవెళ్ల :** భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి పదవ తేదీ వరకు ఇంటింటికి సిపిఐ పోరాటాల పార్టీకి చేయూతనివ్వండి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఇంటింటికి సిపిఐ లో భాగంగా మాస్ క్యాంపెనింగ్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి కే రామస్వామి అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై ఇంటింటికి సిపిఐ విరాళాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది చేవెళ్ల పట్టణ కేంద్రంలో వ్యాపార సంస్థలు స్థానిక ప్రజలను కలిసి భారత కమ్యూనిస్టు పార్టీ గొప్ప చరిత్రను చాటి చెబుతూ విరాళాల సేకరణ చేపట్టినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకుని దేశాన్ని మతోన్మాద కార్పొరేట్ కబంధ హస్తాల నుండి విముక్తి చేసి సమసమాజ స్థాపనకై రాజీలేని పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ వార్త కమ్యూనిస్టు పార్టీ అని కార్మిక రైతు మహిళా విద్యార్థి యువజన పేదరా ప్రజాసంఘాలు నిర్మించి మిట్టిచాకి విముక్తి కార్మికులను కర్షకులను దోపిడీ నుండి విముక్తి చేయడానికి అనేక రకాల పోరాటాలు చేస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని కొనియాడారు ఈ శతాబ్ద కాలంలో ఎన్నో



పోరాటాలు ఎన్నో త్యాగాలు ఎంతోమంది అమరుల రక్తతర్పణంతో ఎన్నో విజయాలు సాధించి భారత రాజకీయ చరిత్రలో సిపిఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకుంది అని తెలియజేశారు నిరంకుశ నిజామును గజ్జగించడానికి సాగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగు వేల మంది ప్రాణ త్యాలతో 3000 గ్రామాలను విముక్తి చేసిన చరిత్ర భూమిలేని నిరుపేదలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనమైన చరిత్ర ఒక్క భారత కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందని ఆ పోరాట స్ఫూర్తితో భవిష్యత్తు పోరాటాలకు పేద ప్రజలకు కార్మికుల కోసం కర్షకులకు రైతుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తుందని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ రైతుల హక్కులను కాలరాసే విధంగా మూడు రైతు చట్టాలను తీసుకువచ్చింది అదేవిధంగా కార్మిక హక్కులను హరించే నాలుగు కార్మిక లేబర్ కోడ్లను విద్యా ప్రవేటికరణ ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడం ఉపాధి చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడం గత ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరచడం చేస్తూ ఆదాని అంబానీ లాంటి కార్పొరేట్ పెట్టుబడుదారులకు దోచిపెడుతున్నారని ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తూ కాంట్రాక్టు విధానాన్ని అమలు చేస్తున్నారని ఈ సమస్యల పైన కూడా సిపిఐ పార్టీ పోరాటాలు కొనసాగిస్తుందని అదేవిధంగా రంగారెడ్డి జిల్లాలో చేవెళ్లలోని 75వ సర్వే నెంబర్లు గత మూడు సంవత్సరాలుగా ఇండ్లు లేని నిరుపేదల కోసం ఇండ్ల పట్టాల కోసం పోరాటం చేస్తున్న పార్టీ సిపిఐ అని తెలిపారు దేశంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో కమ్యూనిస్టులు మరింత బలపడాలని వామపక్ష ప్రజాతంత్ర పురోగామి శక్తులు కోరుకుంటున్నాయని ఈ నిమిత్తంలో తెలంగాణలో ఇంటింటికి సిపిఐ లో భాగంగా పార్టీ కార్యకర్తలు మీ సహాయం కోరుతూ మీ వద్దకు వస్తున్నారని కావున పార్టీ శ్రేయోభిలాషులు వ్యాపారులు కార్మికులు ఉద్యోగస్తులు రైతులు అన్ని వర్గాల ప్రజలు వంతుగా భారత కమ్యూనిస్టు పార్టీకి విరాళాలు అందించి పోరాటాలపాటికి చేయూతని ఇవ్వాల్సిందిగా తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐకెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభు లింగం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బుల్ బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల షాబాద్ మండల పార్టీ కార్యదర్శి పాలమాకుల శ్రీశైలం మాజీ కార్యదర్శి నక్క జంగయ్య ఆనంద్ నర్సింలు బాబురావు పెంటయ్య యాదయ్య లలిత వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు

# కేరళ సీఎం విజయన్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

కేరళలో విద్యారంగానికి బడ్జెట్లో 24% నిధులు కేటాయింపు,

తెలంగాణలో కేవలం 8 శాతం మాత్రమే బడ్జెట్లో

విద్యారంగానికి కేటాయింపు

సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్

**విజేత చేవెళ్ల** : కేరళలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేరళ ముఖ్యమంత్రి పై చేసిన అనుచిత వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నాం నరేంద్ర మోడీ విజయన్ ఒకటే అని చెప్పడం ఆయన రాజకీయ తెలివితేటలు అజ్ఞానానికి నిదర్శనం అని సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు కేరళ రాష్ట్రంలో విద్యారంగానికి బడ్జెట్లో 24% నిధులు కేటాయిస్తున్నారని తెలంగాణలో మొన్న బడ్జెట్ సమావేశాలలో కేవలం 8 శాతం నిధులు మాత్రమే కేటాయిస్తున్నారని అన్నారు కేరళలో పేదలందరికీ నాణ్యమైన ప్రభుత్వ వైద్యం అందుతుందని కానీ తెలంగాణలో ప్రభుత్వ వైద్య రంగాన్ని తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ప్రైవేట్ హాస్పిటల్స్ దోపిడిని అరికట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని, ఆరు గ్యారెంటీలలో కేవలం ఉచిత బస్సు తప్ప మిగిలిన ఏ హామీని అమలు చేయడం లేదని అన్నారు మహిళలకు నెలకు 2500, కౌలు రైతులకు సంవత్సరానికి 12000, రైతు భరోసా నిధుల పెంపు తదితర ఎన్నికల హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. కేరళలో కడుపేదలు లేని రాష్ట్రంగా నీతి అయోగ్ ధ్రువీకరించిందని తెలంగాణలో కడుపేదలు లేని తెలంగాణను తీర్చిదిద్దడం మీకు సాధ్యమవుతుందా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు సిపిఎం పార్టీ దేశవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ బిజెపి పై అలుపెరుగని పోరాటం చేస్తుందని అన్నారు వెంటనే తెలంగాణ ముఖ్యమంత్రి కేరళ ముఖ్యమంత్రి కి క్షమాపణ



చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు ముంజగల ప్రభుదాస్ ఏనుగు మల్లారెడ్డి ఎర్రవల్లి శ్రీనివాస్ సిపిఎం పార్టీ నాయకులు సాయిబాబా నరసింహ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# నాణ్యమైన సన్న బియ్యంతో పేద కుటుంబాలకు ఆరోగ్యం

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి

**విజేత చొప్పదండి :** రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సన్నబియాన్ని పంపిణీ చేసే కార్య క్రమాన్ని చేపట్టి ఏప్రిల్ కు సంవత్సరం పూర్తి కావడం తో వారిలో సంతోషం తాండవిస్తుందని చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం సన్నబియాన్ని పంపిణీ చేస్తూ సంవత్సరం పూర్తయినా సందర్భంగా ఆయన మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరుగ్యారంటీలను నెరవేర్చడంతో పాటు గ్యారంటీలలో లేని పథకాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఎన్నికల సమయంలో సన్నబియాన్ని పంపిణీ చేస్తామని చెప్పకుండానే దీనిని ప్రస్తుతం అమలు చేయడం వల్ల అందరూ మనసుల్లో ఆనందం నిండుకుంటుందని అన్నారు గతంలో పౌరసరఫరాల శాఖ నుండి నిరుపేదలకు ఇచ్చిన బియ్యము దొడ్డుగా ఉండడము పురుగులు ఉండడం తో ఆ బియ్యాన్ని నిరుపేదలు తినలేక ఇబ్బందులు పడ్డారని



అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం అన్ని గురుకుల పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో అంగన్వాడి సెంటర్లలో అందజేస్తున్న సన్నబియ్యాన్ని ప్రజలకు అందివాలనే సంకల్పంతోనే సన్నబియాల్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరికీ అందిస్తుందని అన్నారు. ఈ బియ్యం ఫోర్టీ ఫైడ్ రైస్ కావడం వల్ల తీసుకున్న పేదలకు సాధారణ బియ్యం కంటే ఎక్కువ పోషకాలు అందుతాయని, ఈ బియ్యం వల్ల మహిళల్లో రక్త హీనతను తగ్గించి రోగ నిరోధక శక్తిని పెంచుతాయని పేర్కొన్నారు కుటుంబం లో ప్రతి ఒక్కరూ కడుపునిండా భోజనం చేస్తున్నారని , ప్రతి కుటుంబం కు వేల రూపాయలు అదా అవుతున్నావని అన్నారు. పోషకాలతో కూడిన సన్న బియ్యం పంపిణీ సంవత్సరం పూర్తయిన సందర్భంగా శాసనసభలో ఎమ్మెల్యేలు అందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యంతో కూడిన భోజనం తినిపించారని గుర్తు చేశారు,ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రజలందరూ తరపున చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కృతజ్ఞతలు తెలియజేశారు.

# "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" వార్డు సభల నిర్వహణ

**విజేత చొప్పదండి :** చొప్పదండి పట్టణంలో గురువారము ఉదయం 10 గంటలకు "ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పట్టణ పరిధిలోని 1వ వార్డు నుండి 14వార్డుల యందు మున్సిపల్ కమిషనర్ మనోమర్ అధ్వర్యములో చైర్ పర్సన్ సరిత శ్రీనివాస్ వడ్లూరి స్థానిక వార్డు కౌన్సిలర్ ల అధ్యక్షతన వార్డు సభలు నిర్వహించారు. వార్డు సభలయందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా అమలుచేయుచున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500/-కే సబీడీ గ్యాస్ సిలిండర్, సన్నరకం వరికి బోనస్, చేయూత ఫించన్లు, కళ్యాణలక్ష్మి/ షాదీముభారక్, ఇందిరా మహిళా శక్తి-స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజి, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డుల జారీ, కొత్త పథకాలు అనగా అల్పాహార పథకం (ప్రీ-ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు), ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం (రాష్ట్రంలోని కుటుంబాలన్నింటికీ జీవిత భీమా) మధ్యాహ్న భోజన పథకం ఇంటర్మీడియట్ విద్య వరకు పొడిగింపు, ఇంటర్మీడియట్ చదివే దివ్యాంగులైన విద్యార్థులకు మోటరైజ్డ్ వాహనాలు, వంటల వైవిధ్యీకరణ, ప్రకృతి సేంద్రీయ వ్యవసాయం తదితర పథకములపై వార్డు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో వైస్ చైర్పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, కౌన్సిల్ సభ్యులు 2వ వార్డు కౌన్సిలర్ కొట్టె సునీత, 3వ వార్డు కౌన్సిలర్ చిల్ల అర్చన, 4వ వార్డు కౌన్సిలర్ కనమల్ల రాజశేఖర్, 5వ వార్డు కౌన్సిలర్ వడ్లూరి అనూష, 6వ వార్డు కౌన్సిలర్ ఒలుగుత్తుల సురేష్, 7వ వార్డు కౌన్సిలర్ కొత్త సుమలత, 8వ వార్డు కౌన్సిలర్



రాజన్నల రాజు, 9వ వార్డు కౌన్సిలర్ గుర్రం రాజేందర్రెడ్డి, 11వ వార్డు కౌన్సిలర్ పిట్టల వెంకటేష్, 12వ వార్డు కౌన్సిలర్ ముద్దం రాజేశ్వరి, 13వ వార్డు కౌన్సిలర్ జిట్ట మంగ, వార్డు అధికారులు, మెప్మా టియంసి యం. అనిత, జూనియర్ సహాయకులు, ఆర్పిలు, స్థానిక ప్రజాప్రతినిధులు వడ్లూరి శ్రీనివాస్, కొట్టె అశోక్, వడ్లూరి శ్యాంకుమార్, కొత్త గంగారెడ్డి, గుర్రం నీరజ, ముద్దం తిరుపతి, జిట్ట కుమార్, పెరుమాండ్ల గంగయ్య, వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కళాకారుని అంతిమయాత్రలో పాల్గొని శవ పేటికను మోసిన ప్రభుత్వ విప్



**విజేత : తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర గాయకుడు కళాకారుడు ఎండి జహంగీర్ గురువారం మరణించడంతో ఆయన అంతిమ యాత్రలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని శవపేటికను(జానాజా డోలి) నీ మోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్ళతో ప్రజల గుండెల్లో చైతన్యం నింపిన గొప్ప యోధుడు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము నుండి అలాగే తన వంతు జహంగీర్ కుటుంబానికి సహాయ సహకారాలను అందజేస్తామన్నారు. ఉద్యమ సమయంలో ప్రస్తుత సమయంలో గజ్జల శబ్దంతో గలమెత్తిన విప్లవ స్వరానికి జోహార్లు తెలిపారు. బలుగు బలహీన వర్గాల కన్నీళ్లను గీతలుగా మలిచిన మహానుభావునికి నివాళులర్పిస్తున్నట్టు తెలిపారు. తన గాత్రంతో ప్రజల సమస్యలను ప్రపంచానికి వినిపించిన మహోన్నత వ్యక్తిత్వానికి జోహార్లని కళాకారుడిగా మాత్రమే కాదు సమాజ మార్గదర్శిగా నిలిచిన మహానుభావుడని ఆయన స్వరం ఆగిపోయిన ఆయన ఆలోచనలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు

# భక్తి భావంతోనే ఆత్మసంతృప్తి.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**విజేత షాద్నగర్ :** హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఢ మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ నందిగామ మండల పరిధిలోని అప్పరెడ్డి గూడ గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ , మాజీ ఎంపీపీ శివంకర్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగా నరసింహ యాదవ్ , మాజీ ఎంపీటీసీలు కుమారస్వామి గౌడ్ , చంద్రప్పల్ రెడ్డి , గ్రామ సర్పంచ్ మల్లేష్ , మాణిక్యం , ఉపసర్పంచ్ లు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# పాములపర్తిలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై గ్రామ సభ




**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల వ్యాప్తంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై గ్రామ సభలు నిర్వహించడం జరిగింది.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో ప్రభుత్వ ఉన్నత అధికారుల సమక్షంలో గ్రామ సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్ గ్రామసభ నిర్వహించారు.ఈ గ్రామ సభలో ఉప సర్పంచ్ జట్టు సుధాకర్ వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ సభలో వాటర్,విద్యుత్ వీధి దీపాలు,డ్రైనేజీ,సమస్యలు సీసీ రోడ్లు వంటి వివిధ సమస్యల గురించి చర్చిచారు.త్వరలో సమస్యలను కలెక్టర్,మంత్రి నిధుల ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్ మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్య ఉన్న గ్రామంలోని సమస్యలను దశల వారీగా తీరుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం అధికారి యాదగిరి,ఐకెపి సిసి పద్మలత,గ్రామ కార్యదర్శి ప్రవీణ్,ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నర్సింలు,వార్డు సభ్యులు చిన్న బోయిన మల్లేశం,మ్యాకాల శ్రీనివాస్,దండు కరుణాకర్,డేగల ప్రభాకర్,నిరుడి రాజు,చెక్కల వరలక్ష్మి స్వామి,తాడూరి నవనీతలక్ష్మణ్,కొండనోళ్ళ లక్ష్మి,ఊళ్లే లావణ్య,కొండనోళ్ళ లక్ష్మి వారితో పాటు అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్లు,వివో ఏలు గ్రామస్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మర్లపాడు గ్రామంలో విచ్చలవిడిగా మట్టి తవ్వకాలు..

అధికారుల అండతో రెచ్చిపోతోన్న మట్టిమాఫియా అంటూ ఆరోపిస్తూ..

ఉన్నతాధికారులకు పిర్యాదు చేసిన - ఆధార్ పార్టీ నేత కంటే కేశవ గౌడ్





**విజేత, సత్తుపల్లి :** ఖమ్మం జిల్లా వేంసూరు మండలం మర్లపాడు గ్రామంలో అనుమతి లేకుండా విచ్చలవిడిగా మట్టి తవ్వకాలు కొనసాగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అక్రమ తవ్వకాల వెనుక రియల్ ఎస్టేట్ వ్యాపారులకు రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ శాఖల అధికారుల అండదండలు ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధార్ పార్టీ అధ్యక్షుడు కేశవ గౌడ్ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వెంటనే స్పందించి అక్రమ మట్టి తవ్వకాలను నిలిపివేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక వనరులు, వ్యవసాయ భూములకు నష్టం కలిగిస్తున్న ఈ తవ్వకాలపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# విజయవంతంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వార్డు సభ

## 15 వార్డు ప్రజల్లో అనూహ్య స్పందన



**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 15వ వార్డులో వార్డు సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 15వ వార్డు కౌన్సిలర్ దూదిపాల రాంబాబు హాజరై ప్రజలతో నేరుగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వార్డులోని ప్రజలు తమ సమస్యలను నేరుగా సభలో అధికారులకు తెలియజేయాలని సూచించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లు, వృద్ధాప్య, వితంతు, వికలాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు, జీరో కరెంట్ బిల్లులు, రోడ్లు మరియు సైడ్ కాలువలు, రూ.500 గ్యాస్ బండ పథకం, రేషన్ కార్డులు వంటి సమస్యలు మరియు ప్రభుత్వ పథకాలపై వివరాలు తెలుసుకొని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ పథకాలు ఇంకా అందని వారు ఈ వార్డు సభను వినియోగించుకుని దరఖాస్తులు సమర్పించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు 15వ వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా పట్టభద్రుల కార్యక్రమం

## ముఖ్య అతిధిగా డిజిఎం రిజ్వనాఇమ్రాన్





**విజేత హన్మకొండ జిల్లా బ్యూరో ఛీఫ్ :** జిల్లాలో నక్కలగుట్ట లొ ఉన్న కార్పొరేట్కు సంస్థకు చెందిన నారాయణ స్కూల్ లొ ఘనంగా పట్టభద్రుల దినోత్సవ వేడుకలు జరిపినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి అలేఖ్య ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా నారాయణ విద్య సంస్థల వరంగల్ జోన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వనాఇమ్రాన్ హాజరుయారు ఈ సందర్బంగా కార్యక్రమనికి ఉద్దేశించి మాట్లాడుతూ... మొదటగా ప్రాథమిక విద్య నుండి హైస్కూల్ విద్య కు ప్రమోట్ అయినా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు,విద్యార్థుల చదువుకు సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు మనో వికాసానికి. ఉల్లాసని పొందుతరనారు, సృజనత్మ పెరుగుతుందన్నారు. ముఖ్యంగా విద్యార్థుల కృషి తల్లీ దండ్రుల తెలిసిపోతుందన్నారు ఈ కార్యక్రమంలొ ప్రిన్సిపల్ వి అలేఖ్య, వైస్ప్రిన్సిపల్ అనూష, ఈ కిడ్జ్ వైస్ ప్రిన్సిపల్ కరుణ శ్రీ కో ఆర్డినేటర్స్ సాయి కృష్ణ, శ్యామల, శిరీష, సాఫ్ట్ స్కిల్స్ సిగ్మెంట్ లాకృతి, సాయి చరణ్, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు ఉన్నారు,

# నాలుగో వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



**విజేత చొప్పదండి :** తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చొప్పదండి శాసన సభ్యులు డా మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వార్డ్ సభ కార్యక్రమం లో భాగంగా చొప్పదండి పట్టణ కేంద్రం లో 4వ వార్డ్ పరిధి లోని సాయిబాబా గుడి దగ్గర లో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండున్నర సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి ప్రజలకు పూర్తిగా వివరించి 4 వార్డ్ లోనీ వార్డ్ సమస్యల గురించి వార్డ్ ప్రజలతో చర్చించి,ఇందిరమ్మ ఇండ్లు,నూతన పెన్షన్ పథకం లను 4వ వార్డు కౌన్సిలర్ కనుమల్ల రాజశేఖర్ దరఖాస్తులను స్వీకరించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ముద్దం మల్లేశం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి అఖిల్ గౌడ్, సోమిడి శ్రీనివాస్, మున్సిపల్ వార్డు అధికారి రమాదేవి, ఆర్ పి రొడ్డవేని లక్ష్మి వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చిగురుమామిడిలో ఘనంగాద సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు..



**విజేత: చిగురుమామిడి :** చిగురుమామిడి మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పాపన్న గౌడ్ సామాన్య ప్రజల కోసం బహుజన వర్గాల కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి పోరాడినమహోన్నత వ్యక్తి అని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు మార్క రాజ్ కుమార్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్,దాసరి ప్రవీణ్ కుమార్ నేత,పూదరి వేణుగోపాల్ గౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు బొమ్మగాని వెంకటేశం గౌడ్. పాటు యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గట్టు ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెసరి శ్రీనివాస్,సిరవేని సంపత్,ముద్రవేని కుమార్, గౌడ సంఘం నాయకులు కక్కెర్ల సంపత్, బూరుగు సంజీవ్, బండారుపెల్లి తిరుపతి, బండి రాజయ్య, బండారిపెళ్ళి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవ మూర్తులు శివపార్వతులకు క్షీరాభిషేకం హనుమాన్ జయంతి సందర్భంగా



**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** సదాశివపేటలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో మిత్రబృందం భక్తుల సమక్షంలో విశేషంగా పూజలు జరిగాయి. బసవరాజు స్వామి శాస్త్రృక్తంగా శివ పంచాక్షరి శతనామావళి పట్టిస్తుండగా భక్తులు స్వామివారికి పంచామృతాలతో అభిషేకం చేశారు. అలాగే దాతల సహకారంతో ఆలయంలో కొలువైన భక్తవత్సలుడైన శివుడు - లోకమాత పార్వతి దేవి ఉత్సవ మూర్తులకు శాస్త్రక్తంగా పూజలు నిర్వహించారు. నూతన వస్త్రాలంకరణలో ఆ తేజోమూర్తులను చూడడానికి మన రెండు కళ్ళు చాలవు అన్నట్లుగా ఆసీనులై ఉన్నారు. మంగళ హారతులు అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదములను ఆలయ మిత్ర బృందం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవమూర్తుల దాతలు కంది మల్లేశం, పులిమామిడి ప్రభు లింగం అవిశెట్టి నాగరాజు, హొన్నాపురం శేఖర్,నీలకంఠ వెంకటేశం, లేకాజి గారి సంగమేశ్వర్మ,రియు పూర్వ విద్యార్థుల మిత్ర బృందం అధ్యక్షుడు గంట శివయ్య తో పాటు శంకర్,సంగమేశ్వర్, శ్రీనివాస్ రెడ్డి, రవి, పృథ్వీరాజ్ మొదలగువారు పాల్గొన్నారు.

# 14వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



**విజేత చొప్పదండి :** తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ,చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వార్డ్ సభ కార్యక్రమం, ఇందులో భాగంగా చొప్పదండి పట్టణ కేంద్రం లో 14వ వార్డ్ పరిధి లోని వైశ్య భవన్ లో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 2 1/2 సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి ప్రజలకు పూర్తిగా వివరించి 14 వార్డ్ లోనీ వార్డ్ సమస్యల గురించి వార్డ్ ప్రజలతో చర్చించి,ఇందిరమ్మ ఇండ్లు,నూతన పెన్షన్ పథకం లకు మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ ,మున్సిపల్ కమిషనర్ మనోహర్ తో కలిసి దరఖాస్తులను 14వ వార్డ్ కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ లు స్వికరించారు. ఇట్టి కార్యక్రమం లో మాజీ ఎంపీపీ ఓల్లాల కృష్ణ హరి,కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడిగే సురేష్,బొడిగె తిరుపతి,మున్సిపల్ వార్డ్ అధికారి నూనె పవన్,అంగన్వాడి టీచర్ మల్లీశ్వరి, ఆర్ఓ మావురపు లావణ్య వార్డ్ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**విజేత : తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ హనుమాన్ దేవాలయంలో గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గణపతి పూజ ఆంజనేయ స్వామికి అభిషేకాలు, చందనాభిషేకం అనంతరం సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలు హైకోర్టు అడ్వకేట్ తుల్లా కిష్టయ్య, ఎలగల రాజయ్య, పోరెడ్డి పాపయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ,గ్రామ సర్పంచ్ సోమల వెంకటేశం, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ ,ఉప సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్,తుల్లా రంగనాథ్, రవికాంత్, రమాకాంత్, ఈశ్వర్, పోరెడ్డి శ్రీనివాస్, ఏలగల ఆంజనేయులు, పడాల శ్రీకాంత్, డాక్టర్ ఆకుల దేవయ్య, బొ రెడ్డి హనుమంత రెడ్డి, పత్తిపాటి హనుమంతరావు, వార్డు సభ్యులు, గ్రామ యువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి



**విజేత : తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు అన్నారు.గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ,ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ నరేష్ ,సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్, ఏపీఎం రమణ ,సిసి రమణ, టి ఏ భాస్కర్, కంప్యూటర్ ఆపరేటర్ ప్రసన్న, పాల్గొన్నారు

# లోపలి కోట హనుమాన్ మందిరంలో హనుమాన్ జన్మదినోత్సవ సందర్భంగా



**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తి పాటలతో భజనలు నిర్వహించారు. 18 వ వార్డు కౌన్సిలర్ బిట్ల నికిత ప్రేమ్ కుమార్ , 19వ వార్డు కౌన్సిలర్ పట్లూరి రోజా నాగరాజుగౌడ్ , ఆలయ కమిటీ అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు పప్పు పానకం ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది.అనంతరం 19వ వార్డు కౌన్సిలర్ పట్లూరి రోజా నాగరాజు గౌడ్ జన్మదిన సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు గాజుల అశోక్, పోల మనోహర్, జయరామ్ మనోహర్, పోల సంగమేశ్వర్, బాలరాజ్, పద్మ గణేష్ లోపలి కోట పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల మాజీ డైరెక్టర్ కూతురి పెళ్లికి హాజరైన తెలంగాణ అసెంబ్లీ మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి తిరుపతి రెడ్డి



**విజేత,పాపన్నపేట :** ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయ మాజీ డైరెక్టర్ ఉప్పరి వెంకటేశం కూతురు వివాహానికి అసెంబ్లీ మాజీ ఉప సభాపతి, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి లు హాజరై నూతన వధూ-వరులను ఆశీర్వదించారు. మండల కేంద్రమైన పాపన్నపేట లోని మంజీరా గార్డెన్ లో పాపన్నపేట ఉప్పరి వెంకటేశం కూతురు నందిని - సతీష్ సాగర్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం పెళ్లిలో మహిళలతో కల్సి దాండియా ఆటలు ఆడి అందరిని ఉత్సాహపరిచారు. పద్మాదేవేందర్ రెడ్డి వెంట పాపన్నపేట మాజీ సర్పంచ్ తిమ్మయ్యగారి గురుమూర్తి గౌడ్, మెదక్ మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆరేళ్ళ మల్లికార్జున్ గౌడ్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జి విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచ్ ల ఫోరం మండల మాజీ అధ్యక్షులు కుమ్మరి జగన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, జిల్లా రైతుబందు మాజీ అధ్యక్షుడు టి సోములు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు కొడపాక ఉప్పల బెజగం శంకర్, మాజీ సర్పంచులు మర్రి లింగారెడ్డి, శ్రీనాథ్ రావు, మాజీ ఎంపిటిసి అన్నారం నర్సింలు గౌడ్, నాయకులు సుంకరి కృష్ణ, దుర్గయ్య , అనిల్ రెడ్డి, కె మహేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు





**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** హనుమాన్ జయంతి ఉత్సవ కమిటీ మరియు బజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయ యాత్ర బైక్ ర్యాలీ సంగారెడ్డి పట్టణంలోని భవాని మందిరం నుండి భవాని మందిరంలో పూజలు నిర్వహించి అనంతరం బైక్ ర్యాలీని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరావు దేశ్పాండే గారు మరియు మందుల నాగరాజ్ కసినివాసు దోమల విజయకుమార్ ప్రారంభించడం జరిగింది. వేలాదిమంది యువత కాషాయపు జెండాలు చేతపట్టి ద్విచక్ర వాహనాలపై జైశ్రీరామ్ జై హనుమాన్ నినాదాలు చేస్తూ సంగారెడ్డి పురవీధుల గుండా ఊరేగింపు కొనసాగింది. శ్రీ వైకుంటపురం ఆలయం నుండి శ్రీ వీర హనుమాన్ విగ్రహానికి పూజలు నిర్వహించి హనుమాన్ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లడం జరిగింది మీ ర్యాలీ సంగారెడ్డి పట్టణంలోని మెయిన్ రోడ్ బైపాస్ రోడ్డు శోభాయాత్ర కొనసాగించడం జరిగింది అనంతరం శ్రీ వైకుంటపురం ఆలయంలో అన్న ప్రసాదాలు స్వీకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాజేశ్వరరావు దేశ్పాండే మందుల నాగరాజు కసిని వాసు దోమల విజయకుమార్ ద్వారకా రవి సాహితీ రాము రమేష్ యశ్వంత్ శ్రీనివాస్ రెడ్డి రవిశంకర్ వెంకట్ రెడ్డి నరేన్ దేశ్పాండే తొంట సునీల్, ప్రవీణ్ బజరంగ్దళ్ నాయకులు లక్ష్మణ్,సృజన్ వెంకట్ భవాని ప్రసాద్ ప్రణయ్, ,అభిలాష్ ,విష్ణు ,సాయి, వేలాది మంది యువకులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీ నీరు కలుషితమయం




**విజేత చొప్పదండి :** చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని గణేష్ నగర్ లో మున్సిపాలిటీ సిబ్బంది గురువారం కుళాయిల ద్వారా మురికి నీరు సరఫరా చేశారని కాలనీవాసులు తెలిపారు, ఈ నీరు తాగడానికి వాడితే రోగాల పాలు అవడం ఖాయమని ప్రజలు ఆందోళన చెందారు, తాగునీరు సరఫరా నీటిని శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకొని పంపిణీ చేయాలని కోరారు

# అంగన్వాడి సెంటర్ పిల్లలకు దుస్తుల పంపిణీ



**విజేత చొప్పదండి :** చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం అంగన్వాడి పిల్లలకు సర్పంచ్ ఆనంద్ స్కూల్ యూనిఫాంలు అందజేశారు, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ సుధారాణి మాట్లాడుతూ మూడు నుండి ఆరు సంవత్సరాల వయసు గల పిల్లలను దగ్గర్లో గల అంగన్వాడీలలో చేర్పించాలని ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అరుణ ఉప సర్పంచ్ రమణారెడ్డి కార్యదర్శి శ్రీనివాస్ ఏవో వంశీకృష్ణ వీఆర్వో శ్రీనివాస్ హెచ్ఎంలు శ్రీనివాస్ వీరేశం ఏఎన్ఎం లలిత అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు వివోవోలు పాల్గొన్నారు

# మీసేవ సర్వీసులకు తాత్కాలిక అంతరాయం

## సర్వర్ నిర్వహణ పనుల కారణంగా ఏప్రిల్ 3 రాత్రి 10 గంటల నుంచి ఏప్రిల్ 5 ఉదయం 8 గంటల వరకు సేవల నిలుపుదల.

## వినియోగదారులు గమనించగలరు.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**విజేత ములుగు :** సర్వర్ నిర్వహణ పనుల నేపథ్యం లో మీసేవ ఆన్లైన్ సేవలకు తాత్కాలిక అంతరాయం ఏర్పడనున్నట్లు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపా రూ ఏప్రిల్ 3 రాత్రి 10 గంటల నుంచి ఏప్రిల్ 5 ఉదయం 8 గంటల వరకు నిర్వహణ పనులు కొనసాగనున్నట్లు తెలిపారు. సర్వర్ పనితీరు మెరుగుదల, భద్రత వ్యవస్థల సాంకేతిక సమస్యల నివారణ కోసం ఈ నిర్వహణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమయంలో సంబంధిత విభాగాలకు చెందిన ఆన్లైన్ సేవలు డిజిటల్ లావాదేవీలు, వెబ్ పోర్టల్ సేవలు తాత్కాలికంగా పనిచేయవని, జిల్లా ప్రజలు అత్యవసర సేవలను ముందుగానే వినియోగించు కోవాలని సూచించారు నిర్వహణ పూర్తయిన అనంతరం సేవలు సాధారణ స్థితికి చేరుకుంటాయని తెలిపారు. సాంకేతిక వ్యవస్థలను ఆధునీకరించడంలో భాగంగానే ఈ చర్యలు చేపడుతున్నామని, భవిష్యత్తులో వేగవంతమైన అంతరాయం లేని సేవలను అందించేందుకు ఈ నిర్వహణ ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.

# సెంట్ ఆంటోనీస్ సీబీఎస్సీ పాఠశాలలో ఘనంగా రెండవ వార్షికోత్సవ వేడుకలు










**విజేత,సంగారెడ్డి ప్రతినిధి :** సదాశివపేట పట్టణంలోని సెంట్ ఆంటోనీస్ సీబీఎస్సీ పాఠశాలలో రెండవ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం విద్యార్థుల ఉత్సాహంతో కళకళలాడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల చైర్మన్ ఆంటోనీ రెడ్డి హాజరై దీపప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, విద్యతో పాటు నైపుణ్యాల అభివృద్ధి కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రిన్సిపాల్ ఆనంద్ రెడ్డి పాఠశాల పురోగతి, విద్యా ప్రమాణాల గురించి వివరించారు. కోఆర్డినేటర్ అనిషా , వైస్ ప్రిన్సిపాల్ సబిత కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. విద్యార్థులు నృత్యాలు, పాటలు, నాటికలు వంటి వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. వారి ప్రతిభకు హాజరైన అతిథులు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. మొత్తం మీద ఈ వార్షికోత్సవం విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబిస్తూ ఘన విజయాన్ని సాధించింది.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి









## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం మంత్రి దామోదర్ రాజనర్సింహా

**విజేత,సంగారెడ్డి ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని , పేదల అభ్యున్నతే లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఆందోల్ మండలం అల్మాయిపేట గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. గ్రామసభ తెలంగాణ గీతంతో ప్రారంభమైంది. అనంతరం రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని గ్రామ ప్రజలకు చదివి వినిపించారు. వివిధ శాఖల అధికారులు గ్రామాల్లో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల లబ్ధిదారుల వివరాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ప్రతి గ్రామంలో మహిళలు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు 30 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని 28 స్వయం సహాయక సంఘాలకు రూ.3.50 కోట్ల రుణాలు అందించగా, రూ.2.50 లక్షల వడ్డీ సబ్సిడీ ఇచ్చినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, వడ్డీ లేని రుణాలు, రైతు భరోసా, రైతు భీమా, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు ఎన్నో అమలు చేస్తున్నట్లు చెప్పారు. అల్మాయిపేట గ్రామంలోని సర్వే నం. 513లో కొత్త కాలనీ ఏర్పాటు చేస్తే రహదారులు, నీటి ట్యాంక్, విద్యుత్ సౌకర్యాలు, ఇళ్ల నిర్మాణం వంటి అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గ్రామ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొంటూ, హైవే నుండి అల్మాయిపేట--కొన్యాల వరకు బీటీ రహదారి, అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణాలకు మంజూరు చేస్తామని తెలిపారు. మంజూరైన 7 ఇందిరమ్మ ఇళ్లలో 4 మాత్రమే నిర్మించబడిన నేపథ్యంలో మిగిలిన లబ్ధిదారులు కూడా వెంటనే నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన ఆర్థిక సహాయం అందించడమే కాకుండా వ్యక్తిగతంగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఇల్లు నిర్మించేందుకు ముందుకు వచ్చే వారికి కొత్తగా ఇళ్ల మంజూరు కూడా చేస్తామని తెలిపారు. అందోల్ ప్రాంతంలో ఉన్నత విద్యాసంస్థలు ఏర్పాటు చేశామని, విద్యార్థులు ఉన్నతంగా రాణించాలని కోరారు. ఆందోల్ నియోజకవర్గంలో త్వరలో ఫార్మసీ కళాశాల స్థాపన జరుగుతుందని, సంగుపేట గుట్ట వద్ద రెండు మూడు పరిశ్రమలు రానున్నట్లు వెల్లడించారు. పేదలకు చెందిన సుమారు 40 ఎకరాల అసైన్డ్ భూమి తప్పుగా రిజిస్ట్రేషన్ అయిన విషయంపై ఆర్డీవోకు ఆదేశాలు జారీ చేసి, రిజిస్ట్రేషన్ రద్దు చేసి భూములను అసలు లబ్ధిదారులకు తిరిగి ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన పథకాలు అర్హులందరికీ చేరేలా చూడాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వచ్చే రెండు నెలల్లో 10 శాఖల ద్వారా చేపట్టే కార్యక్రమాలలో ప్రజలు చురుకుగా పాల్గొనాలని కోరారు. ఇందిరా మహిళా శక్తి పథకం తో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారని , ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడంతో పాటు కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కొత్తగా పిల్లలకు పోషకాహారంతో కూడిన రాగి జావాతో బ్రేక్‌ఫాస్ట్ పథకం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా పథకాలను ప్రభుత్వం త్వరలో అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు గృహ నిర్మాణానికి మంత్రి, కలెక్టర్ కలిసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, సర్పంచ్, ఉప సర్పంచ్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అక్రమ కేసుల నుంచి రక్షణ కల్పించండి



**గోపాలపురం, విజేత :** వివరాల్లోకి వెళితే గోపాలపురంలో గంగిరెడ్ల సామాజిక వర్గానికి చెందిన ఒక కుటుంబం వారి నివాసం వద్ద గురువారం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామానికి చెందిన దారం గణేష్, భార్య గొల్లమ్మ దంపతులకు ముగ్గురు పిల్లలు సంతానం కలరు. గంగిరెడ్ల సామాజిక వర్గానికి చెందిన వీరు ఊరూరా తిరుగుతూ ఫ్యాన్సీ సామాన్లు అమ్ముకుని కుటుంబ జీవనం సాగిస్తున్నారు. సుమారు 7 ఏళ్ల క్రితం కుమార్తెకు వివాహం చేశారు. కొన్ని అప్పులు కారణంగా అదే గ్రామానికి చెందిన అదే సామాజిక వర్గానికి చెందిన ఒక వ్యక్తి అనేక సంవత్సరాలుగా దుబాయిలో ఉంటున్నాడు అతను సహాయంతో భార్యాభర్తలు ఇద్దరు దుబాయి వెళ్లి డబ్బులు సంపాదించాలని నిశ్చయించుకున్నారు.ఈ క్రమంలో మూడు సంవత్సరాల క్రితం ముందుగా భార్యకు వీసా రావడంతో భార్యను దుబాయ్ పంపించినట్లు తెలిపాడు. నెలలు గడుస్తున్న గణేష్ కు వీసా రాకపోవడంతో దుబాయ్ లో ఉన్న వ్యక్తిని నిలదీశాడు. దీంతో భార్యాభర్తలకు మధ్యన మనస్పర్థలు వచ్చి విడాకులు తీసుకునే వరకు వెళ్ళింది. విడాకులు తీసుకున్న అనంతరం తన భార్య దుబాయ్ లోనే ఉంటుందని అన్నాడు. దుబాయ్ లో ఉంటున్న వ్యక్తితో కలిసి తన భార్య పలువురు వ్యక్తులు చేత తన పైన తన కుటుంబ సభ్యుల పైన పలు కేసులు పెట్టి వేధిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో గణేష్ ను జైలుకు పంపించినట్లు తెలిపాడు. అప్పటినుండి తన పైన తన కుటుంబ సభ్యులు పైన పలు కేసులు పెట్టి వేధిస్తున్నారని తెలిపారు. గణేశు జైలు నుండి వచ్చిన తర్వాత గోపాలపురం లో నివాసం ఉన్నట్లు తెలిపారు.అయినప్పటికీ గణేష్ కుటుంబ సభ్యులను అనేక విధాలుగా వేధిస్తున్నట్లు తెలిపాడు. అంతేకాకుండా గణేష్ అక్కాచెల్లెళ్లను ఫోటోలను సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టి వేధిస్తున్నారని దీంతో అనేక నెలలుగా ఊరు రా తిరిగి ఫ్యాన్సీ వస్తువులు అమ్మకాలు కూడా జరపకుండా ఇంటి వద్దనే ఉంటున్నట్లు తెలిపారు.అంతటితో ఆగకుండా తన చెల్లి భర్త అయినా గంగుల శ్రీను మీద కాకినాడ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో మాకు సంబంధం లేని ఏ విధంగాను తెలియనటువంటి వ్యక్తి ద్వారా తన బావ గంగుల శ్రీను పై కేసు పెట్టించి సుమారు 15 రోజులుగా తనపై తన బావపై సీఐ, ఎస్సై, కానిస్టేబుల్ ఫోను లు ద్వారా వేధింపులకు గురి చేస్తున్నారని కుటుంబ సభ్యులు వాపోయారు. ఆ వేధింపులను భరించలేక మాకు మా కుటుంబ సభ్యులకు ఆత్మహత్యలే శరణ్యమని విలేకరుల ముందు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .సంబంధిత పోలీసు ఉన్నత అధికారులు స్పందించాలని కాకినాడ పోలీస్ స్టేషన్ లో మాపై పెట్టిన కేసులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి మాకు న్యాయం చేయాలని మాకుటుంబానికి ప్రాణ రక్షణ కల్పించాలి అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. దీనిపై కాకినాడ 3 టౌన్ పోలీసులను చారవాణిలో వివరాలు అడగగా అన్నవరం కు చెందిన ఓలేటి గంగాధర అను వ్యక్తి ఫిర్యాదు మేరకు గంగుల శ్రీను పై కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

# జీరో వేస్ట్ కార్యక్రమాన్ని వసతి గృహాలు, పాఠశాలలు, హాస్టల్స్‌లో సమర్థవంతంగా అమలు చేయాలి....

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...





**విజేత భీమవరం :** వ్యర్థాలను (చెత్తను) సాధ్యమైనంత వరకు తగ్గించడం, పునర్వినియోగం చేయడం మరియు శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించడం కోసం ఉత్తమ ప్రణాళికలను వసతి గృహాలు, పాఠశాలలు మరియు హాస్టల్స్‌లో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి చదలవాడ నాగరాణి సంబంధిత యాజమా న్యాలకు ఆదేశించారు.కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ "జీరో వేస్ట్ ఇనిషియేటివ్" కార్యక్రమంపై విద్యాశాఖ అధికారు లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదల వాడ నాగరాణి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో గాలి, నీటి వనరులు మరియు ఆహార పదార్థాలు కలుషితం అవుతున్న నేపథ్యంలో ప్రజలు వివిధ వ్యాధులతో బాధపడుతున్నారని తెలిపారు. ఈ పరిస్థితులను నియంత్రించకపోతే భవిష్యత్ తరాలకు తీవ్రమైన సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందువల్ల పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు పచ్చదనం, పరిశుభ్రత మరియు కాలుష్య నియంత్రణపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. తడి చెత్త మరియు పొడి చెత్త వేరు చేసే విధానంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, భవిష్యత్తులో చెత్త నిర్వహణ పెద్ద సమస్యగా మారే అవకాశం ఉన్నందున పాఠశాలలు మరియు కళాశాలల్లో 'జీరో వేస్ట్'పై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అలాగే వసతి గృహా లు, కళాశాల హాస్టల్స్ మరియు విద్యాసంస్థలలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి శాస్త్రీయ పద్ధతిలో కంపో స్టగా మార్చేందుకు చర్యలు తీసుకో వాలనిఆదేశించారు.వసతిగృహాలలో హాజరు శాతంపెంపు విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి జిల్లాలోని ఎస్సీ, బీసీ, ఎస్టీ వసతి గృహాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలనిఆదేశించారు.పాఠశాలలు మరియు వసతి గృహాలలో విద్యార్థులు చదువును మధ్యలో మానివేయకుండా (డ్రాపౌట్స్ లేకుండా) ప్రత్యేక చర్యలు తీసుకో వాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, వసతి గృహాలలో అందిస్తున్న మౌలిక సదుపాయాలపై తల్లిదండ్రులకు స్పష్టమైన సమాచారం అందించాలన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడిపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని, పరీక్షలు, చదువులో వెనుకబాటుతనం, సబ్జెక్టులపై పట్టు లేకపోవడం వంటి కారణాల వల్ల విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమశిక్షణ, లక్ష్య నిర్దేశం, వాటి సాధనకు అవసరమైన కృషి, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై అవగా హన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.శ్యాంసుందర్, డిఐఓ ప్రభాకరరావు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్.వి.అరుణ కుమారి, బీసీ సంక్షేమ అధికారి ఎ.వి. సూరిబాబు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పుష్పరాణి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలల ప్రిన్సిపల్స్ బి. రాజారావు, ఎం.సత్యప్రసాద్, టి. సాంబమూర్తి, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రిన్సిపల్స్ కె. మౌనిక, దాదా గజిని, జి.సూర్యకుమారి, ఎం.పద్మ, డాక్టర్ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ వర్గాలపై దాడుల కేసుల విచారణ వేగవంతం చేయాలి

### జిల్లాలో మతసామరస్యాన్ని కాపాడాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**విజేత,భీమవరం:** జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరిగే దాడులకు సంబంధించిన కేసుల విచారణను వేగవంతం చేసి బాధితులకు న్యాయం చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లా ప్రజలు మత సామరస్యంతో మెలగాలని పిలుపునిచ్చారు.భీమవరంలోని కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ, రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, కమిటీ సభ్యులు కె.చిన్న పెద్దిరాజు, ఎన్జీవో వి.ఆశాజ్యోతి, కె.రాజశేఖర్, ఎస్.జగపతి రామయ్య మరియు అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో తొలుత గత సమావేశంలో లేవనెత్తిన అంశాలపై తీసుకున్న చర్యలపై జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు వివరణ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు, విచారణ ప్రక్రియలో ఎటువంటి జాప్యం లేకుండా చూడాలని, ఎఫ్ఐఆర్ మరియు చార్జ్ షీట్ దశల్లో వేగవంతంగా చర్యలు తీసుకోవాలని డీఎస్పీలకు సూచించారు. నవంబర్ 2025 నుండి మార్చి 15, 2026 వరకు జిల్లాలో మొత్తం 18 అట్రాసిటీ కేసులు నమోదయ్యా యని తెలిపారు. వీటిలో నరసాపురం సబ్‌డివిజన్‌లో 13, భీమవరం సబ్‌డివిజన్‌లో 2, తాడేపల్లిగూడెం సబ్‌డివిజన్‌లో 3 కేసులు నమోదయ్యాయని వివరించారు. సంబంధిత కేసుల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధి తులకు మోనిటరీ రిలీఫ్ కింద డిసెంబర్ 2025 నుండి మార్చి 15, 2026 వరకు ఎఫ్ఐఆర్ దశలో రూ.19.25 లక్షలు, చార్జ్ షీట్ దశలో రూ.10.25 లక్షలు చెల్లించినట్లు తెలిపారు. విజిలెన్స్ కమిటీ సభ్యులు ఎస్సీ, ఎస్టీ చట్టాలపై సంబంధిత వర్గాలకు అవగాహన కల్పించి వారి సంక్షేమం కోసం సమర్థవంతంగా సేవలు అందించాలని కోరారు.మాన్యువల్ స్కావెం జింగ్ అంశంపై మాట్లాడుతూ జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్లు లేరని తెలిపారు. పారిశుధ్య కార్మికులు ప్రభుత్వం అందించే రక్షణ పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగించు కోవాలని, ఈ విషయంలో మున్సిపల్ కమిషనర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఇతర అంశాలపై స్పందిస్తూ గల్ఫ్ దేశాలకు వెళ్లే కార్మికుల పర్యవేక్షణ కోసం మైగ్రేషన్ సెల్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్కూల్ డ్రాప్‌అవుట్స్ పర్యవేక్షణ కోసం సంబంధిత జాబితాలను కమిటీ సభ్యులకు అందజేయాలని డీఈఓను ఆదేశించారు. తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను గ్రామంలో మాదిగలకు కేటాయించిన భూమి అంశాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసుల నమోదు సమయంలో క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. పశ్చిమగోదావరి జిల్లా శాంతి, సామరస్యానికి చిహ్నంగా నిలుస్తుందని, అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా జీవించా లని కోరారు.ఈ సమావేశంలో ఆర్డీవో బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్డీవోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, దాసిరాజు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్.వి అరుణ కుమారి,భీమవరం డిఎస్పి రఘువీర్ విష్ణు, తాడేపల్లిగూడెం డిఎస్పి డి.విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, సహాయ కమిషనర్ ఏ.రాంబాబు, బీసీ సంక్షేమ అధికారి ఎ.వి. సూరిబాబు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డి.పుష్ప రాణి, మ్యాన్యువల్ స్కావెంజర్స్ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సత్య సుధామ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కుక్కలు దాడిలో ఆవుమృతి రైతు ఆవేదన



**విజేత రామసముద్రం :** రామసముద్రం మండలం లోని పెద్దకురప్పల్లె గ్రామానికి చెందిన గౌనివారి సుబ్రహ్మణ్యం కు చెందిన పాడి ఆవు పై కుక్కలు దాడి చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది గురువారం పొలం వద్ద మేత మేస్తున్న ఆవుపై కుక్కల గుంపు దాడి చేసింది. తీవ్ర గాయాలతో ఆవు మృతి చెందినట్లు రైతు తెలిపారు. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కుక్కల దాడిలో మృతిచెందిన పాడి ఆవు సుమారు రూ. 50 వేలు రూపాయలు నష్టం వచ్చిందని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. మండలంలో కుక్కల దాడిలో ప్రజలు, గొర్రెలు, కోళ్లు పై దాడి చేసాయని అధికారులు స్పందించి, కుక్కలను పట్టి వేరే ప్రాంతాలకు (అడవి) తరలించాలని కోరారు.

# జీలుగుమిల్లి పంచాయతీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ చిర్రి జగదాంబ




**విజేత జీలుగుమిల్లి, :** జీలుగుమిల్లి పంచాయతీ పదవీకాలం 100 శాతం తృప్తినిచ్చిందని సర్పంచ్ చిర్రి జగదాంబ తెలిపారు. పంచాయతీ పదవీకాలం చివరి రోజు సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో కార్యవర్గ సిబ్బందిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవీ ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి గ్రామంలో మంచినీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ప్రతి వీధిలో వీధిలైట్లు ఏర్పాటు చేసినట్లు తెలియజేస్తూ గ్రామంలో నూతన డ్రైనేజీ వ్యవస్థలను నిర్మించామని, అదేవిధంగా పలు ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు వేసినట్లు పేర్కొన్నారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. కొత్తగా వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరించామని తెలిపారు. పంచాయతీ అభివృద్ధిలో కార్యవర్గ సభ్యులు మరియు ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సిబ్బంది సేవలను గుర్తిస్తూ వారికి సన్మానం చేయడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పాలడుగుల అశోక్ పాల్గొన్నారు. ఉప సర్పంచ్ బొంతు రవితేజ, సభ్యులు కొప్పుల సత్యనారాయణ హాజరయ్యారు. పంచాయతీ సిబ్బంది మరియు స్థానికులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి వారి కరుణ కటాక్షాలు అందరిపై ఉండాలి అని దేవుని ప్రార్థిస్తాను.!

### బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి జలిగం రాకేష్!!



**విజేత, శివంపేట :** శ్రీ ఆంజనేయ స్వామి వారి కరుణ కటాక్షాలు అందరిపై ఉండాలని బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుత్బుల్లాపూర్ కార్పొరేటర్ అభ్యర్థి జలగం రాకేష్ అన్నారు. 131 వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లోని హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన జయంతి ఉత్సవా వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం దేవాలయ అభివృద్ధి కోసం తన సొంత నిధుల నుండి 5000 వేలు రూపాయలు కమిటీ సభ్యులకు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, శివరామరెడ్డి, వెంకట్రావు, నరసింహ చారి, ముని, నరసింహారెడ్డి, మరియు శ్రీ ఆంజనేయ స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేట మున్సిపాలిటీలోని ఐదవ వార్డులో ఘనంగా ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

### ఐదవ వార్డు అభివృద్ధి నా లక్ష్యం.


### వార్డ్ కౌన్సిలర్ చౌదరి చరిత వెల్లడి.




**విజేత. రామయంపేట :** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ లోని 5వ వార్డులో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99వ 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' వార్డు సభ నిర్వహించారు. మున్సిపల్ మేనేజర్ రఘువరన్ పర్యవేక్షణలో వార్డు కౌన్సిలర్ చౌదరి చరిత అధ్యక్షతన నిర్వహించిన ఈ సభకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా వార్డులో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలు, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రజల సమక్షంలోనే చర్చించి, అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ప్రణాళికను రూపొందించిందని, ప్రతి అప్లికేషన్‌ను క్షుణ్ణంగా పరిశీలిస్తామని అధికారులు తెలిపారు. కౌన్సిలర్ చౌదరి చరిత మాట్లాడుతూ 5వ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ప్రజా ప్రయోజనాలే తమకు ప్రాధాన్యమని స్పష్టం చేశారు. పారదర్శకమైన పాలన అందించడమే ప్రగతి ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ వినతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో చౌదరి సుప్రభాత్ రావు మున్సిపల్ సిబ్బంది,వార్డు ప్రముఖులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు. వార్డు ప్రగతికి ఇదొక మంచి వేదిక అని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# నిషేధిత భూములకు విముక్తి




**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** గత కొన్నేళ్లుగా భూ యజమానులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న 22(1) ఏ నిషేధిత భూముల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. తాడేపల్లిగూడెం నియోజకవర్గ పరిధిలో గ్రామ సభలు ప్రారంభ మయ్యాయి. నియోజకవర్గం లోని మండలాల్లో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన ఈ ప్రక్రియ ఏప్రిల్ 6వ తేదీ వరకు కొనసాగనుంది. ముఖ్యంగా పొరపాటున లేదా సాంకేతిక కారణాల వల్ల ప్రభుత్వ నిషేధిత జాబితాలో చేరిన జిరాయితీ భూములను గుర్తించి, వాటిని ఆ జాబితా నుండి తొలగించడమే ఈ సభల ప్రధాన ఉద్దేశ్యం. దీనిలో భాగంగా మండలంలోని పడాల,తాడేపల్లి, చిన తాడేపల్లి, వెంకటరామన్నగూడెం, వీరంపాలెం, కూనవరం, పట్టెంపాలెం, నీలాద్రిపు రం, కొమ్ముగూడెం, జగ్గన్నపేట, కడియద్ద,రామన్నగూడెం అప్పారావు పేట, మోదుగగుం ట, కొండ్రుప్రోలు, మెట్ట ఉప్పర గూడెం, దండగర్ర, కుంచనపల్లి,జగన్నాథపురం లలో గ్రామ సభలు నిర్వహించారు. మండల రెవెన్యూ కార్యాలయ పర్యవేక్షకులు ఎం భాస్కర రావు, సర్వే డిప్యూటీ తాసిల్దార్ కాళీకృష్ణ, పౌరసరఫరాల డిప్యూటీ తాసిల్దార్ అన్నపూర్ణ, ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ వెంకటేశ్వరరావు అర్జీలు స్వీకరించారు.

## పోలవరం గడ్డపై అమరావతి

# సంబరాలు హోరెత్తిన బైక్ ర్యాలీ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బోరగం.శ్రీనివాసులు.



**విజేత పోలవరం :** పోలవరం మండలం పోలవరం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతిని ఖరారు చేస్తూ అసెంబ్లీలో బిల్లు పాస్ అయిన చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని, పోలవరం నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ శుభ పరిణామాన్ని ఆహ్వానిస్తూ పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు భారీ ఎత్తున సంబరాలు నిర్వహించారు. బొరగం శ్రీనివాసులు స్వయంగా సామాన్య ప్రజలను, కార్యకర్తలను కలుపుకుని ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. రాజధాని నిర్ణయం పట్ల ప్రజల్లో ఉన్న ఆనందాన్ని పంచుకుంటూ వారితో మమేకమయ్యారు.?హోరెత్తిన 2 కిలోమీటర్ల బైక్ ర్యాలీ: పోలవరం మండల కేంద్రంలో దాదాపు 2 కిలోమీటర్ల మేర భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. నాయకుల నినాదాలతో పోలవరం వీధులు మార్మోగాయి ?బాణసంచా వెలుగులు,ర్యాలీ పొడవునా టపాసులు కాలుస్తూ, మిఠాయిలు పంచుతూ కార్యకర్తలు, ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు: ర్యాలీ అనంతరం స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్న శ్రీనివాసులు, బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్యయుతంగా రాజధాని అభివృద్ధికి బాటలు పడటం పట్ల ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు."అమరావతి మన అందరి రాజధాని. చంద్రబాబు నాయుడు దూరదృష్టికి, పట్టుదలకు దక్కిన విజయం ఇది. పోలవరం నియోజకవర్గ ప్రజల తరపున రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పాలిట పెన్నిధి

# నిరుపేదలకు అండ కూటమి ప్రభుత్వం...

పేదల అవసరాలు, సంక్షేమం దృష్టిలో పెట్టుకొని పింఛన్లు పంపిణీ...

భీమవరం 3,1,2వ వార్డులో లబ్ధిదారులకు పింఛన్లు అందించిన ఎమ్మెల్యే అంజిబాబు...



**విజేత,భీమవరం ;** పేదల పాలిట పెన్నిధిగా నిరుపేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం 3,1,2వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం లబ్ధిదారులకు ఎమ్మెల్యే అంజిబాబు



సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇంటికి నేరుగా వెళ్లి వారి యోగా క్షేమాలను తెలుసుకుని ప్రతి నెల సచివాలయ సిబ్బంది లబ్దిదారుల ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేస్తున్నారా లేదా అంటూ ఆరా తీశారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ప్రతినెల ఒకటో తేదీన పేదల అవసరాలు, సంక్షేమం దృష్టిలో పెట్టుకొని పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజా సంక్షేమ పనులు జరుగుతున్నాయని, ప్రజల పక్షంగా వారికి ఏ సమస్య కూడా తలత్తకుండా ముందుగానే స్థానిక నేతలు గ్రహించి అధికారులతో సమన్వయం చేసుకొని ప్రజా సమస్యల పరిస్కారం పట్ల చిత్తశుద్ధితో ఉండాలని సూచించారు. సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సమాజంలోని పేద, బలహీన వర్గాలైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల కష్టాలను తగ్గించి వారికి గౌరవ ప్రదమైన జీవితాన్ని అందించడానికి పింఛన్లు పెంచడం ఒక ప్రధాన సంక్షేమ చర్య అని అన్నారు. కార్యక్రమంలో వార్డు ఇన్ ఛార్జ్ లు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## గ్రామాలలో త్రాగునీటి

# సమస్యలకు శాశ్వత పరిష్కారం...

గొల్లవానితిప్ప గ్రామంలో రూ 19.50 లక్షలతో మైక్రో ఫిల్టర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు, మాజీ ఎంపీ సీతారామలక్ష్మి....





**విజేత,భీమవరం ;** మైక్రో వాటర్ ఫిల్టర్ల ద్వారా గ్రామాల్లోని త్రాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం గొల్లవానితిప్ప గ్రామంలో రూ 19.50 లక్షలతో మైక్రో ఫిల్టర్ ను ఎమ్మెల్యే అంజిబాబు, రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి ప్రారంభించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ నియోజక వర్గంలోని శివారు గ్రామాలకు కూడా స్వచ్ఛమైన మంచినీటిని అందించడమే లక్ష్యమన్నారు. తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని, అన్ని గ్రామాల్లోనూ స్వచ్ఛమైన మంచినీటిని అందించేలా మైక్రో వాటర్ ఫిల్టర్ లను ఏర్పాటు చేయడం జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబెర్స్, ఎంపీటీసీలు, ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్, వివిధ కార్పోరేషన్ చైర్మన్, డైరెక్టర్లు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## చెల్పూర్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత

# పాఠశాలలో 10వ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ







పరీక్ష కేంద్రంలో స్వస్థతకు గురైన విద్యార్థిని కీర్తనను గమనించి ప్రభుత్వ వాహనంలో

ఆస్పత్రికి తరలించిన కలెక్టర్"

చెల్పూర్ ఆరోగ్య కేంద్రం పరిశీలన మైనర్ ఆపరేషన్ థియేటర్ కు కావలసిన ఫర్నిచర్ అందిస్తాం"

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి

ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం"

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జిల్లాలోని గణపురం మండలం లోని చెల్పూర్ జడ్పీ హై స్కూల్లో ఏర్పాటు చేసిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణపై పలు అంశాలను పరిశీలించారు. చీఫ్ సూపరింటెండెంట్ సతీష్‌ను కలెక్టర్ పరీక్షలకు హాజరైన విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రంలో మొత్తం 227 మంది విద్యార్థులకు గాను ఒకరు గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. పరీక్షలు సజావుగా జరుగుతున్నాయా అనే విషయాన్ని పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, పరీక్షల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రంలో అస్వస్థతకు గురైన విద్యార్థిని కీర్తనను గమనించిన కలెక్టర్,వెంటనే స్పందించి ప్రభుత్వ వాహనంలో వ్యక్తిగత సిబ్బందిని వెంట పంపించి సమీప ఆసుపత్రికి తరలించేలా చర్యలు చేపట్టారు. అనంతరం చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, అక్కడి సౌకర్యాలను సమీక్షించారు. ఆరోగ్య కేంద్రంలో ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, అలాగే మైనర్ ఆపరేషన్ థియేటర్‌కు అవసరమైన ఫర్నిచర్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

# మరో రెండేళ్ల మంచినీటి సమస్యనే ఉండదు...

తుందుర్రు గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు....





**విజేత,భీమవరం ;** భీమవరం మండలంలో అన్ని గ్రామంలోనూ 2028 నాటికి మంచినీటి సమస్య అనేది ఉండదని, అన్ని గ్రామాలకు స్వచ్ఛమైన మంచినీటిని అందిస్తామని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం తుందుర్రు గ్రామంలో సుమారు రూ 62.71 లక్షలతో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. రూ 36.21 లక్షల జలజీవన్ మిషన్ నిధులతో మైక్రో ఫిల్టర్ ను, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ 10.50 లక్షలతో సీసీ డ్రైన్ నిర్మాణం, రూ 16 లక్షలతో గ్రామంలోని ఆసుపత్రిలో 6 పడకల హాల్ నిర్మాణాన్ని ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగానే గడిచిన 20 నెలల్లో ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టి ప్రారంభించడం జరిగిందన్నారు. గ్రామాల్లో మంచినీటి సమస్య అనేది లేకుండా చేస్తున్నామన్నారు. శివారు గ్రామానికి కూడా మంచినీటిని అందిస్తామని, ఎటువంటి సమస్యలున్నా తీర్చడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబెర్స్, ఎంపీటీసీలు, ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్, వివిధ కార్పోరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# మెట్లు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

37 రూపాయలు వేతనం వచ్చే విధంగా పనిచేయాలి

ఏపీడి శారదా దేవి



**విజేత మెంటాడ:** స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో ఏపిడి శారదా దేవి ఆధ్వర్యంలో మెంటాడ గ్రామపంచాయతీ మెట్లు రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. మెట్ల అందరికీ రేపు( శుక్రవారం ) చేపట్టబోయే పనులు గురించి ఏపిడి మీటింగ్ లో చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్.ఎం.ఎం.ఎస్ గురించి వేతన్దారుల యొక్క ఫోటోలు ఏవిధంగా తీయాలో మేట్లకు వివరించడం జరిగింది. ప్రతిరోజు ఉదయాన్నే ఐదున్నర గంటలకు పని ప్రదేశంలో ఉండాలని ఉదయం 6గంటల లోపు వేతన దారులు యొక్క హాజరు తీసుకోవాలని ఆరు గంటల తరువాత వచ్చిన వేతన దారుల ఫోటోలు మెట్లు తీయొద్దని చెప్పడం జరిగింది. ప్రతిరోజు సరాసరి వేతనం 307 రూపాయలు వచ్చే విధంగా పనిచేయాలని చెప్పారు. ఉదయం ఆరు గంటల నుండి 10 గంటల వరకు పనిచేయాలని మరల మధ్యాహ్నం నాలుగు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పనిచేయాలని చెప్పడం జరిగింది. ఫీల్డ్ అసిస్టెంట్ సువ్వాడ గౌర్నాయుడు మరియు టెక్నికల్ అసిస్టెంట్ వెంకట్రావు ఇద్దరు కు తగు సూచనలు ఇవ్వడం జరిగింది.

## అగ్ని ప్రమాదంలో సుమారు

# ఎనిమిది లక్షల వరకు ఆస్తి నష్టం

ఫైర్ స్టేషన్ ఎస్ఐ ఎం ఎస్ వి రవి ప్రసాద్ వెల్లడి





**విజేత మెంటాడ:** మండల కేంద్రమైన మెంటాడ మండల వీధి లో గురువారం అగ్ని ప్రమాదం జరిగింది. మండల వీధిలో గల మండల సత్యవతి పెంకుటిల్లు పైకప్పు నుంచి దట్టంగా పొగలు రావడంతో స్థానికులు చూసి ఆందోళనకు గురయ్యారు తక్షణమే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. వెంటనే ఫైర్ స్టేషన్ ఎస్ఐ ఎం ఎస్ వి రవి ప్రసాద్ తన సిబ్బందితో వచ్చి ముందుగా గ్యాస్ సిలిండర్ ను బయటకు లాగివేసి మంటలను ఆర్పి వేయడంతో ప్రమాదం తప్పింది కానీ అప్పటికే ఇంటి పై కప్పు ఇంటిలోని సామాన్లు మొత్తం అగ్నికి ఆహుతి అవ్వడం జరిగింది. బీరువాలో ఉన్న 500 నోట్లు కట్టలు సుమారు 33 గ్రాముల బంగారం కాలిపోవడం జరిగింది అలాగే ఇంట్లో ఉన్న టీవీ, ఎలక్ట్రిక్ పరికరాలు , తదితర ఇత్తడి, సిల్వర్ సామాన్లు కాలిపోవడం జరిగింది. సత్యవతి చిన్న కుమార్తె సరస్వతి సుమారు తొమ్మిది గంటల సమయంలో ఇంటిలో దేవుడికి దీపం పెట్టి ప్రతి పనికి వెళ్లిపోవడం వలన ఆ దీపం దేవుడు ముందు వేసిన కర్టెన్ కు తగిలి ఎలక్ట్రిక్ వైరులకు అంటుకోవడంతో షార్ట్ సర్క్యూట్ జరిగి ఉండవచ్చని గజపతినగరం ఫైర్ యస్ ఐ ఎం ఎస్ వి రవిప్రసాద్ తెలిపారు. ఆ ఇంటి కుటుంబ సభ్యులు గుండెల బాదుకొని లబోదిబోమంటూ విలపించారు. తక్షణమే అక్కడకు చేరుకున్న మాజీ సర్పంచ్ టిడిపి నాయకులు రాయిపల్లి రవిశంకర్ ను చూసి బాధితులు విలపించడంతో వారిని ఓదార్చి సముదాయించారు. ఈ అగ్ని ప్రమాదంలో ఫైర్ ఎస్సై రవి ప్రసాద్, ఫైర్ సిబ్బంది టిడిపి నాయకులు రవిశంకర్, రాజగోపాల్, ఎంపీటీసీ ప్రతినిధి పతివాడ విశ్వేశ్, గ్రామ సర్పంచ్ రేగడి రాంబాబు, వీఆర్వోలు,స్థానికులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌లకు ఆత్మీయ సత్కారం

యం.పి.పి రెడ్డి సన్యాసి నాయుడు



**విజేత మెంటాడ :** మెంటాడ మండలంలో గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల పదవీ కాలం పూర్తికావడంతో, వారికి ఆత్మీయ సత్కారం గురువారం నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో యం.పి.పి రెడ్డి సన్యాసి నాయుడు సర్పంచ్‌లను శాలువాలు కప్పి జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి సర్పంచ్‌లు చేసిన సేవలు ప్రశంసనీయమని, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో వారు చూపిన నిబద్ధత ఆదర్శనీయమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజా సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ యం.పి.పిలు సారిక, ఈశ్వరరావు, దుర్గ, జిల్లా ప్రాదేశిక సభ్యులు ప్రతినిధి లెంక రత్నాకర్ నాయుడు, యం.పి.డీ.ఓ పప్పు సుదర్శన్, డిప్యూటీ యం.పి.డీ.ఓ విమల కుమారి, సచివాలయం డిప్యూటీ యం.పి.డీ.ఓ పరమేశ్వరరావు పంచాయతీ కార్యదర్శి జి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఏలూరు జిల్లా స్థాయి

# శాప్ లీగ్ 2026 ఘన ప్రారంభం

నీటి క్రీడల పోటీలు, ఎంపికలు ప్రారంభించిన డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

ముఖ్య అతిథిగా పాల్గొన్న స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి





**విజేత పోలవరం :** ఏలూరు జిల్లా స్థాయి శాప్ లీగ్--2026లో భాగంగా కయాకింగ్, కానోయింగ్, రోయింగ్ మరియు డ్రాగన్ బోట్ వంటి నీటి క్రీడల పోటీలు మరియు ఎంపికల కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను క్రీడా ఆంధ్రప్రదేశ్‌గా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. అందులో భాగంగా ప్రతి నెల శాప్ క్రీడా సమావేశాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇటీవల నిర్వహించిన గిరిజన క్రీడల వేట (ట్రైబల్ హంట్) కార్యక్రమం విజయవంతంగా పూర్తయిందని గుర్తుచేశారు. జంగారెడ్డిగూడెంలో జరగనున్న నీటి క్రీడల మహోత్సవాన్ని ప్రోత్సహించేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే మే 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు వేసవి క్రీడా శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ శిబిరంలో పాల్గొని తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ప్రతి క్రీడలో రాణిస్తున్న క్రీడాకారులకు శాప్ మరియు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తుందని హామీ ఇచ్చారు. అనంతరం ఆమె జెండా ఊపి నీటి క్రీడల పోటీలను ప్రారంభించారు.

# ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు



**విజేత రామసముద్రం :** అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని జడ్పీ హైస్కూల్, ఏపీ మోడల్ స్కూల్, పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ తరగతి ఇంగ్లిష్ పరీక్ష తో గురువారం ప్రశాంతంగా ముగిసింది. విద్యార్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. కేంద్రాల వద్ద సిబ్బంది విద్యా ర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించారు. ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలోఏ ఎస్సై హిమాచలపతి హెడ్ కానిస్టేబుల్ జి. మోహన్ మహిళా పోలీస్ లు, వైద్య సిబ్బంది 144 సెక్షన్ అమలు చేసి పోలీస్ బందో బస్త్ ఏర్పాటు చేయడంతో పరీక్షలు ముగిసాయి .జడ్పీ హైస్కూల్ హెచ్ ఎం చిట్టి బాబు పరీక్ష కేంద్రాలు వద్ద ఇన్విజిలెటర్లకు, సిబ్బంది విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా హెచ్ ఎం చిట్టిబాబు, మునిస్వామి నాయక్ మస్తాన్ భీ ఏర్పాట్లు చేశారు.విద్యార్థులు పరీక్షలు ముగియగానే విద్యార్థుల కళ్లల్లో ఆనందం మరి కొందరిలో భాధ ఈ ఐదు సంవత్సరాలు ఒకే చోటులో చదివి ఇప్పుడు పరీక్షలు అయిపోగానే వారి వారి గ్రామాలకు వెళుతుంటే విద్యార్థులు కన్నీళ్లు పెట్టుకున్నారు, ఎవరెవరు ఏ కాలేజీ లో చేరుతావు అని చర్చించుకున్నారు.

విజేత



# పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఒక వరం

## రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్



**విజేత పోలవరం :** పోలవరం ప్రాజెక్ట్ ని పరిశీలించడం తన అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ చెప్పారు. పోలవరం ప్రాజెక్ట్ పనుల ప్రగతిపై ప్రాజెక్ట్ మీటింగ్ హాలులో జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, అధికారులు, జలవనరుల శాఖ ఇంజనీరింగ్ అధికారులతో గవర్నర్ సమీక్షించారు. ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ బహుళార్ధసాధక ప్రాజెక్ట్ ఐన పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు వరప్రదాయిని అని, ప్రాజెక్ట్ నిర్మాణంతో రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందన్నారు. నిర్దేశించిన సమయంలోగా ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు జలవనరుల శాఖ ఇంజనీరింగ్ అధికారులు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. డయాఫ్రమ్ పూర్తి అయిందని ఇప్పుడే ఇంజనీరింగ్ అధికారుల ద్వారా తెలుసుకున్నాన్నారు. రాష్ట్ర జలవనరులశాఖా మంత్రి డా. నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో ప్రధానమైన డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు ఈరోజే పూర్తి అయ్యాయన్నారు. 2027 గోదావరి పుష్కరాలకు ముందుగానే ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పూర్తిచేసి ప్రాజెక్టును జాతికి అంకితం చేసే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నారని, ముఖ్యమంత్రి లక్ష్యానికి అనుగుణంగా జలవనరుల శాఖ ఇంజనీరింగ్ అధికారులు ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పూర్తిచేసే లక్ష్యంతో ఉన్నారన్నారు. ఏటా 3 వేల టి ఎం సి లకు పైగా గోదావరి వరదనీరు సముద్రంలోకి వృధాగా పోతుందన్నారు. 322. 73 టిఎంసి ల నీటి వినియోగం , 194.6 టిఎంసి ల నీటి నిల్వ సామర్ధ్యంతో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టామన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణంతో లక్షలాది ఎకరాలకు సాగునీరు, 540 గ్రామాలలోని 28. 5 లక్షల మంది ప్రజలకు త్రాగునీరు, 80 టిఎంసి లు నీటి మళ్లించడం, 940 మెగావాట్ల జల విద్యుత్ ఉత్పత్తి చేయడంతోపాటు , 23. 44 టిఎంసి లు పరిశ్రమలకు నీటిని అందించడం జరుగుతుందన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణానికి, ఆర్ అండ్ ఆర్ నిమిత్తం 1,00,099 ఎకరాల భూసేకరణకు గాను 91,949 ఎకరాలు సేకరించడం జరిగిందన్నారు. మొదటిదశ నిర్మాణంలో 38, 060 నిర్వాసిత కుటుంబాలకు గాను 16, 291 మందిని తరలించడం జరిగిందన్నారు. 2027 మార్చ్ లోగా మిగిలిన 21, 297 నిర్వాసిత కుటుంబాలను కూడా తరలించి ప్రాజెక్ట్ ద్వారా నీటిని విడుదల చేస్తామని గవర్నర్ కి వివరించారు. ప్రాజెక్ట్ కు ఇంతవరకు 27,013 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ తెలుగు ప్రజల జీవనాడి అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంతో రాష్ట్రంలో లక్షలాది ఎకరాలు సాగునీరు, వందలాది గ్రామాలకు త్రాగునీరు అందుతుందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు శరవేగంతో సాగుతున్నాయన్నారు. పోలవరం ప్రాజెక్ట్ ఇంజనీర్ ఇన్ చీఫ్ పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పురోగతిని గవర్నర్ కి వివరించారు. 194 టిఎంసి ల నీటినిల్వ సామర్ధ్యంతో ప్రాజెక్ట్ నిర్మించడం జరుగుతుందన్నారు. స్పిల్ వే పనులు పూర్తి అయ్యాయని, డయాఫ్రమ్ నిర్మాణం ఈరోజు పూర్తి అయ్యిందన్నారు. పనుల పురోగతి, నిర్వాసితులకు అమలు చేస్తున్న పునరావాస కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా గవర్నర్ కి వివరించారు. ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ ను మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు శాలువా త్తో సత్కరించి, జ్ఞాపికను బాహూకరించారు. పోలవరం ప్రాజెక్టు అడ్మిని స్ట్రేటరు అభిషేక్, జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె. అభిషేక్ గౌడ, ఎస్ఈ ఆర్. రామచంద్రరావు, జిల్లా అటవీశాఖ అధికారి పి.వి.సంధీప్ రెడ్డి, ఐటిడిఏ పీవో కె.రాములు నాయక్, మెగా సిఓఓ ఏ .వి.సతీష్, జీఎం. గంగాధర్, ఇంజనీరింగు ప్రతినిధులు, తదితర ప్రభృతులు ఉన్నారు. (జిల్లా సమాచారశాఖ,ఏలూరు జిల్లా, ఏలూరు జిల్లా వారిచే జారీ చేయబడినది)

# రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పోలవరం ప్రాజెక్టు సందర్శన

## మర్యాదపూర్వకంగా కలిసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు






**విజేత పోలవరం :** రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ సోమవారం ప్రతిష్టాత్మక పోలవరం ప్రాజెక్టును సందర్శించిన సందర్భంగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఘన స్వాగతం పలికారు. ప్రాజెక్టు ప్రధాన గేటు వద్దకు విచ్చేసిన గవర్నర్‌కు సంప్రదాయ పద్ధతిలో అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ఆత్మీయ ఆహ్వానం అందించారు.ఈ సందర్భంగా గవర్నర్‌తో పాటు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు ప్రాజెక్టులోని స్పిల్‌వే, కాఫర్‌డ్యామ్, గేట్ల నిర్మాణం, కాల్వల పనులు తదితర కీలక ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రాజెక్టు పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుంటూ పనులు వేగవంతం చేయాలని గవర్నర్ సూచించారు. అలాగే నిర్మాణ నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచిస్తూ, ప్రాజెక్టు సమయానికి పూర్తి కావడం రాష్ట్రానికి అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. అనంతరం జరిగిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడిగా నిలుస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే గోదావరి నీటిని వినియోగించి లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు అనేక జిల్లాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చెప్పారు. అదేవిధంగా విద్యుత్ ఉత్పత్తి, వరద నియంత్రణలో కూడా పోలవరం ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. కూటమి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు పనులను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని వేగంగా పూర్తి చేయడానికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నిర్వాసితుల పునరావాసం (R & R) పనులను కూడా సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, వారికి అన్ని విధాల న్యాయం జరుగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రాజెక్టు పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధిలో పోలవరం ప్రాజెక్టు కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, బీజేపీ నాయకులు కరిబెండి నాగరాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ పారెపల్లి రామారావు, అలాగే పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ







**విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గణపురం గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభలో ప్రభుత్వం చేపట్టిన పథకాలను 99 రోజుల ప్రజాపాలనలో భాగంగా గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఈ గ్రామ సభలో గణపురం మండల ఎంపీడీవో ఎల్ భాస్కర్, ఎమ్మార్వో సత్యనారాయణ స్వామి, కార్యదర్శి విజేందర్, గ్రామపంచాయతీ సర్పంచ్ కటుకూరి రాధిక శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్ ,వార్డు మెంబర్లు కట్ట మురళి, పాసికంటి రామకృష్ణ, పసునూటి సౌమ్య శంకర్, నారగాని వాణి మోహన్, కోడెపాక అనిల్, గంధం ఓదాకర్ , అంగన్వాడి టీచర్లు, మహిళా సంఘం మహిళలు, ఆశా వర్కర్లు, గణపురం గ్రామప్రజలు, గణపురం మండలంలోని వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొనడం జరిగింది.

# మహిళల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యం: పంచాయతీ రాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్

## ప్రజాపాలనప్రగతి ప్రణాళికతో గ్రామాల్లో సంక్షేమం విస్తరణ: కలెక్టర్ పి. ప్రావీణ్య.











**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి చేరాలి. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం తోగార్పల్లి గ్రామంలో గురువారం ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామ సభను విజయవంతం గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పాల్గొన్నారు. గ్రామ సభను రాష్ట్ర గీతంతో ప్రారంభించారు. అనంతరం ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రసంగాన్ని గ్రామ ప్రజలకు వినిపించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామంలో అమలవుతున్న పలు కీలక పథకాల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా పంచాయతి రాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ... జిల్లాలో అధిక శాతం అధికారులుగా మహిళలే ఉన్నారని, మహిళలు పనిచేస్తే సాధించలేనిది ఏదీ లేదని తెలిపారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా సీసీ రోడ్లు, శానిటేషన్ పనులు, గ్రామపంచాయతీ భవనాలు, సంఘ భవనాలు నిర్మించుకోవచ్చని వివరించారు. ఉపాధి కార్డుదారులకు 100 రోజుల పని కల్పించాలని, వేసవిలో కూలీలకు తాగునీరు, నీడ, ఫస్ట్ ఎయిడ్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్త వేరు చేసి అందించాలని సూచించారు. గ్రామ సభలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుకు చేరేలా కృషి చేయాలని పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించి, స్వయం సహాయ సంఘాలకు రుణాలు, డిజిటల్ హెల్త్ కార్డులు, జీవనోపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. మహిళలను బస్సు, పెట్రోల్ బంక్ యజమానులుగా తీర్చిదిద్దే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. మహిళలు అనుకుంటే ఏదైనా సాధించవచ్చునని అన్నారు . ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఇప్పటికే గ్రామాల్లో శానిటేషన్ డ్రైవ్ నిర్వహించామని, రాబోయే 90 రోజుల్లో శాఖల వారీగా పది ముఖ్య అంశాలపై కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. గ్రామాలలో అమలవుతున్న పథకాల లబ్ధిదారుల వివరాలను వెల్లడిస్తూ, గ్రామ సభలలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో ప్రజలు తమ అర్జీలు, అభ్యంతరాలు, సూచనలు సమర్పించాలని సూచించారు. జిల్లాలో రైతు భరోసా పథకం కింద సంవత్సరానికి రూ.12,000 చొప్పున రైతులకు ఆర్థిక సహాయం అందిస్తూ 2025-26 యాసంగి సీజన్‌కు రూ.167 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జిల్లాలో 12649 మంది లబ్దిదారులకు ఎంపిక చేసిన 443 ఇండ్లు పూర్తి స్థాయిలో నిర్మాణం వివిధ దశల నిర్మాణం లోఉన్న ఇండ్లకు రూ.163 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. ప్రతి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించడంతో పాటు నిరాశ్రయులకు స్థలాలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో డిసెంబర్ 2023 నుండి ఇప్పటివరకు దాదాపు 4.98 కోట్ల మంది మహిళలు ప్రయాణించి రూ.224.68 కోట్ల మేర ఆదా చేసుకున్నట్లు తెలిపారు. రూ.500 గ్యాస్ సిలిండర్ పథకం కింద జిల్లాలో 1,76,570 మందికి రూ.22 కోట్ల సబ్సిడీ అందించగా, గృహజ్యోతి పథకం కింద 2,17,527 లబ్ధిదారులకు రూ.165.39 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. సన్న రకం వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లిస్తూ, 2,14,785 టన్నుల కొనుగోలు చేసి రూ.10.73 కోట్ల బోనస్ రైతులకు అందించినట్లు తెలిపారు .చేయూత పథకం, సామాజిక భద్రత పెన్షన్లు, కింద 1,52,571 మందికి రూ.36.02 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. జిల్లా లో 2025-26 ఆర్థిక సంవత్సరం నకుగాను మహిళా శక్తి పథకం కింద 13,525 స్వయం సహాయ సంఘాలకు రూ.801.33 కోట్ల రుణాలు, 15,074 గ్రూపులకు వడ్డీ లేని ఋణాలు రూ.49.70 కోట్ల రూపాయలు అందించడం జరిగింది .ఇందిరమ్మ చీరల పథకం కింద 1,98,560 చీరలు పంపిణీ చేయగా, ఆహార భద్రత కింద 51,490 కొత్త రేషన్ కార్డులు జారీ చేసి, 1,56,720 మందికి లబ్ధి చేకూర్చినట్లు తెలిపారు. ప్రతి నెల 9017 మెట్రిక్ టన్నుల సబ్సిడీ బియ్యం పంపిణీ జరుగుతోందని తెలిపారు . ప్రభుతం కొత్తగా అల్పాహారం పథకం, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం,దివ్యాంగ విద్యార్థులకు మోటర్ వాహనాల పంపిణీ, మధ్యాహ్నం భోజనం పథకం ఇంటర్నెట్ వరకు విస్తరణ, పంటల సహజ సేంద్రియ వ్యవసాయం పంటల వైవిధ్య కరణ వంటి పథకాలను చేపట్టనున్నట్లు తెలిపారు . ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుకు చేరేలా అధికారులు కృషి చేయాలని, గ్రామ సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భముగా సభకు హాజరైన లబ్ధిదారులు రైతు భరోసా పథకం కింద లబ్ధి పొందిన రైతులు,సంక్షేమ పథకాల లబ్ధిదారులు తమ అభిప్రాయాలను తెలిపి సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం తోగరుపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న మహిళా భవనం పనులను పరిశీలించారు. అలాగే గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి, ఉపాధి హామీ పథకం కింద గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను కమిషనర్ దివ్య దేవరాజన్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, పీడీ డీఆర్‌డీఓ జ్యోతి, గ్రామ సర్పంచ్ దివ్య వాణి ప్రశాంత్ గౌడ్, ఉపసర్పంచ్ , ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీలుగుమిల్లి ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలికల వసతి గృహంపై ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆకస్మిక తనిఖీ

## ఆప్యాయంగా చిన్నారులను దగ్గరికి తీసుకుని పలకరించిన ఎమ్మెల్యే



**విజేత జీలుగుమిల్లి :** జీలుగుమిల్లిలోని ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలికల పాఠశాల వసతి గృహాన్ని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులకు అందిస్తున్న సౌకర్యాలపై సమగ్రంగా పరిశీలన జరిపిన ఆయన, ముఖ్యంగా భోజన వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించారు. వసతి గృహంలో విద్యార్థినులకు అందించే ఆహారం మెనూ ప్రకారం సరైన విధంగా అందుతున్నదా లేదా అన్న అంశాన్ని స్వయంగా పరిశీలించి, వంటశాలను తనిఖీ చేశారు. ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, నిల్వ విధానం వంటి అంశాలను గమనించి, ఎటువంటి లోపాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వసతి గృహ సిబ్బందికి సూచించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ఎటువంటి రాజీ పడకూడదని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, ఆహార నాణ్యతలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా సహించబోమని కఠినంగా హెచ్చరించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా మెనూ అమలు చేయడం ప్రతి వార్డెన్ బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, గిరిజన విద్యార్థుల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని పేర్కొన్నారు. విద్యార్థులకు మెరుగైన వసతి, పోషకాహారం, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం ద్వారా వారి విద్యా ప్రగతికి బాటలు వేయాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి తనిఖీలు మరింత తరచుగా నిర్వహిస్తామని తెలిపారు. అలాగే విద్యార్థినులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన, అవసరమైన సౌకర్యాలు తక్షణమే కల్పించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్ మరియు స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి పట్టణంలో 23వ వార్డు సభలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా గురువారం రోజు నిర్వహించడం జరిగింది. ఉదయం 10 గంటలకు 10, 11 వార్డుల నందు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహనా బేగం కమల్ పాషా,వార్డు కౌన్సిలర్ మట్టా దేవజ్యోతి, జాన్ మహమ్మద్ మిర్జా కమిషనర్ కే. నరసింహ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇతర వార్డు సభలలో కౌన్సిలర్ లు, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.ఈ వార్డు సభలలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ బండ, చేయూత పెన్షన్లు, గృహజ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్) కళ్యాణ లక్ష్మి) షాదీ ముబారక్, కొత్త రేషన్ కార్డులు గురించి తెలియపరిచినారు.ఈ కార్యక్రమానికి ఆశా కార్యకర్తలు, కరెంట్ డిపార్ట్మెంట్ ,మెప్మా ఆర్పీలు ,వార్డు ప్రజలు యువతీ యువకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం పేదల అభ్యున్నతే లక్ష్యం

## సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్



**విజేత గజ్వేల్ :** రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని పేదల అభ్యున్నతే లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని గ్రామ సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా గురువారం దామారకుంట గ్రామంలో గ్రామ సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్ ప్రభుత్వ ఉన్నత అధికారులతో నిర్వహించిన గ్రామసభలో తెలంగాణ గీతంతో ప్రారంభమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని గ్రామ ప్రజలకు చదివి వినిపించారు. వివిధ శాఖల అధికారులు గ్రామాల్లో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల లబ్ధిదారుల వివరాలను వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పత్తి నర్సింలు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అధికారులు పాలకవర్గ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో మరణిస్తే రూ. 8 లక్షలు పరిహారం

## ఎక్స్ గ్రేషియా రూ 5 లక్షల నుండి 8 లక్షలకు పెంచిన విద్యుత్ నియంత్రణ మండలి

## ఈ ఆర్ సి చైర్మెన్ కు కృతజ్ఞతలు తెలిపిన ఈ ఆర్ సి రాష్ట్ర సలహా కమిటీ సభ్యులు శశిధర్ రెడ్డి



**విజేత,పాపన్నపేట :** విద్యుత్ వినియోగదారులు రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ ఘాతానికి గురై అకస్మాత్తుగా మరణించిన వ్యక్తులకు ప్రస్తుతం ఇస్తున్నటువంటి రూ. 5 లక్షల పరిహారాన్ని ఈ ఆర్ సి చైర్మన్ రూ.8 లక్షలకు పెంచడం ఇది చాలా హర్షించదగ్గ విషయమని, ఈ ఆర్ సి ఛైర్మెన్ కు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి సలహా కమిటీ సభ్యులు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఈ ఆర్ సి సర్వసభ్య సమావేశాల్లో అనేకసార్లు విద్యుత్ ప్రమాదాల్లో మరణిస్తే రూ. 5 లక్షల పరిహారాన్ని రూ. 8 లక్షలకు పెంచాలని చైర్మన్, సభ్యుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అప్పట్లో తమ సూచనలను పరిగణలోకి ట తీసుకొని ప్రభుత్వానికి నివేదిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని శశిధర్ రెడ్డి గుర్తు చేశారు. తక్షణమే విద్యుత్ ఘాతానికి గురై మరణించిన వారికి 1-4-2026 నుంచి అంటే ఏప్రిల్ ఒకటో తారీకు నుంచి కొత్త పెంచినటువంటి రూ. 8 లక్షల రూపాయలు వర్తించే విధంగా గ్రామాల్లో ఉన్నటువంటి డీఈలు, ఎఈలు, లైన్ మెన్ లు, ప్రత్యేక శ్రద్ధ వహించి వెంటనే బాధితులకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు చేపట్టవలని పట్లోళ్ల శశిధర్ రెడ్డి కోరారు.

# సర్వాయి పాపన్న ఆశయ సాధనలో పయనించాలి

## భూపాలపల్లి లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు

## భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్ గౌడ్



**విజేత,జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనలోపయనించాలని సీఐ నరేష్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీఐ దొమ్మటి నరేష్ కుమార్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ లు మాట్లాడుతూ బహుజనుల ఆత్మగౌరవం కోసం, పీడిత పక్షాల కోసం జీవితాంతం పోరాడిన మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని, అయన గొప్పతనాన్ని భావితరాలకు అందించాలని అన్నారు. పీడిత జనుల కోసం, బహుజుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన పాపన్న గౌడ్ చేసిన సేవలు మనందరికి గర్వకారణమన్నారు. ప్రతి మండలకేంద్రంలో పాపన్న గౌడ్ విగ్రహాలను ఏర్పాటు చేసుకుని, ఆయన చరిత్రను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తడుక సుధాకర్ గౌడ్, జిల్లా నాయకులు కూనూరి సురేష్ గౌడ్, బుర్ర సునిత గౌడ్, పెరుమాండ్ల తిరుపతి గౌడ్, బుర్ర కుమారస్వామి గౌడ్, జగన్ గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, గైని ఎల్లా గౌడ్, నాగపూరి సమ్మయ్య గౌడ్, ఏరుకొండ గణపతి గౌడ్, విజేందర్ గౌడ్, ప్రకాష్ గౌడ్, చుక్క బాలరాజు గౌడ్, కోల తిరుపతి గౌడ్, కోల శ్రీనివాస్ గౌడ్, గడ్డం శేఖర్ గౌడ్, బూర రమేష్ గౌడ్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ భూపాల్ పల్లి కమిటీ సభ్యులు రాసపల్లి భద్రయ్య, సామాజిక వేదిక రాష్ట్ర అధ్యక్షులు యోసబోయిన సాంబయ్య యాదవ్, సామాజిక వేదిక భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు సతీష్, తదితర వివిధ కుల సంఘాల నేతలు పాల్గొన్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com